PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupati, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 323 | విజయవాడ, బుధవారం 25 జూన్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 25 June 2025 | Rs

9న సార్వత్రిక సమ్మెకు వామపక్షాల మద్దతు

- సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

7

తొలిటెస్ట్ చేజారె...

8

- డకెట్ సెంచరీ, క్రాలే, రూట్ అర్ధసెంచరీలు
- ఇంగ్లండ్ రికార్డు ఛేదన
- ఐదు వికెట్ల తేడాతో టీమిండియా ఓటమి

'బనకచర్ల'పై ముందుకే

కేంద్రం జోక్యంతో ఇరు రాష్ట్రాల సమావేశం
మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు
కొందరు మంత్రుల తీరుపై అసంతృప్తి

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

బనకచర్ల ప్రాజెక్టుపై ముందుకే వెళ్లాలని మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలిసింది. మంగళవారం జరిగిన కేబినెట్ సమావేశంలో అధికారులు వెళ్లిపోయిన తరువాత ఆయన ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. తెలంగాణ ప్రభుత్వం నుంచి వస్తున్న విమర్శలపైనా ఆయన స్పందిస్తూ రాష్ట్రం కేవలం మిగులు, వరద జలాలనే వాడుకుంటుందని చెప్పినట్లు సమాచారం. తెలంగాణలో అనేక ప్రాజెక్టులను అనుమతి లేకుండానే నిర్మిస్తున్నట్లు ఈ సందర్భంగా కొందరు మంత్రులు చంద్రబాబు దృష్టికి తీసుకు వచ్చారు. ప్రస్తుతానికి తాము ఆ విషయాల న్నింటిని ప్రస్తావించాలనుకోవడం లేదని ఈ సంద ర్భంగా చంద్రబాబు అన్నట్లు తెలిసింది. బనకచర్ల విషయంలో అవసరమైతే కేంద్ర జోక్యాన్ని కోరాలని, కేంద్రం సమక్షంలో ఉభయులు చర్చించుకునేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేయించేందుకు కూడా ప్రయత్నించాల్సిఉంటుందని ఆయన అన్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుపై తెలంగాణ చేస్తున్న రాజకీయాన్ని కూడా గుర్తించి, ప్రజలకు వివరించాలని సూచించారు ఈ ప్రాజెక్టు శంకుస్థాపన ఎప్పుడన్నది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ సూచించారు. మొత్తం మూడువేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలోకి వెళ్లిపోతోందని, ఆ నీటిని ఉపయోగించుకునేందుకే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తున్నట్లు చెప్పారు. వృధా నీటిని తెలంగాణ వాడుకున్నా తమకు అభ్యంతరం ఉండదని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుపై నేతలు కూడా అవగాహనతో మాట్లాడాలని సూచించారు.

ఒకటి నుంచి ఇంటింటికీ ఎమ్మెల్యేలు

సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన కార్యక్రమాలను వివరించేందుకు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు చెప్పాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనికి కూటమిలోని నేతలందరినీ కలుపుకొని పోవాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయిలో ఇంఛార్జ్ మంత్రి, మంత్రులు సమావేశాలను ఏర్పాటుచేయాలని, ఈ భేటీలను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని సూచిం చారు. రాష్ట్రంలో ఎక్కువగా రెవెన్యూకి సంబంధించిన సమస్యలపైనా ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని ఏడాదిలోగా పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రులకు సూచించారు.

అన్న క్యాంటీన్లపై కమిటీ

అన్న క్యాంటీన్లు ప్రతి నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. కొత్తగా మరో 70 అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. వీటిని నిర్వహించేందుకు, దాతలు విరాళాలు ఇస్తే తీసుకునేందుకు ఒక కమిటీని కూడా ఏర్పాటుచేయాలని సూచించారు. కొంతమంది మంత్రుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇటీవల కొన్ని సర్వేల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల తీరుపై వచ్చిన నివేదికలను ఆయన ప్రస్తావించి, మరింత మెరుగ్గా పనిచేయాలని నిర్దేశించినట్లు తెలిసింది. భవన నిర్మాణాల నిబంధనలను మరింత సరళతరం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, దీనికోసం గుజరాత్ తరహా విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. పొగాకు కొనుగోళ్లపైనా స్పందిస్తూ తేమ శాతం ఎక్కువగా ఉన్నా దానిని కొనుగోలు చేసేందుకు చొరవ చూపించి రైతులను ఆదుకుంటున్నట్లు చెప్పారు. అయితే చేసిన మంచి పనులను చెప్పుకోవడంలో విఫలమవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ప్రత్యామ్నాయ పంటలవైపు ప్రోత్సహించాలని, డిమాండ్‌కు తగినట్లుగా వాణిజ్య పంటలపై రైతులను చైతన్యపరచాలని సూచించారు.

రాజధానిలో మళ్లీ ల్యాండ్ పూలింగ్

- మినీ అంగన్‌వాడీల అప్‌గ్రేడేషన్
- స్వర్ణాంధ్ర ఫౌండేషన్‌ను స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్‌గా పునరుద్ధరణ
- మంత్రివర్గ సమావేశ నిర్ణయాలు

2

రైల్వే టికెట్ ధరలు పెంపు !

- జులై 1 నుంచి అమలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. జులై ఒకటి నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఎసి మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల టికెట్ ధర కిలోమీటరుకు 1 పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయని రైల్వే వర్గాలు తెలిపాయి. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకెండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌పై సంబంధించి రైల్వేశాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్నవారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై ఒకటి నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. ఎసి క్లాస్ బుకింగ్‌ల కోసం ఉదయం 10 గంటల నుండి ఉదయం 10:30 గంటల వరకు, నాన్ ఎసి క్లాస్ బుకింగ్‌లకు ఉదయం 11 గంటల నుండి ఉదయం 11:30 గంటల వరకు అవకాశం ఉంటుంది. ఈ మార్పులు అమలులోకి వచ్చిన రోజు నుంచే (జులై 1) టికెట్ల ధర పెరుగుదల కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే దీనిపై రైల్వే శాఖ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

కాల్పుల విరమణ

- ఇరాన్, ఇజ్రాయిల్ ప్రకటన
- గడువు చివరి నిమిషం వరకూ పరస్పర దాడులు

టెల్ అవీవ్, టెహరాన్ : గత 12 రోజులుగా పశ్చిమాసియాతో పాటు యావత్ ప్రపంచాన్ని వణికించిన ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపిస్తోంది. కాల్పుల విరమణ పాటిస్తున్నట్లు ఇజ్రాయిల్, ఇరాన్ ప్రకటించాయి. 'సంపూర్ణంగా కాల్పుల విరమణ'కు ఇరుపక్షాలు అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మంగళవారం ప్రకటించారు. పశ్చిమాసియాలోని అమెరికా అతిపెద్ద సైనిక స్థావరాల్లో ఒకటైన ఖతార్‌లోని మిలటరీ స్థావరంపై సోమవారం రాత్రి ఇరాన్ పరిమిత స్థాయిలో క్షిపణుల దాడికి దిగిన కొద్ది గంటల్లోనే ట్రంప్ ఈ కాల్పుల విరమణ ప్రకటన చేయడం గమనార్హం. తమ అణు స్థావరాలపై అమెరికా బాంబుదాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఆ క్షిపణి దాడులకు పాల్పడింది. ఖతార్, ఇరాక్‌ల్లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ క్షిపణులు ప్రయో గించడంతో కలవరపడిన ట్రంప్ ఈ కాల్పుల విరమణ ప్రతిపాదన చేశారు. కాల్పుల విరమణ ప్రక్రియ అమలు జరిగే తీరును ట్రంప్ వివరిస్తూ, ముందుగా ఇరాన్ కాల్పులను విర మించాలని, తర్వాత ఇజ్రాయిల్ విరమిస్తుందని చెప్పారు. అమెరికా కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణ అమలు చేస్తే, మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇజ్రాయిల్ అమలు చేస్తుందని ట్రంప్ చెప్పారు. ఈ ఒప్పందం అమలయ్యే సమయంలో ఇరు పక్షాలు పరస్పరం శాంతియుతంగా, గౌరవప్రదంగా వ్యవహరించాల్సి వుందని ట్రంప్ పేర్కొన్నారు.

అన్ని విమానాలు వెనక్కి మళ్లాలి : ట్రంప్

ట్రంప్ కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా దాదాపు ఆరు గంటల పాటు ఇరు పక్షాలు స్వల్పంగా దాడులు కొనసాగిస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్‌ను ఉద్దేశించి ట్రంప్ హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్‌పై ఆ బాంబులతో దాడి చేయొద్దని, అన్ని విమానాలు వెనక్కి మళ్లాలని, ఆ పైలట్లందరినీ తక్షణమే వెనక్కి పిలిపించాలని ట్రంప్ ఆదేశించారు. ఈ మేరకు ఆయన తన ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. దాడిచేస్తే కాల్పుల విరమణను ఉల్లంఘించినట్లే అవుతుందన్నారు. హేగ్‌లో జరగనున్న నాటో సదస్సుకు హాజరు కావడానికి వెళుతూ వైట్‌హౌస్ వద్ద విలేకర్లతో ట్రంప్ మాట్లాడారు.

అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్న ఇరాన్

ఇజ్రాయిల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైందని ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. ఒప్పందం అమల్లోకి వచ్చే చిట్టచివరి నిముషం వరకు కూడా తాము అవకాశాలను వదులుకోలేదని, ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని శిక్షించే లక్ష్యంతోనే దాడులు చేశామని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రకటించింది. తమ అణు కార్యక్రమాన్ని కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఇరాన్ స్పష్టం చేసింది.

మా ముప్పులు తొలిగాయి : నెతన్యాహు

ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు కూడా కాల్పుల విరమణను ప్రకటించారు. ఇరాన్ నుండి తమకున్న రెండు ముప్పులు (బాలిస్టిక్ క్షిపణులు, అణ్వాయుధాలు) తొలగిపోయాయని, తమ లక్ష్యాలు నెరవేరాయని, అందుకే తాము యుద్ధాన్ని విరమిస్తున్నామని ప్రధాని అధికార కార్యాలయం నుండి వెలువడిన ప్రకటన పేర్కొంది. తమ లక్ష్యాలను నెరవేర్చడంలో అమెరికా అందించిన సైనిక సాయానికి నెతన్యాహు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎదుటిపక్షం కాల్పుల విరమణను ఉల్లంఘిస్తే తాము మరింత తీవ్రంగా దాడులకు దిగాల్సి వస్తుందని ఇరాన్, ఇజ్రాయిల్ రెండూ స్పష్టం చేశాయి.

గాజాలో కూడా కాల్పుల విరమణ ప్రకటించాలి : పాలస్తీనా అథారిటీ

ఇరాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగానే గాజాలో కూడా కాల్పుల విరమణను అమలు చేయాలని పాలస్తీనా అథారిటీ కోరింది. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని విస్తరించాలని, గాజాను అందులో చేర్చాలని పేర్కొంది. కాల్పుల విరమణపై ట్రంప్ ప్రకటనను స్వాగతించిన పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ కార్యాలయం, గాజాలో కూడా ఇదే పరిస్థితిని అమలు చేస్తే ఈ చర్య సంపూర్ణమవుతుందని వ్యాఖ్యానించింది.

తలకిందులుగా ఏడాది పాలన
సుస్థిర అభివృద్ధి ఎక్కడ ?

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- డబుల్ ఇంజన్ సర్కారు కాదు డబుల్ భారాల సర్కారు
- హామీలు అమలు కానందున ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- కనీస వేతనాలు, గిట్టుబాటు ధరలు లేక మార్కెట్లు వెలవెల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలపై భారాలు, కార్పొరేట్లకు వరాలు ఇస్తూ కూటమి ఏడాది పాలన ఎన్నికల ముందు చెప్పిన మాటలకు తలకిందులుగా నడుస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన ప్రజెంటేషన్‌పై మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు హామీలు, వాగ్దానాలు, మాటలే మిగిలాయని, కార్పొరేట్లకు వేగంగా పనులు జరుగుతున్నాయని వివరించారు. సూపర్ సిక్స్ సహా హామీల వైఫల్యం, విద్యుత్, పన్నుల భారాలు, గిట్టుబాటు ధరలు లేకపోవడం, కనీస వేతనాలు అమలు చేయకపోవడవంతో ప్రజలలో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. కూటమి నేతల మాటల్లో స్వోత్కర్ష తప్ప ఆత్మ పరిశీలన లేదని విమర్శించారు. ప్రధాని మోడీ గత మూడుమాసాల్లో మూడుసార్లు రాష్ట్రాన్ని సందర్శిం చారని ఏ ఒక్క సభలో కూడా రాష్ట్ర ప్రజలు గుర్తుంచు కునేలా ఒక్క మాట చెప్పలేదన్నారు. ఈ సభల్లో ఒకరినొకరు పోటీలుపడి పొగుడుకోడానికే సరిపోయాయన్నారు. ప్రచార ఆర్భాటం తప్ప డబుల్ ఇంజన్ సర్కారు సాధించిందేమీ లేదని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను ఒప్పించాల్సింది పోయి వారిని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి మహానాడులో కార్యకర్తలే ముఖ్యమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనపై జరిగిన సమావేశంలో అధికారులే ముఖ్యమంటూ ప్రకటించారని, ఇలాంటి గందరగోళ ప్రకటనలతో ప్రజలను భ్రమింపజేసేం దుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తొలి అడుగు 4.1 అని ప్రచారం చేస్తున్నారని, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడికి ఇది 15వ సంవత్సరమని, 2014 తరువాత సమర్ధత, అనుభవం ఉన్న చంద్రబాబులో కాలానుగుణ మార్పు ఆగిపోయిందని తెలిపారు. 2015లో ఐక్యరాజ్యసమితి మిగతా 7లో

ఫలితాలను విడుదల చేస్తున్న ఎయు విసి రాజశేఖర్

పిజి ఇసెట్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - విశాఖపట్నం

రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, ఫార్మసీ పిజి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎపి పిజిఇసెట్ - 2025 పరీక్ష ఫలితాలను ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ మంగళవారం విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 13 సబ్జెక్టులకు నిర్వహించిన ఈ పరీక్షలో 93.55 శాతం మంది అర్హత సాధించారు. పరీక్షకు 14,231 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 11,124 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 5491 మంది పురుషులు, 5753 మంది బాలికలు ఉన్నారు. పురుషుల ఉత్తీర్ణత 92.58 శాతంగా, బాలికల ఉత్తీర్ణత 94.5 శాతంగా ఉంది. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఎయు రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్.ధనుంజయరావు, ఎపి పిజిఇసెట్ కన్వీనర్ ఆచార్య పి.మల్లికార్జునరావు, పలువురు డీన్‌లు పాల్గొన్నారు. ఫలితాలను ఉన్నత విద్యా మండలి వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ర్యాంకులు సాధించిన వారిని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ సామాజిక మాధ్యమం వేదికగా అభినందించారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ పరిరక్షణ దినం నిర్వహించడం సిగ్గుచేటు
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

3

నేడు శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం



న్యూఢిల్లీ : భారత వ్యోమగ్యామి శుభాంశుశుక్లా అంతరిక్ష ప్రయాణం ఖరాయింది. శుభాంశుశుక్లాతో కూడిన యాక్సియం-4 మిషన్ ప్రయోగం భారత కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు జరగనున్నట్లు నాసా మంగళవారం ప్రకటించింది. అమెరికాలో ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో దీన్ని ప్రయోగించనున్నట్లు వెల్లడించింది. అప్పటికే అనేకసార్లు వాయిదా పడుతూ వస్తున్న ఈ యాత్ర బుధవారం జరగనున్నట్లు స్పష్టం చేసింది. యాక్సియం-4లో శుభాంశు శుక్లాతో పాటు మరో ముగ్గురు రోదసిలోకి వెళ్లనున్నారు. భూమి నుంచి బయలుదేరిన 28 గంటల తర్వాత వీరి వ్యోమనౌక.. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)తో అటాచ్ అవుతుంది. శుభాంశు శుక్లా బృందం అక్కడే 14 రోజుల పాటు బస చేసి అనేక ప్రయోగాలు నిర్వహించనుంది. బుధవారం ప్రయోగం విజయవంతమైతే రాకేశ్ శర్మ తరువాత భారత్ నుంచి అంతరిక్ష యానం చేసిన రెండో భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టిస్తారు.

కార్పొరేట్లకు రెడ్ కార్పెట్

- అదాని హైడ్రో ప్రాజెక్టుల సామర్థ్యం పెంపు
- పెట్టుబడుల పేరుతో భూముల కేటాయింపు
- కేబినెట్‌లో పలు నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు రెడ్‌కార్పెట్ పరిచింది. పెట్టుబడులు ఉపాధికల్పన అంటూ నామమాత్రపు ధర కూడా లేకుండా ప్రభుత్వ భూములను కేటాయించింది. అదే సమయంలో రాష్ట్రంలోని పలు అదాని హైడ్రో ప్రాజెక్టుల సామర్థ్య పెంపునకు ఆమోదం తెలిపింది. మంగళవారం సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన. మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాల్లో కీలకమైనవి అన్నీ కూడా కార్పొరేట్లకు అనుకూలమైనవే కావడం విశేషం. పరిశ్రమలకు సంబంధించిన పాక్షిక అమ్మక పత్రాల విషయంలోనూ మంత్రిమండలి కీలకనిర్ణయం తీసుకుంది. విశాఖ జిల్లా మధురవాడలోని సర్వే నెంబర్లు 394,395, 396, 397లో 22.19 ఎకరాలభూమిని కేవలం 99 పైసలకు ఎపిఐఐసి ద్వారా కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్, కల్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ సంస్థలకు ఇప్పటికే ఆమోదించిన పెట్టుబడి ప్రతిపాదనలకు మరింతగా రాయితీలను విస్తరించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఈ ప్రతిపాదనలను ఇప్పటికే రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి(ఎస్ఐపిబి) ఆమోదించి కేబినెట్‌కు సిపార్సుచేసింది. రాష్ట్ర ప్రభుత్వం నుండి రాయితీలు పొందినప్పటికీ ఉద్యోగ కల్పనతో పాటు, వివిధ ఇతర లక్ష్యాలను చేరుకోకుండా పలు సంస్థలు ఉన్న సంగతి తెలిసిందే. ఈ సంస్థలు కూడా తమకు కేటాయించిన భూములును అమ్ముకోవడానికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాయి. ఈ విజ్ఞప్తులను అడ్వకేట్ జనరల్‌కు పంపాలని, ఆయన ఇచ్చే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని మంత్రి మండలి నిర్ణయించింది. ఇంధన శాఖ విషయానికి వస్తే అదాని హైడ్రో ఎనర్జీ ఫోర్ లిమిటెడ్ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పెద కోట పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1000 మెగావాట్ల నుంచి 1800 మెగా వాట్లకు , విజయనగరం, అనకాపల్లి జిల్లాలో మిగతా 7లో

అదాని రైవాడ ప్రాజెక్టుతో దెబ్బతిననున్న శారద నది ప్రవాహం

హిమాచల్‌లో కీచక టీచర్ అరెస్టు

- పోక్సో చట్టం కింద కేసు

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన వద్ద చదువుకునే 24మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాలికలు ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన పోలీసులకు సమాచారమిచ్చారు. ఉపాధ్యాయుడిని అరెస్టు చేసి, బిఎన్ఎస్‌లోని సెక్షన్ 75తో పాటు, పోక్సో చట్టంలోని నిబంధలన కింద కేసు నమోదు చేశారు. విద్యాశాఖ అతన్ని విధుల నుంచి తొలగించినట్లు అధికారులు తెలిపారు. సిర్మౌర్ జిల్లాలో ఒక ప్రభుత్వ పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యాయుడు ఈ వేధింపులకు పాల్పడ్డాడు. బాధిత బాలికలంతా 8 నుంచి 10వ తరగతి చదువుతున్నవారే. పోలీసులు నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టగా, మూడు రోజుల కస్టడీ విధించింది. ఘటనపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రాథమిక విచారణకు ఆదేశించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ పాఠశాలను సందర్శించి పది రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని స్పష్ట చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన.. జగన్‌పై మరో కేసు

- సింగయ్య మృతి కేసులో మాజీ సిఎం వాహనం స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై గుంటూరులో మరో కేసు నమోదు అయింది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న జగన్‌తో సహా పలువురు నేతలు అనుమతి లేకుండా గుంటూరు మిర్చి యార్డు సందర్శించి రైతులతో మాట్లాడిన నేపథ్యంలో ఆయనపై నల్లపాడు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా అనుమతి లేకుండా మిర్చి యార్డులో పర్యటించినందుకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో జగన్‌తో పాటు మాజీ మంత్రులు పేర్నినాని, అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డితో పాటు పలువురిపై ఆంక్షల ఉల్లంఘన కింద కేసు నమోదు చేశారు. నాయకులందరికి 41ఎ నోటీసులు అందజేశారు. పిలిచినప్పుడు నల్లపాడు పోలీసు స్టేషన్‌కు రావాలని నోటీసులో పేర్కొన్నారు.

గుంటూరులో వైసిపి కార్యకర్త సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణిస్తున్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని మంగళవారం రాత్రి నల్లపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తాడేపల్లి వైసిపి కార్యాలయం నుంచి జగన్ వాహనాన్ని నల్లపాడుకు తరలించారు. అయితే ఈ వాహనం జగన్ సొంత వాహనం అని వైసిపి నాయకులు అభ్యంతరం తెలిపినా పోలీసులు అంగీకరించలేదు. ప్రభుత్వం కేటాయించిన వాహనం సరిగా లేకపోవడం వల్ల జగన్ తన సొంత వాహనానికి బుల్లెట్ ప్రూఫ్ సదుపాయం ఏర్పరుచుకుని పర్యటనలకు వినియోగించుకుంటు న్నారని నాయకులు తెలిపారు. అయితే రోడ్డు ప్రమాదం కేసు నమోదు కావడం వల్ల జగన్ వాహనాన్ని స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసులను వైసిపి కార్యాలయ కార్యదర్శి అప్పిరెడ్డికి అందజేశారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న జగన్ కారు

రాజధానిలో మళ్లీ ల్యాండ్ పూలింగ్

- మినీ అంగన్‌వాడీల అప్‌గ్రేడేషన్
- స్వర్ణాంధ్ర ఫౌండేషన్‌ను స్వర్ణ ఆంధ్ర పి4 పౌండేషన్‌గా పునరుద్దరణ
- మంత్రివర్గ సమావేశ నిర్ణయాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిలో మరోసారి భూ సమీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మౌలిక వసతుల ఏర్పాటు కోసం ఈ భూ సమీకరణ జరగనుంది. మంత్రివర్గ సమావేశానంతరం కేబినెట్ నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరిస్తూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఒకే రకమైన రూల్స్‌తో భూ సమీకరణ చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఫార్ములేషన్ అండ్ ఇంప్లిమెంటేషన్) రూల్స్-2025 ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదముద్ర వేసినట్లు చెప్పారు. తాజాగా సేకరించే భూమిని ప్రపంచ స్థాయి సంస్థలు, విద్య, వైద్యం, మౌలిక వసతులు కల్పనకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ల్యాండ్ పూలింగ్ చేయాలని, రైతులకు మెరుగైన ప్యాకేజీ అందించాలని మంత్రి మండలి నిర్ణయించినట్లు చెప్పారు. రాజధానిలో సెక్రటరియేట్, హెచ్‌ఓడి కార్యాలయాల నిర్మాణం (జిఎడి టవర్0, టవర్స్ 1,2, 3,4తో పాటు మూడు పనులకు సంబంధించి ఎల్1 బిడ్‌లను ఆమోదించేందుకు ఎపిసిఆర్‌డిఎ కమిషనర్‌కు అధికారం ఇచ్చేందుకు మునిసిపల్ శాఖ చేసిన ప్రతిపాదనను మంత్రి మండలి ఆమోదించినట్లు మంత్రి చెప్పారు. అదే విధంగా జాతీయ రహదారి -16కి కనెక్ట్ చేసే ఇంటర్‌చేంజ్‌తో పాటు బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు, 6లేన్ ఎలివేటెడ్ కారిడార్, యుటిలిటీలతో ఇ3 రోడ్ (ఫేజ్-3) విస్తరణ నిర్మాణ ప్యాకేజీ -45 కోసం రూ.682.99 కోట్లకు టెండర్లు పిలిచేందుకు పరిపాలనా ఆమోదానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నలిచ్చింది. అమరావతి క్యాపిటల్ సిటీ,అమరావతిలోని ప్రభుత్వ సముదాయాల ప్రాంతంలో లే ఔట్‌లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లతో అనుబంధంగాఉన్న రోడ్లు, డ్రైన్లు, నీటి సరఫరా, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్తు,ఐటిసి కోసం యుటిలిటీ డక్ట్‌లు, పునరుపయోగ నీటిపైప్ లైన్లు, అవెన్యూ ప్లాంటేషన్ పనికి రూ.1052.67 కోట్లకు పరిపాలనా ఆమోదం ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రధాన అంగన్‌వాడీలుగా మినీ అంగన్‌వాడీలు

రాష్ట్రంలోని 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడేషన్ చేసే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదముద్ర వేసింది. ఈ ప్రక్రియను రెండు దశల్లో ప్రభుత్వం అమలు చేయనుంది. మొదటి దశలో అర్హత కలిగిన పదో తరగతి ఉత్తీర్ణులైన 4687 మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ.11,500 గౌరవ వేతనంతో ప్రధాన అంగన్‌వాడీ కార్యకర్తలుగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు . 4687మంది కొత్త సహాయకులను నెలకు రూ.7వేల గౌరవ వేతనంతో నియమించనున్నారు.

రాష్ట్ర సాంస్కృతిక విభాగానికి అంబేద్కర్ స్వరాజ్ మైదానం

విజయవాడ బందరు రోడ్డులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్వరాజ్ మైదాన నిర్వహణను రాష్ట్ర సాంస్కృతిక విభాగానికి మంత్రి మండలి అప్పచెప్పింది. యువజన సర్వీసులు శాఖ పరిపాలనా నియంత్రణలో ఆ విభాగం ఇకపై ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలను ఆ మైదానంలో నిర్వహించనుంది.

20 మిలియన్ కిలోలు హెడ్ బిఆర్‌జి పొగాకు సేకరణ:

ఈ ఏడాది ఎపి మార్క్‌ఫెడ్ ఇంటర్వెన్షన్ పద్ధతి ద్వారా మొదటి దశలో 20 మిలియన్ కిలోల హెచ్‌డి బిఆర్‌జి పొగాకు సేకరించడానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించింది. కిలో రూ.120ల చొప్పున రూ.240 కోట్లు, ఇతర అనుత్పాదక వ్యయాలకు రూ.33.17కోట్లు తో కలిపి మొత్తం273.17కోట్లు మంజూరు చేయనుంది.

స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్‌గా పేరు మార్పు:

స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్ ను స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్‌గా పునరుద్ధరించే ప్రణాళికాశాఖ చేసిన ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణ ఆంధ్ర పి4 ఫౌండేషన్‌గా పునర్నిర్మించడం ద్వారా సిఎస్ఆర్, ప్రైవేట్ రంగం, పౌరుల మద్దతు, వినూత్న భాగస్వామ్యాల కేంద్రీకరణ జరుగుతుందని మంత్రి మండలి భావించింది.

డిప్యూటీ కలెక్టర్‌గా టెన్నీస్ ప్లేయర్ సాకేత్ సాయిమైనేని

అంతర్జాతీయ టెన్నీస్ ప్లేయర్ సాకేత్‌సాయి మైనేనికి డిప్యూటీ కలెక్టర్‌గా (గ్రూప్-1 సర్వీసెస్)గా ఉద్యోగం ఇచ్చేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

అనకాపల్లి ఫార్మాస్యూటికల్ కంపెనీలో

ఇద్దరు కార్మికుల మృతిపై నివేదిక ఇవ్వండి

- సిఎస్, అనకాపల్లి ఎస్‌పికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

చంద్రశేఖర్ (ఫైల్)

కుమార్ (ఫైల్)

అనకాపల్లి జిల్లాలోని ఫార్మాస్యూటికల్ కంపెనీలో ఇద్దరు కార్మికుల మరణంపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్), అనకాపల్లి ఎస్‌పికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 11న సాయి శ్రేయాస్ కంపెనీ ఎఫ్లూయింట్ స్టోరేజ్ ప్లాంట్ నుంచి విడుదలైన విషవాయువు పీల్చి ఇద్దరు ఉద్యోగులు చంద్రశేఖర్, కుమార్ మరణించగా మరొకరు అస్వస్థతకు గురైన సంఘటనను ఎన్‌హెచ్‌ఆర్‌సి సుమోటాగా స్వీకరించింది. ఈ ఘటనపై రెండు వారాల్లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఈ ఘటనలో గాయపడిన కార్మికుడి ఆరోగ్య పరిస్థితి, మృతుల కుటుంబ సభ్యులకు పరిహారం ఇస్తే, దానిని కూడా నివేదికలో చేర్చాలి' అని పేర్కొంది.

ఆప్కాస్ ప్రక్షాళనపై యాక్షన్ ప్లాన్

- మంత్రుల బృందం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆప్కాస్ వ్యవస్థపై పూర్తి యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేయాలని, న్యాయ వివాదాలను పరిష్కరించాలని అధికారులను అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నియామక వ్యవస్థపై ఏర్పాటు చేసిన మంత్రుల బృందం ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్, మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ.. అధికారులతో మొదటిసారి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆప్కాస్ వ్యవస్థ గురించి సమగ్ర సమాచారాన్ని అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. రాష్ట్రం మొత్తమ్మీద 1,07,082 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. శాఖలవారీ ఉద్యోగుల వివరాలను అధికారులు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. మొత్తం ఉద్యోగుల్లో అత్యధికంగా స్వీపర్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్లు 28.89 శాతం, అటెండర్లు 9.64 శాతం, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 9.10 శాతం ఉన్నారన్నారు. 2020 నుంచి చేపట్టిన అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నియామకాలపై మంత్రుల బృందం ఆరా తీసింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబరుకు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

12 నుంచి అమెజాన్ ప్రైమ్ డే సేల్

బెంగళూరు : ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ప్రతీ ఏడాది తరహాలోనే ప్రైమ్ వినియోగదారుల కోసం ప్రైమ్ డే సేల్‌ను ప్రకటించింది. జులై 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు ఈ సేల్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఇందులో ఐసిఐసిఐ క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులు, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డులపై 10 శాతం డిస్కౌంట్ లభిస్తుందని అమెజాన్ వెల్లడించింది. అమెజాన్ పే ద్వారా చెల్లింపులు చేసి విమాన టికెట్లపై 25 శాతం, హోటల్ బుకింగ్స్‌పై 50 శాతం, మూవీ టికెట్స్‌పై 100 శాతం వరకు డిస్కౌంట్ పొందొచ్చని తెలిపింది. ప్రైమ్ వినియోగదారులను పెంచుకోవాలనే లక్ష్యంతో సాధారణ మెంబర్లకు అవకాశం కల్పించడం లేదు.

ఒప్పో కె13ఎక్స్ 5జి విడుదల

న్యూఢిల్లీ : ప్రముఖ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల కంపెనీ ఒప్పో కొత్తగా కె13ఎక్స్ 5జిని విడుదల చేసింది. 6.67 అంగుళాల డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్‌ను మీడియాటెక్ డైమెన్సిటీ 6300 చిప్‌సెట్‌తో ఆవిష్కరించింది. 4జిబి ర్యామ్, 128 జిబి మెమోరీ వేరియంట్ ధరను రూ.11,999గా నిర్ణయించింది. 6జిబి, 128జిబి ధరను రూ.12,999గా, 8జిబి, 128జిబి ధరను రూ.14,999గా ప్రకటించింది. 50ఎంపి ఎఐ డ్యూయెల్ కెమెరా, 8ఎంపి సెల్ఫీ కెమెరాను అమర్చింది. జూన్ 27 నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో విక్రయానికి ఉంటుందని తెలిపింది.

నెయ్యి కాదది పామాయిల్

- ప్రముఖ ఆలయాలకు సరఫరా
- హైకోర్టులో సిబిఐ వాదన

ప్రజాశక్తి-అమరావతి

తిరుమల తిరుపతి ఆలయాలకు మాత్రమే కాకుండా రాష్ట్రంలోని పలు ఆలయాల్లో ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి సరఫరా అయ్యిందని సిబిఐ హైకోర్టుకు నివేదించింది. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకే కాకుండా రాష్ట్రంలో ప్రముఖమైన కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గ, ద్వారకా తిరుమల, పెనుగంచిప్రోలు తిరపతమ్మ ఆలయాల్లో ప్రసాద తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తమ దర్యాప్తులో తేలిందని సిబిఐ అడ్వకేట్ పిఎస్‌పి సురేష్ కుమార్ మంగళవారం హైకోర్టుకు నివేదించారు. వాస్తవం చెప్పాలంటే కల్తీ నెయ్యి అనడం కంటే.. ఆవు నెయ్యి పేరుతో పామాయిల్‌లో కెమికల్స్ కలిపి ఆవు నెయ్యిలా కనబడేలా, సువాసన వచ్చేలా చేసి ప్రసాదాలకు సరఫరా చేశారని చెప్పారు. నెయ్యి అనేది లేదని, సరఫరా చేసింది ఏ నెయ్యీ కాదన్నారు.

వైష్ణవి డెయిరీ సిఇఒ అపూర్వ చావడా వేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పును తర్వాత వెలువరిస్తామని జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి మంగళవారం ప్రకటించారు. బోలేబాబా డెయిరీ డైరెక్టర్లు పామిల్ జైన్, విపిన్ జైన్ బెయిల్ పిటిషన్లపై విచారణను ఈ నెల 28కి వాయిదా వేశారు. సిబిఐ డైరెక్టర్ ఆధ్వర్యంలోని సిట్ దర్యాప్తు పూర్తి చేసినందున తమకు బెయిల్ ఇవ్వాలని పిటిషనర్ల వాదన. పలు డెయిరీల నుంచి 60 లక్షల కేజీల నకిలీ నెయ్యి సరఫరా చేసిన బోలేబాబా డెయిరీ డైరెక్టర్లు పామిల్ జైన్ (ఎ-3), విపిన్ జైన్ (ఎ-4) రూ.240 కోట్లు లబ్ధి పొందారని, ఈ ఇద్దరితోపాటు వైష్ణవి డెయిరీ సిఇఒ అపూర్వ వినయ్ కాంత్ చావడా (ఎస్) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కొట్టేయండని సిబిఐ వాదించింది.

'కల్తీ నెయ్యి సరఫరా వెనుక పామిల్ జైన్, విపిన్ జైన్‌లది అత్యంత కీలక పాత్ర. ఈ ఇద్దరూ వైష్ణవి డైయిరీలో డైరెక్టర్లు. 2018లో బోలేబాబా డెయిరీని టిటిడి బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. దీంతో ఎఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలతో బోలేబాబా డెయిరీ నెయ్యి సరఫరా కోసం టెండర్లు వేయించింది. టిటిడికి నెయ్యి సరఫరా చేసే సామర్థ్యం ఆ రెండు డెయిరీలకు లేవు. అయితే బోలేబాబా డెయిరీ ఫేక్ డాక్యుమెంట్స్‌తో కాంట్రాక్టు పొందాయి. టెండర్లు పొందేందుకు చెల్లించాల్సిన టెండర్ అమౌంట్ బోలేబాబా డెయిరీ ఖాతా నుంచి ఎఆర్ డెయిరీ ఖాతాకు జమయ్యాయి. టిటిడితో ఎఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీలు టెండర్ పొందినప్పటికీ బోలేబాబా డెయిరీ నుంచే కల్తీ నెయ్యి ట్యాంకర్లు వచ్చాయి. ఎఆర్, వైష్ణవి డెయిరీలకు ప్రతీ లీటరుపై రూ.3 కమిషన్ చెల్లింపులు జరిగాయి. నెయ్యి టెండర్లను వశం చేసుకునేందుకు టిటిడి ఆఫీసర్ల చేతులు తడిపింది. నాణ్యత లేదని చెప్పి ఎఆర్ డెయిరీ సరఫరా చేసిన నాలుగు ట్యాంకర్ల నెయ్యిని టిటిడి వెనక్కి పంపించింది. అయితే, ట్యాంకర్లకు ఉన్న సీళ్లను తీసేసి ఆ ట్యాంకర్లలోని కల్తీ నెయ్యినే వైష్ణవి డెయిరీ ద్వారా టిటిడికి పంపింది. కేసులోని సాక్షిగా ఉన్న సంజయ్ జైన్ గత ఏప్రిల్ 7న వాంగ్మూలం ఇచ్చేందుకు ఢిల్లీ నుంచి తిరుపతి వస్తే, కల్తీ నెయ్యి సరఫరా చేసిన వాళ్లు బెదిరించారు. నిందితుడు అశిష్ రోహిల్లా మెజిస్ట్రేట్ ముందు నేరాగింకారానికి రెడీ అవ్వగా, రోహిల్లాకు తెలియకుండానే ఆయన పేరిట హైకోర్టులో వేరేవాళ్లు పిటిషన్లు వేశారు. ఈ విషయాన్ని స్వయంగా రోహిల్లా హైకోర్టుకు తెలిపారు. ఈ నేపథ్యంలో నిందితులకు బెయిల్ ఇవ్వొద్దు' అని సిబిఐ న్యాయవాది తెలిపారు.

పవన్ చేతిలో పంచాయతీరాజ్ నిర్వీర్యం : మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్‌శాఖ మంత్రిగా చేరినప్పటి నుండి శాఖ నిర్వీర్యమైందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పంచాయతీ అకౌంట్లన్నీ ఫ్రీజ్ అయ్యాయని, జెండా పండగకు ఇస్తామన్న రూ.10 వేలు ఇప్పటికీ డ్రా చేసుకోలేదని తెలిపారు. ఈవెంట్ ఆర్గనైజింగ్ స్కిల్స్‌ను సిఎం చంద్రబాబు కూడా ఒంటబట్టించుకున్నారని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1,120 కోట్లు మళ్లించారని విమర్శించారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఏడాది పాలనలో పిఠాపురంలో దళితులు సాంఘిక బహిష్కరణకు గురయ్యారని, ఎమ్మెల్యేలు, మద్యం బూడిద దోపిడీ చేస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు డ్వాక్రా మహిళలను తరలిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పిల్లలకు అన్నంపెట్టకుండా ఇబ్బంది పెట్టారని విమర్శించారు. పవన్‌కల్యాణ్ మాటలకు చేతలకు అసలు సంబంధం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో ఒక్క బాధితురాలినీ పరామర్శించలేదని అన్నారు.

రాష్ట్రంలో బ్లూప్లానెట్‌కు రూ.62.4 కోట్ల లెగసీ వేస్ట్ ప్రాజెక్టులు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌లో రూ.62.4 కోట్ల లెగసీ వేస్ట్ ప్రాజెక్టులను దక్కించుకున్నట్లు వ్యర్థాల నిర్వహణ సంస్థ బ్లూ ప్లానెట్ ఎన్విరాన్‌మెంటల్ సొల్యూషన్స్ అనుబంధ సంస్థ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ వెల్లడించింది. స్వచ్ఛ భారత్ మిషన్, అర్బన్ 2.0 కింద పలు క్లస్టర్ ఆధారిత ప్రాజెక్టులను పొందినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో బయో రెమిడియేషన్, బయో మైనింగ్, భూ పునరుద్ధరణ ప్రాజెక్టులు ఉన్నాయని పేర్కొంది. ఆరు నెలల వ్యవధితో కూడిన ఈ ఒప్పందం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సహకారంతో అమలు చేయనున్నట్లు బ్లూ ప్లానెట్ సిఇఒ ప్రశాంత్ సింగ్ పేర్కొన్నారు.

ఎపిఎండిసి మరోసారి తాకట్టు

- మాజీ మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కూటమి ప్రభుత్వం ఎపిఎండిసిని మరోసారి తాకట్టుపెట్టిందని, మంగళవారం రూ.5,500 కోట్ల అప్పు చేయడానికి వెళ్లిందని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడాది పాలనలో ఆస్తులనుగానీ, మద్యం ఆదాయాన్ని గానీ తాకట్టుపెట్టలేదని సిఎం చంద్రబాబు చెప్పారని, ఇప్పుడు తాకట్టుపెట్టి చెల్లించలేకపోతే రాష్ట్ర ఖజానా నుండి తీసుకునే విధంగా అప్పుల వారికి అధికారం కట్టబెట్టారని తెలిపారు. అసెంబ్లీ ఆమోదం ఉంటే తప్ప నిధులు డ్రా చేయడానికి వీల్లేదని, చంద్రబాబు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మరీ తప్పుడు పనులు చేస్తున్నారని అన్నారు. రూ.1.91 లక్షల కోట్ల విలువైన 436 గనులను యథేచ్ఛగా తాకట్టు పెట్టారని పేర్కొన్నారు. వైసిపి హయాంలో అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక, వెనిజులా అంటూ తప్పుడు ప్రచారం చేశారని, ఇప్పుడు చేస్తున్నదేమిటో చెప్పాలన్నారు. పోలవరం నిర్మాణానికి వచ్చిన రూ.5,052 కోట్లు ఏం చేశారో చెప్పాలన్నారు. రాజకీయాల్లో రివేంజులు ఉండకూడదని, రియలైజేషన్ ఉండాలని అన్నారు. ప్రతిరోజూ అక్రమ కేసులు పెట్టుకుంటూ వెళ్లడం సరికాదన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి చంద్రబాబు అప్పులు చేస్తుంటే పవన్‌కల్యాణ్ ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. రాజధాని భవనాలు నిర్మిస్తే నగరం వస్తుందని, ప్రస్తుత ప్రభుత్వానికి రాజధాని నిర్మిస్తున్నారా, నగరాన్ని నిర్మిస్తున్నారా అనేది స్పష్టత లేదని తెలిపారు.

ఎగిసి.. తగ్గిన మార్కెట్లు

- సెన్సెక్స్ 158 పాయింట్ల ర్యాలీ

ముంబయి : ఇజ్రాయిల్- ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంతో మంగళవారం ఉదయం భారీ లాభాల్లో దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్లు.. తుదకు స్వల్ప లాభాలతో ముగిశాయి. ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్న వార్తలతో సూచీల్లో తిరిగి అమ్మకాల ఒత్తిడి చోటు చేసుకుంది. సెనెక్స్ చివరికి 158.32 పాయింట్ల లాభంతో 82,055కు పరిమితమయ్యింది. ఇంట్రాడేలో 83,018 వద్ద గరిష్టాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత లాభాల స్వీకరణతో ఓ దశలో 81,900 కనిష్ఠాన్ని తాకింది. ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సెన్సెక్స్ దాదాపు 1100 పాయింట్ల మేర పతనమైంది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 72 పాయింట్ల లాభంతో 25,044 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, ట్రెంట్, మారుతీ సుజుకీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు అధికంగా నష్టపోయిన వాటిలో టాప్‌లో ఉన్నాయి.

వైఎస్ జగన్‌కు ప్రాణహాని లేదు

- హైకోర్టుకు తెలిపిన కేంద్రం

ప్రజాశక్తి-అమరావతి

మాజీ సిఎం వైఎస్ జగన్‌కు ప్రాణహాని లేదని కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబి) నివేదిక ఇచ్చినట్లు హైకోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పసల పొన్నారావు నివేదిక సమర్పించారు. సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రాన్ని హైకోర్టు ఆదేశించింది. తనకు ప్రాణహాని ఉన్నందున జడ్‌ప్లస్ కేటగిరి భద్రతను తిరిగి ఏర్పాటు చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ వైఎస్ జగన్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని మంగళవారం జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు. జగన్ అడ్వకేట్ యర్రంరెడ్డి నాగిరెడ్డి వాదిస్తూ, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన జగన్‌కు భద్రత కల్పన విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయన్నారు.

జగన్ పర్యటనకు వెళ్లినప్పుడు రాష్ట్రం కావాలనే కట్టుదిట్ట ఏర్పాట్లు చేయకపోవడం వల్ల ఇటీవల పలు ఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు. సిఆర్‌పిఎఫ్ లేదా ఎన్‌ఎస్‌ఎతో భద్రత కల్పించాలని కేంద్ర హోంశాఖను కోరినా ఫలితం లేకపోయిందన్నారు. రాష్ట్రం తరపున ప్రత్యేక న్యాయవాది యతీంద్రదేవ్ ప్రతివాదన చేస్తూ, పిటిషనర్‌కు 58 మందితో జడ్‌ప్లస్ భద్రత ఉందన్నారు. కేంద్రం కౌంటర్ వేయాలని ఆదేశించిన హైకోర్టు తదుపరి విచారణను జులై 15కు వాయిదా వేసింది.

సజ్జలపై కేసులో చర్యల నిలిపివేత : హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

రాజధాని అమరావతి వ్యవహారంపై తుళ్లూరు పిఎస్‌లో నమోదైన కేసులో వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డికి మంగళవారం హైకోర్టులో ఊరట లభించింది. సజ్జలపై తదుపరి చర్యలను నిలిపివేస్తూ జస్టిస్ నూనెపల్లి హరినాథ్ మంగళవారం మధ్యంతర ఆదేశాలను జారీ చేశారు. రాజధాని అమరావతి ప్రాంత మహిళల గురించి జర్నలిస్ట్ వివిఆర్ కృష్ణంరాజు సాక్షి టివిలో చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో సజ్జల చేసిన వ్యాఖ్యలపై గుంటూరు జిల్లా, రాయపూడి గ్రామానికి చెందిన కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసులకు 12న చేసిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్‌ఐఆర్ నమోదైంది. దీనిని కొట్టేయాలంటూ సజ్జల వేసిన పిటిషన్ తరపున అడ్వకేట్ శెట్టిపల్లి దుష్యంత్ రెడ్డి వాదించారు. రాజకీయ కక్షసాధింపుతో తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. ఎఫ్‌ఐఆర్‌లోని సెక్షన్లు పిటిషనర్‌కు వర్తించవన్నారు.

తోపుదుర్తికి ఊరట

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి మంగళవారం హైకోర్టులో ఊరట లభించింది. అనంతపురం జిల్లా, రామగిరి పోలీసులు పెట్టిన కేసులో తదుపరి చర్యలను నిలిపివేస్తూ జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు ఆదేశాలు జారీ చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులకు నోటీసులిచ్చారు. పేరూరు పంచాయతీ ఏడుగుర్రాలపల్లికి చెందిన ఒక దళిత బాలికపై సామూహిక లైంగిక దాడి జరిగిందని ఆమె కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ మంత్రులతో పాటు తోపుదుర్తి కూడా వెళుతుంటే, టిడిపి బైక్ ర్యాలీ ఉందని చెప్పి అడ్డుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే సునీత బైక్ ర్యాలీకి హాజరుకానున్నారని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు వైసిపి నేతల మధ్య జరిగిన వాదనల తర్వాత కానిస్టేబుల్ మల్లికార్జున చేసిన ఫిర్యాదు ఆధారంగా రామగిరి పోలీసులు ఈ నెల 12న ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. తనపై తప్పుడు కేసు నమోదు చేశారంటూ తోపుదుర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనల తర్వాత హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది.

గొప్పలు మాని.. అభివృద్ధి చేయండి

- రాష్ట్రాన్ని తాకట్టుపెట్టిన దత్తపుత్రులు: షర్మిల

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి, ఒంగోలు కలెక్టరేట్

సుపరిపాలన అంటూ గొప్పలు చెప్పుకోవడం మాని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి చేసి చూపించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిల అన్నారు. ఒంగోలు, నెల్లూరు జిల్లాల పర్యటన నేపథ్యంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ...సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ల సారథ్యంలో నడుస్తున్న కూటమి సర్కార్ ఏడాదిలోనే సమస్యల పరిష్కారంలో విఫలమైందన్నారు. సూపర్ సిక్స్ కాదు, సూపర్ ఫ్లాప్ పాలన అంటూ విమర్శించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేశారని, ప్రతి పథకంలో కోతలేనని, అర్హులకు మొండిచెయ్యి చూపించారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ 4,300 కోట్ల బకాయిలు, ఆరోగ్య శ్రీ పథకం బకాయిలు రూ.నాలుగు వేల కోట్లు ఉన్నాయని వాటి సంగతేంటని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని దత్తపుత్రులు చంద్రబాబునాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, పవన్ కల్యాణ్ తాకట్టుపెట్టారని విమర్శించారు. పార్లమెంట్‌లో పెట్టిన ప్రతి బిల్లుకూ దత్త పుత్రులు మద్దతు పలికారని, ఇందులో ప్రజల ప్రయోజనాన్ని ఏ మాత్రమూ ఆలోచించడం లేదని ఆరోపించారు.

మంగళగిరి డిఎస్పి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

కులదూషణకు పాల్పడ్డవారిని వెంటనే అరెస్టు చేయాలి

- డిఎస్‌పి కార్యాలయం వద్ద ధర్నాలో మాల్యాద్రి

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

దళిత మహిళను కులంపేరుతో దూషించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణం కుప్పరావూరు కాలనీలో దళిత మహిళ రాధను కులం పేరుతో దూషించిన మునగాల ప్రీతిని, రమాదేవిపై దాడికి ప్రయత్నించిన మునగాల సుధాకర్‌ను తక్షణమే అరెస్టు చేయాలని డిఎస్‌పి కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. కెవిపిఎస్ మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో మాల్యాద్రి మాట్లాడుతూ కులం పేరుతో అసభ్య దూషణలు చేస్తూ, వారి పిల్లలు తిరిగిన ప్రదేశంలో పసుపు నీళ్లు చల్లి కులవివక్షతకు పాల్పడిన బిజెపి మంగళగిరి పట్టణ అధ్యక్షులు మునగాల నాగేశ్వరావు భార్య ప్రీతిని ఇంతవరకు అరెస్టు చేయకపోవడం దారుణమని అన్నారు. అట్రాసిటీ కేసు నమోదై నెలరోజులు కావస్తున్న ఇంతవరకు అరెస్టు చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పరిపాలనలో దళితులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. కర్నూలు జిల్లా దాణపురం దళిత సర్పంచ్ చంద్రశేఖర్ పట్ల కుల వివక్షత చూపించి సభాముఖంగా అవమానపరిచిన బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి శాసనసభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలో జరిగిన ఘటనకు మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలన్నారు. అనంతరం డిఎస్‌పికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు జె నవీన్ ప్రకాష్, బి వెంకటేశ్వరరావు, కెవిపిఎస్ మంగళగిరి పట్టణ కార్యదర్శి వై కమలాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి కృష్ణ, ఎన్ దుర్గారావు, డి విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్, స్పింక్లర్ల సరఫరాకు 6 సంస్థలకు అనుమతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సూక్ష్మ సేద్యం కోసం ఎపి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టుకు డ్రిప్, స్పింక్లర్ల పరికరాలను సరఫరా చేసేందుకు పలు సంస్థల ఎంప్యానల్‌కు ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు వ్యవసాయశాఖ ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంప్యానల్‌కు ఆమోదం లభించిన సంస్థల్లో బాల్సన్ పాలిప్లాస్ట్ లిమిటెడ్, నర్మదాపైప్స్, ఎజిఐఎస్ ఇరిగేషన్, ఇర్రిలింక్ డ్రిప్ ఇరిగేషన్ ఇండస్ట్రీస్, చెన్‌మార్క్ ఆగ్రో ఏజెన్సీస్ ప్రైవేటు లిమిటెడ్, ఆల్విన్ పైప్స్ సంస్థలు ఉన్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రాష్ట్ర కార్యక్రమంగా అల్లూరి జయంతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర కార్యక్రమంగా అల్లూరి సీతారామరాజు 128వ జయంతిని వచ్చే నెల 4న నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని కృష్ణదేవిపేట గ్రామంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్‌కు రూ.2 లక్షల మొత్తాన్ని అందజేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

లుకౌట్‌ను రద్దు చేయండి

- వైవి విక్రాంత్‌రెడ్డి పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

మంగళగిరి సిఐడి ఎస్‌పి జారీ చేసిన లుకౌట్ సర్క్యులర్‌ను రద్దు చేయాలంటూ వైసిపి నేత వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దేశ, విదేశాల్లో పర్యటిస్తే అధికారులు అడ్డుకోకుండా ఉత్తర్వులివ్వాలని కోరారు. కాకినాడ సీ పోర్టు వాటాల బదిలీల విషయంలో కార్నాటి వెంకటేశ్వరరావు చేసిన ఫిర్యాదు మేరకు సిఐడి 2024 డిసెంబర్‌లో పెట్టిన కేసులో హైకోర్టు తనకు గతంలోనే ముందస్తు బెయిల్ మంజూరు చేసిందని గుర్తు చేశారు. కేసు దర్యాప్తునకు సహకరిస్తున్నందున సిఐడి ఎస్‌పి జారీ చేసిన ఎల్‌బిసి అమలును నిలిపివేయాలని కోరారు.

9న దేశ వ్యాప్త సమ్మెకు సిపిఐ మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యాన జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గం మద్దతు ప్రకటించింది. సమ్మెను జయప్రదం చేయాలని కోరింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం ఆ పార్టీ నాయకులు కె శివారెడ్డి అధ్యక్షతన విజయవాడలోని దాసరి భవన్‌లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ జాతీయ రాజకీయ పరిణామాలను, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్ కర్తవ్యాల గురించి వివరించారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ ఏకపక్షంగా చేస్తున్న దాడిని ఖండిస్తూ కార్యవర్గం తీర్మానం చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్ సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని తీర్మానించింది. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పని గంటలను ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ పథకంలో వేతనం రోజుకు రూ.600 చెల్లించాలని డిమాండ్ చేసింది. భవన నిర్మాణ కార్మికులతో సహా, అసంఘటిత రంగ కార్మికులందరికీ సాంఘిక భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని తీర్మానించింది.

ఆర్చరీ క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సింగపూర్‌లో ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకూ జరిగిన ఆర్చరీ ఏషియా కప్ లీగ్-2 పోటీల్లో కాంపౌండ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారుడు టి గణేష్ మణిరత్నం, వ్యక్తిగత, మిక్స్‌డ్, టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్స్ సాధించిన క్రీడాకారిణి బి షణ్ముఖి నాగసాయి విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఛైర్మన్ రవినాయుడును మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్చరీలో వారు సాధించిన పతకాలు, విజయాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారిని రవినాయుడు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఓల్గా ఆర్చరీ అకాడమీ అధ్యక్షులు చెరుకూరి సత్యనారాయణ, ఆర్చరీ కోచ్ చిరంజీవి తదితరులు క్రీడాకారుల వెంట ఉన్నారు.

సాకేత్‌కు గ్రూప్-1 పోస్టుపై హర్షం

అంతర్జాతీయ టెన్నీస్ క్రీడాకారుడు సాకేత్ మైనేనికి గ్రూప్-1 పోస్టు కేటాయిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడంపై శాప్ ఛైర్మన్ రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందనడానికి ఇదే నిదర్శనమని ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-1 పోస్టును కేటాయించిన సిఎం, డిప్యూటీ సిఎంలకు, మంత్రివర్గానికి శాప్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి సూపర్‌టెక్ ఇవి పబ్లిక్ ఇష్యూ

హైదరాబాద్ : ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీ సూపర్‌టెక్ ఇవి పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.29.90 కోట్ల నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు వస్తోంది. జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ఈ ఇష్యూలో రూ.10 ముఖ విలువ కలిగిన 32.49 లక్షల ఈక్విటీ షేర్లను ఒక్కో షేరుకు రూ.87 నుండి రూ.92 ఇష్యూ ధరతో షేర్లను జారీ చేయనుంది. ఈ సంస్థ బిఎస్‌ఇ ఎస్‌ఎంఇ జాబితాలో లిస్ట్ కానుంది.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

- రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ పరిరక్షణ దినం నిర్వహించడం సిగ్గుచేటు
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

సెమినార్‌లో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు రమాదేవి

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

గత 50 ఏళ్ల క్రితం ఏర్పడిన చీకటి చరిత్రను మించి ప్రస్తుతం దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి అన్నారు. గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో సాగుతున్న పాలనకు స్వస్తి పలికి, రాజ్యాంగం, ప్రజాస్వామిక హక్కులను రక్షించుకునేందుకు ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎమర్జెన్సీ నాడు-నేడు అనే అంశంపై పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని ప్యాడీ, రైస్ మర్చంట్స్ భవనంలో సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సెమినార్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్త రమాదేవి మాట్లాడుతూ నాటి ప్రధాని ఇందిరాగాంధీ రాజ్యాంగంలోని 352 అధికరణాన్ని ఉపయోగించి ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళు పూర్తవుతుందన్నారు. కేంద్రంలోని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీని విధించకుండానే అంతకుమించి రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, ప్రజానీకం హక్కులను హరిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తోందని విమర్శించారు. మోడీ ప్రభుత్వాన్ని కూలదోస్తేనే ప్రజాస్వామ్యానికి మంచి రోజులు వస్తాయన్నారు. గత ఎన్నికల్లో మోడీ ప్రభుత్వానికి సీట్లు, ఓట్లు తగ్గినా రాష్ట్రంలోని టిడిపి కూటమి, బీహార్‌లోని నితీష్‌కుమార్ సహకారంతో అధికారాన్ని చేపట్టి హిందుత్వ రాజకీయాలను శరవేగంగా అమలు చేస్తోందన్నారు. నిరుద్యోగం, రైతుల ఆత్మహత్యలు వంటి సమస్యలు పక్కనపెట్టి ప్రమాదకరమైన జమిలి ఎన్నికల అంశాన్ని ముందుకు తెస్తుందన్నారు. ఒకపక్క రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూనే ఈ నెల 25న రాజ్యాంగ పరిరక్షణ దినం జరపడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించడమేనని విమర్శించారు. సిపిఎం, వామపక్షాలు, ప్రజాస్వామిక వాదులు పోరాట స్ఫూర్తితో మోడీ మతోన్మాద రాజకీయాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

కేన్సర్ అనుమానితుల్లో 8.55 శాతం మందికి రోగ నిర్ధారణ

- మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో కేన్సర్ వ్యాధి అనుమానితుల్లో 8.55 శాతం మందికి ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని, మరో 3.88 శాతం మంది కేన్సర్ తొలిదశల్లో ఉన్నారని వైద్యారోగ్యశాఖ మంత్రి వై సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గత నవంబరు నుంచి వైద్యారోగ్యశాఖ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కేన్సర్ సర్వేలో ఫలితాలపై సచివాలయంలో అంతర్జాతీయ కేన్సర్ నిపుణులు, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయులుతో మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్యారోగ్యశాఖ సిబ్బంది కేన్సర్ అనుమానితులుగా గుర్తించిన 1,367 మందికి రోగనిర్ధారణ పరీక్షలు చేయగా 170 మందికి (12.44 శాతం) వివిధ స్థాయిల్లో వ్యాధి సోకినట్లు వెల్లడైందన్నారు. వీరిలో 117 మందికి కేన్సర్ ప్రాణాంతక దశలో ఉండగా, మరో 53 మందికి తొలిదశల్లో ఉన్నట్లు తెలిపారు. కేన్సర్‌ను ముందుగానే గుర్తించి చికిత్స అందిస్తే ప్రాణాంతకమైన ఈ వ్యాధిని అరికట్టవచ్చన్న విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సలహాదారు దత్తాత్రేయులు సూచించారు. కొన్ని ప్రధాన ఆస్పత్రులను కేన్సర్ హబ్ ఆస్పత్రులుగా అభివృద్ధి చేయాలన్నారు. విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆస్పత్రి, టాటా ట్రస్ట్ ఆస్పత్రి, గుంటూరు, కర్నూలు, తిరుపతిలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులను కేన్సర్ చికిత్సకు ప్రధాన హబ్ ఆస్పత్రులుగా అభివృద్ధి చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు తెలిపారు.

ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో పనులకు విద్యార్థులు

- వైసిపి అధ్యక్షులు జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యాదీవెన కింద ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు చదువులు మానుకుని పనులకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిరుద్యోగ భృతి, వసతిదీవెన పథకాలపై ప్రభుత్వ స్పందన లేదని అన్నారు. రీయింబర్స్‌మెంట్, వసతిదీవెన కింద మొత్తంగా రూ.5,400 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. చేయాల్సింది చేయకుండా ఎగ్గొట్టినందుకు ప్రశ్నిస్తే నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదంతో అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వాలనుకోవడం విద్యార్థులు చేసిన తప్పా అని ప్రశ్నించారు. రోజురోజుకూ ప్రభుత్వ అబద్ధాలు, మోసాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఏడాది కాలంలో ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు.

369 కిలోల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో అక్రమంగా రవాణ అవుతున్న 369 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. స్మగ్లర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు వివరాలను డిఎస్‌పి శ్రీనివాసరావు మంగళవారం వెల్లడించారు. సిఐ కుమారస్వామి ఆధ్వర్యంలో నకపల్లి మండలం వేంపాడు టోల్ ప్లాజా వద్ద సోమవారం వాహనాలను తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో రెండు కార్లలో గంజాయిని గుర్తించారు. పట్టుకునేందుకు ప్రయత్నించగా స్మగ్లర్లు తమ కార్లను యూ టర్న్ తీసుకుని నక్కపల్లి వైపు వెళ్లారు. ఈ క్రమంలో వెదుళ్లపాలెం జంక్షన్ వద్ద నక్కపల్లి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు వైబోయిన శ్రీనివాసరావును ఢీకొట్టారు. వెంటనే కారు దిగి స్మగ్లర్ పరారయ్యాడు. మరో కారులో ఉన్న స్మగ్లర్ కూడా పరారయ్యేందుకు ప్రయత్నించగా అతడిని వెంబడించి పోలీసులు పట్టుకున్నారు. సుమారు 18 లక్షల విలువైన 369 కిలోల గంజాయిని, రెండు కార్లను స్వాధీనం చేసుకున్నామని, నిందితుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఎత్తువ జిల్లాకు చెందినవాడని, అతని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని డిఎస్‌పి వెల్లడించారు. రెండు కార్లను సీజ్ చేశామన్నారు. ప్రమాదంలో గాయపడ్డ శ్రీనివాసరావుకు స్థానిక ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం తునికి తరలించారు.

కలెక్టరేట్ ఎదుట పొగాకును రోడ్డుపై పోసి రాస్తారోకో చేస్తున్న రైతులు

పొగాకు రైతుల ఆగ్రహం

- నంద్యాల కలెక్టరేట్ వద్ద ధర్నా, రాస్తారోకో

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

పొగాకును కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నంద్యాల కలెక్టరేట్ ఎదుట పొగాకు రైతులు ఆందోళనకు దిగారు. రహదారిపై పొగాకును వేసి రాస్తారోకో చేపట్టారు. ఈ ఆందోళనతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. రాస్తారోకో విరమించాలని రైతు సంఘం నాయకులను, రైతులను పోలీసులు కోరారు. పొగాకు కొనుగోళ్లపై స్పష్టత ఇచ్చే వరకూ కదిలేది లేదని అక్కడే బైఠాయించారు. దీంతో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.రమేష్ కుమార్, ఎ.రాజశేఖర్‌తోపాటు జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, ఉపాధ్యక్షులు సుబ్బారాయుడు, కౌలురైతు సంఘం నాయకులు మార్క్‌లను, పలువురు రైతులను బలవంతంగా పోలీసులు పక్కకు లాగేశారు. దీంతో పోలీసులకు, రైతు సంఘం నాయకులు, రైతులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అధికారులు ఆందోళన వద్దకు వచ్చి హామీ ఇస్తే కానీ కదలబోమని తేల్చిచెప్పారు. పోలీసులు జాయింట్ కలెక్టర్ దగ్గరికి నాయకులను, రైతులను తీసుకెళ్తామని చెప్పడంతో రాస్తారోకోను విరమించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్‌ను ప్రతినిధి బృందం కలిసి పొగాకు రైతుల సమస్యలను వివరించింది. ఒప్పందం చేసుకున్న కంపెనీలు పొగాకును కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని, పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, జిల్లా కేంద్రంలో కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. పొగాకు రైతులను మోసం చేసిన కంపెనీలపై క్రిమినల్ కేసులు పెట్టాలని జెసికి విజ్ఞప్తి చేశారు. పొగాకు కంపెనీలను పిలిపించి మాట్లాడుతామని జెసి హామీ ఇచ్చారు.

రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో దోపిడీ

- ప్రయాణికుల నుంచి బంగారు నగలు అపహరణ

ప్రజాశక్తి-గుత్తి

అనంతపురం జిల్లా గుత్తి రైల్వే జంక్షన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో మంగళవారం తెల్లవారుజామున దోపిడీ జరిగింది. ప్రయాణికుల నుంచి బంగారు ఆభరణాలను దుండగులు దోచుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... గుత్తి రైల్వే జంక్షన్ సమీపంలోని కర్నూలు జిల్లా రామలింగాయపల్లి-పెండేకల్లు రైల్వే స్టేషన్ల మధ్య పుదుచ్చేరి- కాచిగూడకు వెళ్లే చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలులో మొదటి దోపిడీ జరిగింది. క్రాసింగ్ కోసం రామలింగాయపల్లి రైల్వే స్టేషన్‌లో సోమవారం రాత్రి 1.30 గంటల సమయంలో ఎగ్మోర్ ట్రైన్ ఆగగా ఎస్-1 కోచ్‌లోకి దుండగులు చొరబడ్డారు. గద్వాల జిల్లా ఇగ్వా మండలం భూమిపురం గ్రామానికి చెందిన దివ్యభారతి మెడలోని 3.5 తులాల బంగారు నగలను దుండగులు దోచుకున్నారు. దీనిపై బాధితురాలు డోన్ రైల్వే స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ముంబై నుంచి ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం చెన్నైకి బయలుదేరింది. అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని కోమలి రైల్వే స్టేషన్‌కు దగ్గర మంగళవారం తెల్లవారుజామున 4.15 నిమిషాల సమయంలో సిగ్నల్స్ లేకపోవడంతో మూడు నిమిషాల పాటు రైలు నిలిచిపోయింది. ఎస్-2 కోచ్‌లోకి ఐదు మంది దుండగులు చొరబడ్డారు. ప్రయాణికుల కేకలు పెట్టడంతో ఎస్-1 కోచ్‌లోకి వెళ్లారు. బెర్త్ నెంబర్-7లో ఉన్న గుత్తి ఆర్‌ఎస్‌కు చెందిన నాగలక్ష్మి అనే మహిళ నుంచి 2.7 తులాల బంగారు గొలుసును అపహరించుకుని వెళ్లారు. సిగ్నల్స్ సమస్యను గ్రహించిన డ్రైవర్లు అప్రమత్తమై రైలును స్టార్ట్ చేసి ముందుకు పోనిచ్చారు. ఇది గమనించిన దుండగులు రైలు దిగి పారిపోయారు. బాధితురాలు రేణిగుంట రైల్వేస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఒకే రోజు రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో దోపిడీ జరగడంతో రైల్వే ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించం

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. నెల్లూరులో విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ దొంగతనం చేసిందన్న అనుమానంతో బాలిక ఒంటిపై పినతల్లి వాతలు పెట్టిన కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కనుపర్తిపాడులో అఘాత్యానికి సంబంధించి బాలిక చూపిన తెగువ అభినందనీయమన్నారు. చిన్నప్పటి నుండే చిన్నపిల్లలకు బాడ్ టచ్, గుడ్ టచ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిందితులను శిక్షించే విషయంలో రాజకీయాలకతీతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి జిల్లాలో వన్ స్టాప్ సెంటర్లను ఏర్పాటు చేశామని, అక్కడ బాధితులకు అవసరమైన కౌన్సెలింగ్ కల్పిస్తుమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి పాల్గొన్నారు.

పిల్లలతో కలిసి బావిలో దూకిన మహిళ

- తల్లీ కొడుకు మృతి

ప్రజాశక్తి - పెందుర్తి (విశాఖపట్నం)

కుటుంబ కలహాల నేపథ్యంలో పిల్లలతో కలిసి మహిళ బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో తల్లి, కుమారుడు మృతి చెందారు. కుమార్తె ప్రాణాలతో బయటపడింది. ఈ ఘటన విశాఖ జిల్లా పెందుర్తి మండలం సత్తివానిపాలెంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన కథనం మేరకు.. సత్తివానిపాలెం గ్రామానికి చెందిన కొల్లి పవన్‌కుమార్ మద్యానికి బానిసై తరచూ తన భార్య గీత (29)ను వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో సోమవారం డబ్బుల విషయంలో భార్యభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన గీత సోమవారం అర్ధరాత్రి కుమార్తె యోక్షాశ్రీలత, కుమారుడు భువనేష్ మణికంఠ (6)తో కలిసి ఇంటికి సమీపంలోని బావిలో దూకేశారు. ఆ సమయంలో ఆమె అత్త కొల్లి అప్పలనరసమ్మ యూరినల్ నిమిత్తం బయటకు వచ్చి చూడగా పిల్లలు కనిపించలేదు. బావి నుంచి పాప యోక్షాశ్రీలత అరుపులు వినిపించాయి. వెంటనే ఆమె చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేయగా వారు పాపను బయటకు తీశారు. గీత, భువనేష్ మణికంఠ అప్పటికే మృతి చెందారు. మృతురాలి తల్లి ఉరుకుటి వెంకట లక్ష్మి పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో పవన్ కుమార్‌పై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకర్షణీయంగా మనీ మార్కెట్ ఫండ్స్ : టాటా ఎఎంసి

హైదరాబాద్ : వడ్డీ రేట్లు తగ్గుతున్న క్రమంలో, రాబడి, భద్రత, లిక్విడిటీని సమతుల్యం చేసుకోవాలనుకునే పెట్టుబడిదారులకు మనీ మార్కెట్ ఫండ్లు ఆకర్షణీయమైన ఎంపికగా మారుతున్నాయని టాటా అసెట్ మేనేజ్‌మెంట్, ఫిక్స్‌డ్ అసెట్ డిప్యూటీ హెడ్ అమిత్ సోమానీ పేర్కొన్నారు. పెట్టుబడిదారులు మనీ మార్కెట్ ఫండ్‌లలో రెపో కంటే అదనంగా 50-75 బేసిస్ పాయింట్లను సంపాదించవచ్చన్నారు. మనీ మార్కెట్ ఫండ్‌లు ట్రెజరీ బిల్లులు, వాణిజ్య పత్రాలు మరియు డిపాజిట్ సర్టిఫికెట్లు వంటి సాధనాలలో పెట్టుబడి పెడతాయి. ఇవి స్థిరత్వం, రాబడి మధ్య సమతుల్యతను అందిస్తాయన్నారు.

ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటనకు సవరణ

శ్రీ నన్నపునేని అంకప్ప చౌదరి, శ్రీ ఎన్. అన్నారావు, శ్రీమతి నన్నపనేని చిట్టెమ్మ & శ్రీమతి నన్నపునేని లీలా కమల కుమారి, బ్యాంక్రప్ట్స్ విషయంలో ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన.

బ్యాంక్రప్ట్స్ యొక్క ఆస్తుల అమ్మకం కొరకు పై శీర్షికన ఈ దినపత్రికలో 21.06.2025న ప్రచురించబడిన ప్రకటనను దయచేసి పరిశీలించి, దానిని **"https://baanknet.com"**. లేదా **"https://baanknet.com/** (బ్యాంక్‌నెట్ గతంలో ఎబ్‌క్రే గా పేరుగలది)గా పదములుగా చదువుకోగలరు. **"సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ https://bankeauctions.com"**.వద్ద "గా ఏదైతే కనిపించును. ప్రకటనలో ఇతర చార్జీలలో మార్పులేదు మరియు అన్ని ఇతర నియమాలు& షరతులలో మార్పులు లేవు.

మలిగి మధుసుధరన రెడ్డి,
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
రిజిస్టర్డు నం.IBBI/ IPA-001/IP-P00843/ 2017-2018/11427

తేది: 24.06.2025
ప్రదేశం: హైదరాబాద్

సముద్రాన్ని ఆక్రమించి..మా ఉపాధిని దెబ్బతీశారు

- బాపట్లలో మత్స్యకారుల ర్యాలీ

ప్రజాశక్తి-బాపట్ల

సముద్రాన్ని ఆక్రమించేసి.. తమ ఉపాధిని దెబ్బతీసే విధంగా ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ సముద్రంలో కలిసే ప్రాంతంలో మొగను ఆక్రమించేసిన స్థిరాస్తి వ్యాపారి బుర్ల వెంకట్రావుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాపట్ల కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు మత్స్యకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ ప్రధాన ద్వారం వరకు ర్యాలీ చేపట్టారు. కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, మత్స్యకారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ప్రజాసంఘాల నాయకులు, పలువురు మత్స్యకారులతో కలిసి జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిపారు.

కలెక్టరేట్ ఎదుట బ్యారిగేట్లతో మత్స్యకారులను అడ్డుకుంటున్న పోలీసులు

చర్చల అనంతరం ఆంధ్రప్రదేశ్ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... వేట నిషేధానికి ముందు ఎలాగైతే ఈపురుపాలెం స్ట్రైయిట్ కట్ మొగ ఉందో.. దానిని యథాతథంగా పునరుద్ధరించనున్నట్లు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. సిఆర్‌జెడ్ పరిధిలో బుర్ల వెంకటరావు రిసార్ట్స్‌ను పరిశీలించి, తొలగించే విధంగా చర్యలు చేపడతామని, బుర్ల వెంకటరావు, మామిడయ్యలు ఏదైతే భూమిని ఆక్రమించారో దానిపై ఆర్‌డిఒ, డిఎస్‌పి, సిఆర్‌జెడ్ కాలుష్య నియంత్రణ మండలి, ఇరిగేషన్, కొంతమంది మత్స్యకారులు, మరికొంతమంది అధికారులతో కమిటీ వేసి నివేదిక ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో జరిగిన చర్చల్లో సైకం రాజశేఖర్, ఎరిపిల్లి రమణ, చొక్కా రాంబాబు, సీలం రవి, బక్కా పరంజ్యోతి, వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పి. కొండయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాబురావు, టి.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

Central Institute of Petrochemicals Engineering & Technology
(Dept. of Chemicals & Petrochemicals,
Ministry of Chemicals & Fertilizers, Govt. of India)
Survey No.377, Surampally Cross Roads, Gannavaram (M),
Vijayawada-521212 - Andhra Pradesh. Email ID: vijayawada@cipet.gov.in
AICTE Approved
Excellent Placement Record

CIPET - Admission in Diploma Level Programmes for the academic year 2025-26

CIPET ADMISSIONS - 2025

Sl. No.	Name of Course	Course Duration	Entry Qualification
1	Diploma in Plastics Mould Technology (DPMT)	3 years	10th Std.
2	Diploma in Plastics Technology (DPT)	3 years	10th Std.
3	Post Graduate Diploma in Plastics Processing & Testing (PGD-PPT)	2 years	3 year Degree in Science

No Age Bar | Separate Hostel Accommodation for Boys & Girls

Eligible candidates can apply to **The Director & Head,** CIPET, Survey No.377, Surampally X Roads, Gannavaram (M), Vijayawada, Andhra Pradesh PIN 521212

Last date for admission: 10.07.2025

For More Details Please Contact: 94405 31978, 72290 04049, 9398050255
Director & Head: 99593 33414 www.cipet.gov.in Sd/Director & Head

ఇపిఎఫ్‌ఒ ఆటో సెటిల్‌మెంట్ పరిమితి భారీగా పెంపు

న్యూఢిల్లీ : ముందస్తు ఉపసంహరణలకు సంబంధించి ఆటో సెటిల్‌మెంట్ పరిధిని భారీగా పెంచుతూ ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్‌ఒ) నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రూ.1లక్షగా ఉన్న మొత్తాన్ని రూ.5 లక్షలకు పెంచినట్లు ప్రకటించింది. దీంతో అత్యవసర సమయాల్లో క్లెయిమ్స్ చేసుకునే ఖాతాదారులకు లబ్ధి చేకూరనుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో ఆటోసెటిల్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. పెళ్లి, ఉన్నత విద్య, ఇంటి కొనుగోలు చేయడం కోసం రూ.5 లక్షల వరకు ఆన్‌లైన్‌లో ఆటోమెటిక్‌గా క్లెయిమ్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. దీంతో క్లెయిమ్ సెటిల్‌మెంట్ సమయమూ 3-4 రోజులకు తగ్గనుందని ఆ వర్గాలు వెల్లడించాయి. ఇక ఇపిఎఫ్‌ఒ సభ్యులు తమ బ్యాలెన్స్ నుంచి వేగంగా, ముందస్తుగా అధిక మొత్తం నగదును ఉపసంహరించుకోవడానికి వీల కలుగనుంది.

రుణ డిమాండ్‌లో మందగింపు

- రిటైల్ క్రెడిట్‌లో 5 శాతం తగ్గుదల
- గృహ రుణాల్లో 7 శాతం పతనం

న్యూఢిల్లీ : రుణాలు జారీలో మందగింపు చోటు చేసుకుంది. ఈ ఏడాది మార్చితో ముగిసిన త్రైమాసికంలో రిటైల్ రుణాల జారీలో 5 శాతం తగ్గుదల చోటు చేసుకుందని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ముఖ్యంగా గృహ రుణాలు, క్రెడిట్ కార్డుల వ్యయాలు తగ్గాయని విశ్లేషించింది. మరోవైపు అన్‌సెక్యూర్డ్ రుణాల్లో మాత్రం 30 శాతం పెరుగుదల ఉండటం ఆందోళకరం. గడిచిన మార్చి త్రైమాసికంలో గృహ రుణాల్లో సంఖ్యా పరంగా 7 శాతం పతనం చోటు చేసుకోగా.. విలువ పరంగా 1 శాతం తగ్గుదల చోటు చేసుకుంది. ఆస్తుల రుణాల్లోను వరుసగా 1 శాతం, 15 శాతం చొప్పున మందగిస్తుంది. విలువ పరంగా క్రెడిట్ కార్డుల వ్యయాలు ఏకంగా 32 శాతం క్షీణించాయి. ద్విచక్ర వాహన రుణాలు సంఖ్యా పరంగా 1 శాతం తగ్గగా.. విలువ పరంగా 2 శాతం పెరిగాయి. మరోవైపు వ్యక్తిగత రుణాలు విలువ పరంగా 6 శాతం పెరిగాయి. వాహన రుణాలు 1 శాతం, కన్సూమర్ డ్యూరెబుల్స్ రుణాలు 6 శాతం చొప్పున పెరిగాయని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ వెల్లడించింది.

"ముఖ్యంగా యువ రుణ గ్రహీతలతో నెమ్మదిస్తున్న క్రెడిట్ డిమాండ్, వినియోగ రుణాల డిమాండ్‌పై ప్రతికూలను ప్రతిబింబిస్తుంది. ఇది సాధారణంగా యువ రుణగ్రహీతలకు ఉత్పత్తుల ఎంపిక. వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల కోసం రుణాల స్థిరీకరణ, ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్న ధోరణి అయినప్పటికీ, సానుకూలంగా ఉంది. బాధ్యతాయుతమైన రుణ పద్ధతుల ద్వారా మద్దతు ఇవ్వబడిన మెరుగైన తిరిగి చెల్లింపు ప్రవర్తనను ప్రతిబింబిస్తుంది." అని ట్రాన్స్‌యూనియన్ సిబిల్ సిఇఒ భవేష్ జైన్ తెలిపారు.

వెలువడినవి



భారతదేశంపై లెనిన్ ప్రభావం
- ఆనంద్ గుప్తా
రూ. 150/-



గ్రామీణ పేదలకు
సోషల్ డెమోక్రాట్ల లక్ష్యాల గురించి రైతాంగానికి వివరణ
- వి.ఐ.లెనిన్
రూ. 75/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

అమరావతి నగరంతోపాటు రీజియన్ మాస్టర్ ప్లాను

తొమ్మిది జోన్లుగా విభజన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అమరావతి రాజధాని నగరంతోపాటు రీజియన్‌కు మాస్టర్‌ప్లానును ప్రభుత్వం రూపొందించనునంది. ఇప్పటి వరకూ ఉన్న ప్లాను ఆమోదం కోసం కార్యాచరణ ప్రారంభించింది. త్వరలో దీనికి ఆమోదం లభించనుంది. రీజియన్ ప్లాను ఆమోదం కోసం సిఆర్‌డిఏ అభిప్రాయ సేకరణ చేపట్టింది. ఇప్పటి వరకూ అమరావతి నగర మాస్టర్‌ప్లానుకు మాత్రమే ఆమోదం లభించింది. రీజియన్ ప్లానుకు లేదు. 2016 సింగపూర్‌కు చెందిన సుర్బానా జురాంగ్ కన్సల్టెన్సీ అమరావతి మాస్టర్‌ప్లాను రూపొందించింది. నగరానికి ఒకటి, రీజియన్‌కు మరొక ప్లాను రూపకల్పన చేసింది. దీనిలో అమరావతిని నవనగరాలుగానూ, రీజియన్‌ను తొమ్మిది ప్రాంతాలుగానూ ప్రతిపాదించింది. దీనిలో సిటీ ప్లానును అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. రీజియన్ ప్లానుకు ఆమోదం తెలపలేదు. 2004లో విజిటిఎం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ రూపొందించిన జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్లనే ఇప్పటికీ అమలు చేస్తోంది. ప్రస్తుతం అమరావతి నగరానికి వీలుగా చుట్టుపక్కల అభివృద్ధి ప్లాన్లను రూపొందించాలి. ఔటర్‌రింగురోడ్డు, ఇన్నర్ రింగురోడ్డుతోపాటు వేర్వేరు ప్రాంతాల్లో అభివృద్ధి జోన్లు పెట్టాలని నిర్ణయించారు. వీటిల్లో గన్నవరంలో ఎకనామిక్ హబ్, తెనాలిని తెనాలిలో సాంస్కృతిక రాజధానిగా పేర్కొంటూ అక్కడే లైట్ ఇండస్ట్రియల్ సపోర్ట్ హబ్, సత్తెనపల్లిలో హెవీ ఇండస్ట్రీస్ హబ్, పాత అమరావతిని పర్యాటక హబ్‌గా ప్రతిపాదించారు.

అమరావతి నుండి రీజియన్ పరిధిలో ఉన్న తొమ్మిది ప్రాంతాలకు నేరుగా వెళ్లేలా మాస్టర్‌ప్లానులోరోడ్లు రూపకల్పన చేశారు. ఈ ప్లానుకు ఇప్పటి వరకూ ఆమోదం లభించలేదు. రీజియన్ మాస్టర్‌ప్లానుకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేయాల్సి ఉండటంతో దాన్ని ఆమోదించాల్సి ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో మాస్టర్‌ప్లాను ఆమోదించే అవకాశం ఉంది. దీనికి వీలుగా సిఆర్‌డిఏ అభిప్రాయ సేకరణ చేపట్టింది. అలాగే జోనల్ మాస్టర్‌ప్లాన్లలోనూ స్వల్ప మార్పులు చేయాల్సి ఉంది. గత మాస్టర్‌ప్లానుకు ఇప్పటికే 10 సంవత్సరాలు గడిచిపోవడం పెద్దఎత్తున నివాసాలు పెరడంతో గ్రీన్‌జోన్ చాలా వరకూ తగ్గిపోయింది. సింగపూర్ కంపెనీ ఇచ్చిన మాస్టర్‌ప్లానుకు ఆమోదం లభిస్తే సిఆర్‌డిఏ రీజియన్ ప్లాను అమల్లోకి వస్తుంది.

ముఖ్యంగా అమరావతి నగరాన్ని విస్తరించాల్సి ఉన్న నేపథ్యంలో రీజియన్ పరిధిలో ఉన్న పాత అమరావతి మండలాన్ని కూడా క్యాపిటల్ సిటీ పరిధిలోకి తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. రీజియన్ ప్లాను ఆమోదం సమయంలోనే దానికి వీలుగా మార్పులు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. అలాగే దొండపాడు వరకూ ఉన్న సీడ్ యాక్సెస్‌రోడ్డును పాత అమరావతి గుంటూరు రోడ్డులో కలిపేలా మార్పులు జరిపేందుకు వీలుగా చర్యలు తీసుకున్నారని సమాచారం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.MTMC-EGEN/57/2025 ది. 24-6-2025
నిట్ నెం.19/జే.టి.ఓ./2025-26

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో AP Innovation Society నిధుల క్రింద RATAN TATA INNOVATION HUB (RTIH) ఏర్పాటు చేయు నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన పనికి గాను e-procurement ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 01 నెం.లు **అంచనా వ్యయము : రూ.200.00 లక్షలు**

1. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.27-06-2025 ఉదయం గం.11.00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.04-07-2025 ఉదయం గం.11.00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది : ది.04-07-2025 మధ్యాహ్నం గం.02.00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.

సం/- కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

సంపాదకీయం

అఘాయిత్యాలు!

రాజ్యాంగంపై చేసిన ప్రమాణాన్ని తుంగలో తొక్కి మనువాదాన్ని భుజాన మోస్తున్న కమలం పార్టీ ఏలుబడిలో దళితులకు మిగిలింది అడుగడుగునా అవమానాలు, వేదనలే! బిజెపి డబుల్ ఇంజన్ సర్కారు ఉన్న రాష్ట్రాల్లో గూండాలు దారుణంగా పేట్రేగిపోతున్నారు. గత ఏడాది ఎన్నికల్లో బిజెపి తొలిసారిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒడిశాలో ఇటీవల అలాంటి ఘోరమే వెలుగుచూసింది. గంజాం జిల్లాలో ఆవు, రెండు దూడలను కొనుగోలు చేసి వాహనంలో వాటిని తీసుకెళ్తున్న ఇద్దరు దళితులను అడ్డగించి, వారి మొబైల్ ఫోన్లు, నగదు లాక్కుని, దాడి చేశారు. పశువులను విడిచిపెట్టడానికి రూ.30 వేలు ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు. వారు నిరాకరించడంతో కట్టేసి, అరగుండు కొట్టించి, దాదాపు రెండు కిలోమీటర్లు రోడ్డుపై మోకాళ్లపై నడిపించారు. బలవంతంగా గడ్డి తినిపించి, మురుగునీరు తాగించారు. కేసు నమోదు విషయంలోనూ పోలీసులు జాప్యం చేశారు. ఇలాంటి ఘటనలు ఇటీవల కాలంలో ఒడిశాలో పెచ్చుమీరుతున్నాయి. మేకలను అపహరించారనే పేరుతో జగత్‌సింగ్‌పూర్‌లో ఇద్దరు దళితులకు గుండు కొట్టించి, చెప్పుల దండవేసి ఊరేగించిన వీడియో ఈ ఏడాది జనవరిలో వెలుగుచూసింది. ఇక యోగి కొలువు దీరిన ఉత్తర ప్రదేశ్‌లోగాని, ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో గాని ఇలాంటి ఘటనలకు కొదవే లేదు. అత్యాచారాలు, హత్యలు, నోట్లో చెప్పులు కుక్కడాలు, వారిపై మూత్రం పోయడం, మూత్రం తాగించడం... ఇలాంటి ఎన్నో అమానుష ఘటనలు. గత ఏడాది యోగి ఆదిత్యనాధ్ పాలనలోని భరూచ్ జిల్లా తాజ్‌పూర్ తెడియాలో దళిత బాలురు దొంగతనం చేశారన్న అనుమానంతో తీవ్రంగా కొట్టడంతోపాటు గుండు గీయించి, ముఖానికి నల్లరంగు పూసి గ్రామంలో ఊరేగించారు. ఐదు కిలోల గోధుమలు అపహరించారని ఆరోపిస్తూ 12 నుంచి 14 ఏళ్ల వయసున్న ముగ్గురు బాలుర ముంజేతులపై దొంగ అని రాసి ఊరేగించారు. బహిరంగంగా కొట్టడం, ఆలయాల్లోకి రానివ్వకపోవడం, చేసిన పనికి జీతం అడిగితే దాడులకు దిగడం, దొంగతనం నేరం మోపడం, సామూహిక అత్యాచారాలకు పాల్పడటం, హత్యలు చేయడం... లాంటి అమానుషాలు దళితులపై రోజుకు 150కి పైగా జరుగుతున్నాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) గణాంకాలే చెబుతున్నాయి. ఎన్‌డిఎ పాలనలో 2018 నుంచి 2022 మధ్య దళితులపై లైంగిక దాడులు 35 శాతం పెరిగాయి. దళితులపై అఘాయిత్యాల కేసులు అధికంగా నమోదవుతున్నది ఉత్తర ప్రదేశ్‌లోనే. దోషులకు శిక్షలు పడటానికి బదులు సన్మానిస్తున్న ఘటనలే అధికంగా ఉంటుండటం... సంఘ్ మూకలకు ఊతమిస్తోంది.

సిజెఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బిఆర్ గవాయ్ తొలిసారి మహారాష్ట్రలో అడుగుపెడితే ప్రోటోకాల్ పాటించకుండా అక్కడి ప్రభుత్వం అవమానించింది. గత ఏడాది మహారాష్ట్ర ఎన్నికల ముందు రాజ్యాంగానికి, అంబేద్కర్‌కు మోకరిల్లుతున్న పోస్టర్లతో రాష్ట్రమంతా ప్రచారం చేసుకున్న దేవేంద్ర ఫడ్నవీస్ ఏలుబడిలోనే ఈ ఉదంతం జరగడం మనువాదుల చేతలను తెలిపేదే. ఏడాది పాలన సందర్భంగా మన రాష్ట్రంలో నిర్వహించిన సభకు స్థానిక సర్పంచ్‌ను వేదికపైకి పిలిచి.. ఆయన దళితుడని తెలియగానే ఆగిపోయిన బిజెపి ఎమ్మెల్యే తీరు ఈ కోవలోదే. పాలకులే కులవివక్షను ఇంత నిస్సిగ్గుగా పాటించడం రాజ్యాంగానికి వ్యతిరేకమే కాదు అనాగరికం కూడా. ఇటువంటి వారికి పదవుల్లో కొనసాగే హక్కే లేదు. ఎస్‌సి, ఎస్‌టి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి. ప్రశ్నిస్తానంటూ రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కల్యాణ్... ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉండి, ఇలాంటి ఉదంతాలపై స్పందించడం మాని సనాతన ధర్మం అంటూ మనువాదాన్ని ప్రచారం చేస్తుండటం మరో వైచిత్రి. దళితుల గౌరవాన్ని తుంగలో తొక్కే ప్రతి సంఘటనా రాజ్యాంగంపై దాడే. సమానత్వం, న్యాయం, మానవత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్ర. దళితులు, ఆదివాసులు, మైనారిటీలు, మహిళలు వంటి అణగారిన తరగతులకు సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రభుత్వాల విధి. కాని, పాలక పార్టీల నేతలు, అనుయాయులే దాష్టీకాలకు పాల్పడడం దారుణం. సామాజిక అణచివేతకు వ్యతిరేకంగా బాధితులు ఎదురుతిరగడం, పురోగామి శక్తులు వారికి తోడ్పాటునందించడం తప్ప వేరే మార్గం లేదు.

మంచి మాట



ఈ మట్టిలో పుట్టిన ప్రతి మనిషికీ ఆహార లభ్యత కనీస హక్కు
- నార్మన్ బోర్లాగ్,
ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త.

పెరుగుతున్న సైనిక వ్యయం

ఇప్పుడు నయా ఉదారవాద వ్యవస్థ సంక్షోభంలో పడింది. సామ్రాజ్యవాద పెత్తనమే సవాలును ఎదుర్కొంటోంది. ఈ సవాలును తట్టుకోవడానికి సామ్రాజ్యవాదం సైనిక వ్యయాన్ని భారీగా పెంచడానికి తయారైంది. దీని పర్యవసానంగా సంక్షేమ వ్యయం మరింత తగ్గిపోతుంది. ఇటీవల కాలంలో మనం చూడనంత దుర్మార్గంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాల కొల్లగొట్టే దారిదోపిడీ స్వభావం బైట పడుతోంది.అమెరికా, చైనా, రష్యా, జర్మనీల తర్వాత సైనిక వ్యయంలో ఐదవ అతి పెద్ద దేశంగా భారతదేశం ఉంది. 2024లో 8610 కోట్ల డాలర్ల సైనిక వ్యయాన్ని చేసింది (సుమారు రూ.7,40,000 కోట్లు). ఉపాధి హామీ వంటి పథకాలకు నిధులను నిరాకరిస్తూ సైనిక వ్యయాన్ని మరింతగా పెంచడానికి పూనుకోవడం దాని ఫాసిస్టు లక్షణాన్ని సూచిస్తోంది.



ప్రపంచం మొత్తంగానే ఇప్పుడు సైనిక వ్యయం జోరుగా పెరుగుతోంది. ఇందులో యూరప్‌లో పెరుగుదల అన్నింటికన్నా ఎక్కువగా ఉంది. ఏ యే ఖర్చులను సైనిక వ్యయంగా పరిగణిస్తారు అన్నదానికి రకరకాల ప్రాతిపదికలు ఉన్నాయి. అందుచేత మనం ఇక్కడ స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అంచనాలను మన విశ్లేషణకు ప్రాతిపదికగా తీసుకుంటున్నాం. ఆ సంస్థ నివేదికల ప్రకారం, గత పది సంవత్సరాలుగా వరుసగా వాస్తవ సైనిక వ్యయం ఏటికేడాదీ పెరుగుతూనే వస్తోంది. 2024లో ఆ ముందేడాది కన్నా ఏకంగా 9.4 శాతం వ్యయం పెరిగింది. ప్రచ్ఛన్న యుద్ధ కాలం ముగిసిన తర్వాత ఏ ఏడాదిలోనూ ఇంత ఎక్కువగా పెరిగినది లేదు. ఇదే అత్యధికం. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన సైనిక వ్యయం 2.718 లక్షల కోట్ల డాలర్లు (అంటే సుమారు రూ.2,33,74,800 కోట్లు).

ఇంత భారీగా ఖర్చు పెరగడానికి కారణాలు ఏమిటి? **మొదటిది:** అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయిన అనంతరం నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడింది. దానితోబాటు అమెరికా నేతృత్వం లోని సామ్రాజ్యవాద శిబిరం ఆధిపత్యాన్ని సవాలు చేసే శక్తులు పెరుగుతున్నాయి. **రెండవది:** ఈ సామ్రాజ్యవాద శిబిరపు ఆధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం అవసరమైన సైనిక వ్యయంలో ప్రధాన భాగాన్ని ఇన్నాళ్ళూ అమెరికా భరించింది. ఇక ఇప్పుడు ఆ మేరకు భరించడానికి అది సిద్ధంగా లేదు. తన యూరోపియన్ భాగస్వాములు (బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వగైరా దేశాలు) ఈ భారాన్ని ఎక్కువగా పంచుకోవాలని అమెరికా కోరుకుంటోంది. సామ్రాజ్యవాద శిబిరం దూకుడుగా సైనిక వ్యయాన్ని పెంచుకుంటూ పోవడం వలన ఆ సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని తట్టుకోడానికి, నిలవరించడానికి తక్కిన దేశాలు కూడా తమ తమ సైనిక వ్యయాలను పెంచుకోడం అనివార్యం అవుతోంది.

ప్రభాత్ పట్నాయక్

ఇక్కడ మరికొంత వివరణ అవసరం. 2008 సంక్షోభం తలెత్తక ముందు తమ తమ విదేశీ వ్యాపార చెల్లింపుల్లో పెద్దగా లోటు ఏర్పడని దేశాలు సంక్షోభం బద్దలయ్యాక దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. ఆ తర్వాత కోవిడ్ మహమ్మారి వ్యాపించడంతో ఆ దేశాల పరిస్థితి మరీ కనాకష్టంగా మారింది. వారి ఎగుమతుల మార్కెట్లు కుదించుకుపోయాయి. ప్రవాసులుగా ఉన్నవారు తమ తమ దేశాలకు ఆదాయాలను పంపడం తగ్గిపోయింది. తమను ఎప్పుడు స్వదేశాలకు తిప్పి పంపేస్తారో అన్న భయం వారిని ఆవహించడం దీనికి కారణం. వారి ద్వారా ఆ యా దేశాలకు వచ్చే విదేశీ మారక ద్రవ్యం కూడా తగ్గిపోయింది. ఇలా అన్ని దారులూ మూసుకు పోవడంతో అనేక దేశాలు రుణ సంక్షోభాల్లో చిక్కుకుపోయాయి. అమెరికా నాయకత్వంలో తమపై రుద్దిన నయా ఉదారవాద అంతర్జాతీయ వ్యవస్థ పట్ల రాను రాను ఆ దేశాల భ్రమలు తొలగిపోతున్నాయి. ఇదే సమయంలో చైనా చెప్పుకోదగ్గ రీతిలో అధిక వృద్ధి రేట్లను నమోదు చేస్తోంది. చైనాలో చౌకగా కార్మికశక్తి లభిస్తుందన్న కారణంగా మొదట్లో ఆ దేశానికి తమ పరిశ్రమలను తరలించినది సామ్రాజ్యవాద దేశాలే. ఆ అవకాశాన్ని చైనా బాగా అందిపుచ్చుకుంది. తన విదేశీ వ్యాపారంలో మిగులును బాగా పెంచుకోగలిగింది. ఇబ్బందుల్లో చిక్కుకున్న కొన్ని దేశాలకు కొంత మేరకు తోడ్పాటును అందించగలుగుతోంది. ఇది సామ్రాజ్యవాద పెత్తనానికి పెద్ద సవాలుగా మారింది. అందుకే చైనాకు వ్యతిరేకంగా సైనికపరంగా జోక్యం చేసుకోడానికి సామ్రాజ్యవాదం తన మిలిటరీ సామర్థ్యాన్ని పెంచుకోడానికి పూనుకుంది.

సంక్షోభం తలెత్తాక, అమెరికా తన సైనిక వ్యయంలో కొంత భాగాన్ని తక్కిన సామ్రాజ్యవాద మిత్రులపై మోపేందుకు ప్రయత్నిస్తోంది. తన ఆర్థిక వ్యవస్థపై పడుతున్న సంక్షోభ భారాలను ఏవిధంగా సుంకాల యుద్ధం ద్వారా ఇతర దేశాలపైకి నెట్టివేయడానికి పూనుకుంటోందో అదే విధంగా సైనిక వ్యయం విషయంలో కూడా చేస్తోంది. దీంతో సామ్రాజ్యవాద శిబిరం మొత్తంగానే సైనిక వ్యయం పెరుగుతోంది. గతంలో అమెరికా గొడుగు నీడన తమ సైనిక అవసరాలను తీర్చుకున్న యూరోపియన్ దేశాలు ఇప్పుడు స్వంతంగా భారీ సైనిక వ్యయాన్ని చేపట్టవలసివచ్చింది.

రష్యా నుండి దురాక్రమణ జరిగే ప్రమాదం పొంచి వుందన్న సాకును చూపించి ఈ యూరోపియన్ దేశాలు తమ సైనిక వ్యయం పెంపును సమర్థించుకోజూస్తున్నాయి. కాని ఈ సాకు చెల్లుబాటు కావడం లేదు. వాస్తవానికి రష్యాపైనే యూరోపియన్ దేశాలు దురాక్రమణకు తలపడ్డాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం అయిన సమయంలో మిఖాయిల్ గోర్బచేవ్‌కు క్లింటన్ ప్రభుత్వం హామీ స్పష్టంగా ఇచ్చింది. అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి సేనలు రష్యా వైపుగా విస్తరించబోవు అన్నదే ఆ హామీ. కాని దానికి విరుద్ధంగా నాటో సేనల మోహరింపు రష్యా సరిహద్దుల వరకూ జరిగింది. ఉక్రెయిన్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన విక్టర్ యానుకోవిచ్ ప్రభుత్వాన్ని కుట్రపూరితంగా కూలదోసింది సామ్రాజ్యవాద దేశాలే. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో నాజీలతో చేతులు కలిపిన ద్రోహి స్టెపాన్ బండేరా కు అనుచరులుగా వ్యవహరించిన వారిని ఉక్రెయిన్‌లో ప్రభుత్వంలో కూర్చోబెట్టిందీ సామ్రాజ్యవాద దేశాలే. ఆ తర్వాత ఉక్రెయిన్‌లో మైనారిటీలుగా ఉన్న రష్యన్ జాతి ప్రజలమీద ఆ ప్రభుత్వం దాడులకు తెగబడింది. నాటోలో సభ్యదేశంగా చేరడానికి దరఖాస్తు చేసింది. ఆ విధంగా రష్యా దేశమే దురాక్రమణ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వచ్చింది తప్ప తాను దురాక్రమణకు పూనుకున్నది లేదు.

2024 లో రష్యా మొత్తం సైనిక వ్యయం 149 బిలియన్ల డాలర్లు. అదే నాటోలో సభ్యదేశాలుగా ఉన్న యూరోపియన్ దేశాల సైనిక వ్యయం 454 బిలియన్ల డాలర్లు. అంటే రష్యా సైనిక వ్యయం కన్నా మూడు రెట్లు ఎక్కువ. నిజానికి రష్యా ప్రస్తుతం యుద్ధంలో నిమగ్నమైవుంది. యూరోపియన్ దేశాల పరిస్థితి అలా లేదు. కాని రష్యా నుండి ప్రమాదం పొంచి వుందంటూ చెప్పి రష్యా కన్నా మూడు రెట్లు ఎక్కువ సైనిక వ్యయాన్ని చేయడం పచ్చి మోసం. వాస్తవానికి తమ సామ్రాజ్యవాద పెత్తనాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలన్న కాంక్ష తోటే ఆ దేశాలు తమ సైనిక వ్యయాన్ని పెంచాయి.

ప్రత్యేకించి గతేడాది జర్మనీ తన సైనిక వ్యయాన్ని ఏకంగా 28 శాతం మేరకు పెంచింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ సైనిక బలాన్ని పెంచుకోడానికి వీలు లేకుండా పలు ఆంక్షలను విధించారు. ఆ పరిస్థితి ఇప్పుడ పూర్తిగా మారిపోయింది. 2024 నాటికి యూరప్ లోనే అత్యధిక సైనక వ్యయం చేసిన దేశంగా జర్మనీ నిలిచింది. అంతే కాక ప్రపంచం మొత్తం మీద అధిక సైనిక వ్యయాన్ని చేసిన దేశాల్లో నాల్గవదిగా జర్మనీ ఉంది. ఇది చాలా పెద్ద మార్పు. జర్మనీకి ఉన్న నాజీ గతం, యుద్ధాలకు కాలు దువ్వే లక్షణం మళ్ళీ తిరగబెట్టి ప్రపంచానికి రాచపుండుగా మారే ప్రమాదం కనిపిస్తోంది. దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉండబోతున్నాయి.

సామ్రాజ్యవాదం ఈ విధంగా తన సైనిక వ్యయాన్ని గతం కన్నా పెంచడం, భవిష్యత్తులో మరింతగా పెంచనున్నట్టు ప్రకటించడం చూస్తే అసలు ఈ అదనపు వ్యయాన్ని భరించడానికి నిధులు ఏ విధంగా సమీకరిస్తుంది అన్న ప్రశ్న తలెత్తుతుంది. తమ బడ్జెట్లలో ద్రవ్యలోటును కొంతవరకూ పెంచడం అనివార్యంగా జరుగుతుంది. దానితోబాటు ప్రజల సంక్షేమం కోసం చేసే ఖర్చులకు కోత పడడం తప్పదు. వారి దృష్టిలో ఆ కార్పొరేట్లే ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించగల శక్తులు కనుక ఆ కార్పొరేట్ల జోలికి ప్రభుత్వాలు పోవు.

తాజాగా ట్రంప్ ప్రతిపాదించిన బిల్లు ఇందుకు ఉదాహరణ. దానిని అతగాడు "పెద్ద, అందమైన బిల్లు" అని పొగిడాడు. అది అమెరికన్ కాంగ్రెస్ ఆమోదం పొందింది. ఇక సెనెట్ ఆమోదం పొందడమే తరువాయి. ఆ బిల్లు ప్రకారం రాబోయే పదేళ్ళలో కార్పొరేట్లకు 3.76 లక్షల కోట్ల డాలర్ల పన్ను రాయితీలు ఇవ్వనున్నారు. అదే కాలంలో సంక్షేమ పద్దుల్లో 1.3 లక్షల కోట్ల డాలర్ల మేరకు కోతలు పెట్టనున్నారు. వీటితోబాటు ప్రభుత్వ వ్యయం మొత్తం మీద మరో 2.5 లక్షల కోట్ల డాలర్ల మేరకు పెరగనుంది. పన్ను రాయితీల ప్రయోజనాలు సంపన్నులకు దక్కుతాయని, సంక్షేమంలో కోతల వల్ల పేదలే ఎక్కువగా దెబ్బ తింటారని వేరే చెప్పనక్కరలేదు. ఆర్థిక అసమానతలు కూడా తీవ్రంగా పెరుగుతాయి. ముఖ్యంగా వైద్య రంగంలో ప్రభుత్వ వ్యయం తగ్గి, . హెల్త్ ఇన్సూరెన్స్ చార్జీలు పెరగనున్నందువల్ల పేదలు మరింత దెబ్బ తింటారు.

ఈ బిల్లు అమెరికన్ కాంగ్రెస్ లో ఒకే ఒక్క ఓటు మెజారిటీతో నెగ్గింది. సెనేట్‌లో ఏం జరగబోతోందో స్పష్టంగా తెలియదు. ఐతే ఇటువంటి సందర్భాలలో అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఎలా పావుల్ని కదిపి పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకోగలుగుతుందో ఊహించవచ్చు. బ్రిటన్‌లో లిజ్ ట్రస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పెట్టుబడిదారులకు పన్ను రాయితీలు ఇవ్వడం కోసం బడ్జెట్ లో లోటును పెంచడానికి ప్రతిపాదించింది. లబ్ధి పొందబోయేది పెట్టుబడిదారులే అయినప్పటికీ, బడ్జెట్ లోటును ఆ విధంగా పెంచడానికి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సుతరామూ ఒప్పుకోలేదు. దాంతో బ్రిటిష్ పౌండు విలువ విదేశీ మారక మార్కెట్లో పడిపోయింది. ద్రవ్య పెట్టుబడి బ్రిటన్ నుంచి తరలిపోయింది. లిజ్ ట్రస్ వెంటనే రాజీనామా చేయవలసి వచ్చింది. బ్రిటన్ చరిత్రలోనే అత్యల్ప కాలం ప్రధానిగా ఉన్న వ్యక్తిగా ఆమె నిలిచింది. ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి గనుక ట్రంప్ బిల్లును ఆమోదించకపోతే, అందులో ప్రతిపాదించిన ద్రవ్య లోటును ఇంకా తగ్గించవలసి వస్తుంది. అప్పుడు సంక్షేమ పద్దుల్లో కోతలు ఇంకా పెరుగుతాయి.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో సంక్షేమ పద్దుల ఖర్చు పెంచవలసి వచ్చింది. సోషలిస్టు ప్రపంచం నుండి ఎదురైన సవాలును తట్టుకోడానికి ఈ సంపన్న పెట్టుబడిదారీ దేశాలు తమ పాత వలసలపై అధికారాన్ని వదులుకోవలసి వచ్చింది. దానితోబాటు తమ స్వంత దేశాల్లో దాదాపు పూర్తి స్థాయిలో ఉపాధి కల్పించవలసి వచ్చింది. కార్మికవర్గం పెట్టుబడిదారీ వర్గం నుండి సాధించుకున్న ఈ రాయితీలను ఆ విధంగా చూపకుండా, పెట్టుబడిదారీ వ్యవస్థ స్వభావమే ఏకంగా మారిపోయిందని, ఇప్పుడది సంక్షేమ రాజ్యం అయిపోయిందని, అందుచేత మళ్ళీ సోషలిజం వైపు పోవలసిన అవసరం లేదని ఉదారవాద ఆర్థికవేత్తలు ప్రచారం ఎత్తుకున్నారు.

1960, 1970 దశకాల్లో ద్రవ్యోల్బణం విజృంభించింది. ఆ తర్వాత చాలా దేశాల్లో నయా ఉదారవాద వ్యవస్థ తలెత్తింది. ఈ సంపన్న దేశాల్లో నిరుద్యోగం మళ్ళీ పెరగసాగింది. ఇప్పుడు నయా ఉదారవాద వ్యవస్థ సంక్షోభంలో పడింది. సామ్రాజ్యవాద పెత్తనమే సవాలును ఎదుర్కొంటోంది. ఈ సవాలును తట్టుకోడానికి సామ్రాజ్యవాదం సైనిక వ్యయాన్ని భారీగా పెంచడానికి తయారైంది. దీని పర్యవసానంగా సంక్షేమ వ్యయం మరింత తగ్గిపోతుంది. ఇటీవల కాలంలో మనం చూడనంత దుర్మార్గంగా సంపన్న పెట్టుబడిదారీ దేశాల కొల్లగొట్టే దారిదోపిడీ స్వభావం బైట పడుతోంది. ఈ స్వభావం తమ తమ స్వంత దేశాల్లోని ప్రజలను కూడా విడిచిపెట్టడం లేదు.

అమెరికా, చైనా, రష్యా, జర్మనీల తర్వాత సైనిక వ్యయంలో ఐదవ అతి పెద్ద దేశంగా భారతదేశం ఉంది. 2024లో 8610 కోట్ల డాలర్ల సైనిక వ్యయాన్ని చేసింది (సుమారు రూ.7,40,000 కోట్లు). ఉపాధి హామీ వంటి పథకాలకు నిధులను నిరాకరిస్తూ సైనిక వ్యయాన్ని మరింతగా పెంచడానికి పూనుకోవడం దాని ఫాసిస్టు లక్షణాన్ని సూచిస్తోంది. అమెరికా, ఇతర సంపన్న పెట్టుబడిదారీ దేశాలు ట్రంప్ నాయకత్వంలో ఏ విధంగా వ్యవహరిస్తున్నాయో, దానినే మోడీ ప్రభుత్వం అనుసరించడానికి పూనుకుంటోంది. మనం దీనికి వ్యతిరేకంగా పోరాడాలి.

(స్వేచ్ఛానుసరణ)

సందర్భం

ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో నేడు మతోన్మాద వ్యతిరేక పోరాటం

జూన్ 25 నాటికి సరిగ్గా 50 సంవత్సరాల క్రితం దేశంలో ఎమర్జన్సీ ప్రకటించబడింది. అర్ధరాత్రి దేశంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు లక్ష 13 వేల మందిని ప్రభుత్వం అరెస్టు చేసినట్లు పత్రికల్లో వార్తలొచ్చాయి. ఇందులో కార్మిక యూనియన్ల నాయకులు, విద్యార్థి నాయకులే ఎక్కువగా ఉన్నారు. మన రాష్ట్రంలో హైదరాబాద్‌లో హెచ్‌ఎంటి, ఇసిఐఎల్, ఐడిపిఎల్ పబ్లిక్ సెక్టార్లలో యూనియన్ల నాయకులు ఎక్కువగా అరెస్టు అయ్యారు. హైదరాబాద్‌లో పార్టీ నగర కార్యదర్శి ఎన్.వి.భాస్కరరావు అరెస్టయ్యారు. సికింద్రాబాద్ లోనే జయప్రకాశ్ అనే ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నాయకుడిని అరెస్టు చేసారు. డి.జి.నరసింహారావు, కృపేందర్ ఆనాడు హైదరాబాద్ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులుగా ఉన్నారు. బషీర్ అనే మరో ఓల్డ్ సిటీ నాయకుడు సిటీ అధ్యక్షుడిగా ఉన్నారు. విజయవాడ కేంద్రంలో మాకినేని బసవపున్నయ్య గారిని అరెస్టు చేసి రాజమండ్రి జైలులో నిర్బంధించారు. అలాగే అట్లూరి శ్రీమన్నారాయణ, కృష్ణా జిల్లా సిపిఎం కార్యదర్శిని అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు పంపారు. 25 రాత్రి ఇళ్ళల్లో లేనివారు మాత్రమే ఈ అరెస్టులకు దొరకలేదు.

పి. మధు

1974లో దేశవ్యాపితంగా కలకత్తా, బొంబాయి తదితర నగరాల్లో జరిగిన కార్మిక సమ్మెలు లాగే రైల్వే కార్మికుల సమ్మెను, తమ మనుగడకు ప్రమాదంగా ప్రభుత్వం భావించింది. హైదరాబాద్‌లో హెచ్‌ఎంటి, ఇసిఐఎల్, ఐడిపిఎల్ పబ్లిక్ సెక్టార్లలోని ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో అప్పుడే పెద్దపెద్ద పోరాటాలు జరిగాయి. హెచ్‌ఎంటి లో 8 మంది, ఐడిపిఎల్ లో 8 మంది, ఇసిఐఎల్‌లో ఏడుగురు ట్రేడ్ యూనియన్ నాయకులు అరెస్టయ్యారు. హెచ్‌ఎంటిలో సిపిఐ(ఎం) నాయకులు పూర్ణచంద్రరావు అరెస్టయ్యారు. బెంగాల్, కేరళ ఐక్య సంఘటన ప్రభుత్వాల ప్రభావంతో అప్పుడప్పుడే యువకుల్లో వామపక్ష భావాలు ఊపందుకుంటున్నాయి. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఎం.ఎ.గఫూర్ కర్నూల్‌లో అరెస్టయ్యారు. ఆంధ్ర యూనివర్శిటీలో విద్యార్థి నాయకుడు సి.హెచ్.నరసింగరావు, బి.వి.రమణారెడ్డి రూం మేట్లు. రమణారెడ్డి పోలీసులకు దొరికి జైలులో నిర్బంధించబడ్డాడు. నరసింగరావు మరికొందరు ఒక బృందంగా రహస్యంగా విద్యార్థుల్లో కార్యకలాపాలు సాగించారు. బి.వి.రాఘవులు యూనిర్సిటీలో రహస్య కార్యకలాపాల బృందంలో ఉన్నారు. సిపిఐ(ఎం) విశాఖ జిల్లా నాయకుడు గంగాధర రెడ్డిని అరెస్టు చేసి జైల్లో పెట్టారు. గుంతకల్‌లో రైల్వే లోకో రన్నింగ్ స్టాఫ్ యూనియన్ నాయకులు జి.జి.రావు (రైల్వే డ్రైవర్), గుంటూరులో ట్రేడ్ యూనియన్ నాయకులు కొండ్రగుంట వెంకటేశ్వర్లు, రాజమండ్రిలో బాలాజీదాస్‌తో సహా, కొంతమంది కార్మిక నాయకులు అరెస్టు అయ్యారు. నెల్లూరు జిల్లా బిట్రగుంట రైల్వే కార్మిక నాయకుడు సుందరమూర్తిని రైల్వే సమ్మెలో అరెస్టు చేశారు. అలాగే ఎమర్జెన్సీలోను అరెస్టు చేశారు. వి.ఉమామహేశ్వరరావు (విజయవాడ), వి.కృష్ణయ్య (కాకినాడ), రాజన్న (వరంగల్), డాక్టర్ కళాధర్ (గుంటూరు), ఎం. రామచంద్రరావు (ఖమ్మం) మరో 10, 15 మంది ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పోలీసుల కంట పడకుండా కార్యకలాపాలు సాగించారు. జై ఆంధ్రా ఉద్యమంలో ముందున్న కొంతమంది ఎబివిపి నాయకులు అరెస్టు అయ్యారు. అందులో వెంకయ్య నాయుడు ఒకరు. గౌతు లచ్చన్న, తెన్నేటి విశ్వనాథం, యలమంచిలి శివాజీ, జూపూడి యజ్ఞనారాయణలను ప్రభుత్వం అరెస్టు చేసింది. దేశంలో మొరార్జీ దేశాయ్, జయప్రకాశ్ నారాయణ లాంటి ప్రముఖుల్ని అరెస్టు చేసింది. నాడు రైల్వే కార్మికుల సమ్మెను బలపరిచినందున మధు దండావతేని అరెస్టు చేశారు. రైల్వే కార్మికుల సమ్మెలో కార్మికుల కుటుంబాలు ఉంటున్న రైల్వే క్వార్టర్లకు మంచినీరు, విద్యుత్తు లాంటి సదుపాయాలు సైతం తొలగించారు. 18 లక్షల మంది కార్మికుల మీద తీవ్ర నిర్బంధం సాగింది. ఈ సమ్మెలో నేను పోలీసుల కంట పడకుండా కార్మికుల సమ్మెకు సహాయం చేస్తూ నెల రోజులు పనిచేశాను. సిపిఐ నాయకులు ఈ సమ్మెను బలపర్చకపోగా, ప్రభుత్వాన్ని సమర్థించారు. అలాగే ఎమర్జెన్సీని వ్యతిరేకించనందున వారెవ్వరూ అరెస్టు కాలేదు. ప్రభుత్వ మిత్రులుగా ఉండిపోయారు.

1967 అసెంబ్లీ ఎన్నికల్లో 8 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోవడం, కేరళ, బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కమ్యూనిస్టులతో కూడిన ఐక్య సంఘటన ప్రభుత్వాలు ఏర్పడటం, దేశంలో కాంగ్రెస్ ఏకపక్ష పాలనకు గండిపడింది. భూములు, భూపంపకం, కార్మికుల హక్కులు, అలాగే రాష్ట్రాలు, రాష్ట్రాల హక్కులు ముందుకొచ్చాయి. బెంగాల్‌లో సిద్ధార్థ శంకరరాయ్ సెమీ ఫాసిస్ట్ టెర్రర్‌ను సిపిఐ(ఎం) ఎదిరించి పోరాడింది. ఇది పాలకవర్గ వ్యతిరేక శ్రేణుల్ని ఉత్సాహపరిచింది. ఈ సమయంలోనే తమిళనాడులో అన్నాదురై ఆధ్వర్యంలో డిఎంకె ప్రభుత్వం ఏర్పడింది. రాష్ట్రాల్లో ప్రాంతీయ అభిరుచులకనుగుణంగా పాలన లేకపోవడంతో అసంతృప్తి వెల్లువెత్తింది. దీనికి తోడు గుజరాత్, బీహార్ రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు ప్రజాస్వామిక హక్కులను ముందుకు తెచ్చాయి. బీహార్‌లో మరో తీరులో విద్యార్థి ఉద్యమం సంపూర్ణ విప్లవం నినాదాన్ని లేవనెత్తింది. అందులోని కొన్ని అంశాలు అంగీకారం కాకపోయినా, ఉపాధి, విద్యావకాశాలు ప్రధానంగా ముందుకొచ్చాయి. ఈ ఉద్యమానికి అదే పునాదిగా నిలిచింది.

రాష్ట్రంలో జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉండి ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. ఖమ్మంలో సిపిఐ(ఎం) నాయకులు డాక్టర్ వై.ఆర్.కె.ని అరెస్టు చేశారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో ఎమర్జెన్సీలో మార్కిస్టుల మీద పగబట్టి వ్యవహరించింది. డాక్టర్ వై.ఆర్.కె ని ఎమర్జెన్సీలో అందరినీ వదిలిన 6 నెలల తరువాతే విడిచిపెట్టింది. కేంద్ర మంత్రి కొత్త రఘురామయ్య ఆనాడు గుంటూరులో 'ఇందిరే కాంగ్రెస్, కాంగ్రెస్సే ఇందిర' అని భుజకీర్తులివ్వడంతో ఎమర్జెన్సీ పాలన ఆగలేదు. సంజయ్ గాంధీ యువజన కాంగ్రెస్ నాయకుడుగా దేశమంతా సభల్లో పాల్గొంటూ హెలికాప్టర్‌లో తిరుపతి, గూడూరు, గుంటూరు, కొత్తగూడెం సభలకు హాజరయ్యారు. ఈ తరుణంలో సంజయ్ గాంధీని ఆకాశానికి ఎత్తి పొగడ్తలతో రారాజు లాంటి తిరుగులేని నాయకుడని కొత్త రఘురామయ్య గుంటూరులో ప్రకటించారు. కుటుంబ నియంత్రణ భారీగా అమలు చేస్తున్న గొప్ప నాయకుడని, గుంటూరు సభకు ప్రజలు భారీగా వచ్చి జయప్రదం చేయాలని కోరారు. అధికార మదంతో విర్రవీగుతూ చేసిన కొత్త రఘురామయ్య ప్రకటన మీద ఎస్‌ఎఫ్‌ఐ ఒక కరపత్రాన్ని విడుదల చేసింది. దానికి హెడ్డింగు "రాజు వెడలె రవితేజము లలరగ". ఈ కరపత్రంలో ఆయన రారాజు గాదు, ఎమర్జెన్సీ శాశ్వతమూ కాదు అని పేర్కొంది. రాష్ట్రమంతా వీటి పంపకం జరిగింది. సికింద్రాబాద్‌లో పంపకం చేస్తుంటే పోలీసులు దాడి చేసి, చితక్కొట్టారు. అయినా ఆందోళన ఆగలేదు. కరపత్రం (ఎమర్జెన్సీని ఎదిరించి పోరాడిన తీరు) అనేక మంది యువతీయువకులను బాగా ఆకర్షించింది. ఎమర్జెన్సీ కాలంలో పార్టీ నా పనిని హైదరాబాదు సెంటర్‌కు మార్చింది. 14 మాసాల పాటు ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా పని నడిచింది. మదన్ ఆనాటి ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు.

దేశంలో 18 లక్షల మంది రైల్వే కార్మికులు నెలరోజులకు పైగా చేసిన సమ్మె రాష్ట్రంలో ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటానికి దోహదపడింది. అటు బెంగాల్, కేరళ రాష్ట్రాలతో పాటు నిర్బంధాన్ని సవాలు చేసి రాష్ట్రంలో పలువురు పోరాటంలో నిలబడ్డారు. ఆనాడు కార్మిక ఉద్యమాలు, కమ్యూనిస్టులు, నికరంగా నిలబడి ఎమర్జెన్సీని ఎదిరించి పోరాడిన తీరు యువతీ యువకులను బాగా ప్రభావితం చేసింది. ఎమర్జెన్సీ ఎత్తేయగానే విజయవాడలో యువజన కార్యకర్తల క్లాసు జరిగింది. సుందరయ్య, మోటూరు హనుమంతరావు గార్లు హాజరైన ఈ క్లాసుకు అనుకున్నదానికంటే ఎక్కువ మంది హాజరయ్యారు.

ఇప్పుడు ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటమంతా తమ ద్వారానే జరిగినట్టుగా బిజెపి ప్రకటిస్తోంది. ఎమర్జెన్సీ రాజ్యాంగంపై నల్లని మచ్చ అని నరేంద్ర మోడీ ప్రకటించాడు. రాజ్యాంగాన్ని పరిరక్షించడంలో తాము ముందున్నట్లుగా ప్రకటించారు. జాతీయోద్యమంలో ఏ రకమైన పాత్ర లేని ఆర్‌ఎస్‌ఎస్ మతోన్మాదులు చరిత్రను తిరగ రాసే ప్రయత్నాలను ఎలా చేశారో, అలాగే ఎమర్జెన్సీలో తమ పాత్రను తిరగరాయడానికి ప్రయత్నిస్తున్నారు. వాస్తవంగా నాడు కార్మికులు, విద్యార్థులు, వామపక్ష వాదులే ప్రధాన ప్రతిఘటనదారులు.

యాభయ్యేళ్ళ అనంతరం ఎమర్జెన్సీ చీకటి పాలన గుర్తు చేసుకుంటే, అంతకంటే మరింత ప్రమాదకరమైన పరిస్థితి నేడు కార్పొరేట్ మతోన్మాద నెక్సస్ పాలనలో ప్రజలు నిర్బంధాన్ని చవిచూడవల్సి వస్తోంది. ప్రొ॥ సాయిబాబా యు.ఎ.పి.ఎ. చట్టం కింద ఎలాంటి విచారణ లేకుండా పదేళ్ళ జైలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారు. బ్రిటీష్ పాలనలో రాజద్రోహ నేరం కింద మూడేళ్ళ కంటే ఎక్కువ కాలం విచారణ లేకుండా నిర్బంధించడానికి వీలు లేదు. కానీ నేడు బిజెపి పాలనలో పదేళ్ళు విచారణ లేకుండా నిర్బంధించే పరిస్థితి దాపురించింది. 370 అధికరణం రద్దు అయి జమ్ము కాశ్మీర్, లడక్ లాంటి ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం మృగ్యం అయ్యింది. మత విద్వేషాన్ని రెచ్చగొట్టి దేశ సమైక్యత మీద విశ్వాసాన్ని దెబ్బ తీస్తోంది. గో సంరక్షణ పేరుతో ఆర్‌ఎస్‌ఎస్ మూక దాడులు పేట్రేగి పోతున్నాయి. దేశంలో ఇదివరకు ఎన్నడూ లేని స్థాయిలో అస్తిత్వ రాజకీయాల ప్రాతిపదికన పరమత ద్వేషాన్ని రెచ్చగొట్టడం, సాటి పౌరుల్ని పరాయివారుగా పాలకులే చిత్రించడం సాగిపోతున్నది. ఉగ్రవాద చర్యలను అరికట్టే / శిక్షించే అంశాన్ని వదిలిపెట్టి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పరమత సహనం కోరే వారిని మన దేశం నుండి పాకిస్తాన్ పంపాలని చెప్పే స్థాయికి వచ్చింది ఈ విద్వేష ప్రచారం. ప్రజల చేత ఎన్నిక చేయబడిన రాష్ట్ర ప్రభుత్వాల బిల్లులను గవర్నర్ వ్యవస్థ నిరవధికంగా తొక్కిపెట్టడాన్ని సుప్రీంకోర్టు తీర్పులో ప్రశ్నించింది. ఇది రాష్ట్రాల హక్కులకు ఊరటనిచ్చింది. ప్రెసిడెన్సియల్ రిఫరెన్స్ పేరుతో సుప్రీంకోర్టు స్వతంత్రతను నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంట్‌కు వున్నా రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చకూడదని రాజ్యాంగం పేర్కొన్నది. దీన్ని సైతం సహించే స్థితిలో కేంద్రం లేదు. రైతుల ప్రయోజనాలను బలిపెట్టి కార్పొరేట్ లాభాలకు వీలుగా చట్టాలు రుద్దడానికి ప్రయత్నాలు చేసింది. 1926 బ్రిటీషు కాలంలో పోరాడి సాధించుకున్న సమ్మె హక్కు చట్టాన్ని లేబర్ కోడ్‌ల పేరుతో అత్యంత నిరంకుశంగా రద్దు చేసింది. సంఘం పెట్టుకోవడం, యజమానితో బేరసారాలు ఆడటం, ఆఖరికి సమ్మెకు సిద్ధం కావటం. అన్నింటినీ నేలరాసేస్తుంది ఈ ప్రభుత్వం. ఒక రోజు సమ్మె చేస్తే 8 రోజులు జీతం కోత విధిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే భారతదేశం అన్న భావననే విషపూరితం చేసి, హిందూత్వను చొప్పిస్తున్నది. దళితులు, గిరిజనులు మనువాద భావజాలం కింద నలిగిపోతున్నారు. నేడు మతోన్మాద బిజెపి దుష్ట పాలనను తిప్పికొట్టడమే 50 యేళ్ల ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం మనకిచ్చే స్ఫూర్తి.



/ వ్యాసకర్త సిపిఎం ఎ.పి పూర్వ కార్యదర్శి /

ఇండియన్ బ్యాంక్, రామవరప్పాడు బ్రాంచి
చిరునామా: 48-18-3/1/1A, నాగార్జున నగర్, రామవరప్పాడు, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. పిన్‌కోడ్-520008. ఫోన్: :0866-2974344

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ పార్టీలు జ్యూవెల్ / గోల్డ్ లోన్‌ను పొంది మరియు ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికీ నిర్ణీత సమయంలోగా విడిపించుకోవడంలో విఫలమయ్యారు. ఒకవేళ వీరు తాకట్టుపెట్టిన ఆభరణములు ది.09.07.2025 లోగా విడిపించుకోవడంలో విఫలమైతే, వారి యొక్క ఆభరణములను ది.10.07.2025, సాయంత్రం 4-00 గంటలకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.10,000/- ది.10.07.2025, మ॥ 2-00 గంటలలోపు చెల్లించవలెను.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	మంజూరైన అమౌంట్	లోన్ యొక్క తేది	లోన్ అకౌంట్ నెంబరు	గరిష్ట బరువు
కర్నాటి రమాదేవి, తండ్రి: కె.శివయ్య, 5-6/4-12, ఇ సేవ స్ట్రీట్, చిట్టి నగర్, కలరా హాస్పిటల్, విజయవాడ (అర్బన్), కృష్ణా జిల్లా, ఎ.పి.	రూ.2,19,000/-	07-12-2023	7668324776	63.50 గ్రా॥
	రూ.2,66,000/-	07-12-2023	7668237102	63.20 గ్రా॥
	రూ.7,00,000/-	11-10-2023	7626505058	173.00 గ్రా॥

ముఖ్య నియమ నిబంధనలు : 1) రిజిష్టర్డ్ నోటీసులకు పార్టీలు స్పందించలేదు లేదా బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి. 2) ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3) ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. 4) విజయవంతమైన పాటదారుడు వేలం ముగిసిన వెంటనే ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. 5) వేలం సమయంలో మాత్రమే ఆభరణాలు తనిఖీ కోసం అందుబాటులో ఉంటాయి. 6) ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు లేదా వాయిదావేయు అధికారము బ్యాంక్‌కు కలదు. 7) వేలములో పాల్గొనేముందు బిడ్డర్లు ఋజువులను సమర్పించవలసి ఉంటుంది. 8) ఆభరణాలు "ఎక్కడ ఎలా ఉంటే అలాగే" షరతుల ప్రకారం మరియు బిడ్డర్ యొక్క రిస్క్ మరియు బాధ్యతతోనే వేలంలో విక్రయించబడును. మరిన్ని వివరాల కోసం పై చిరునామాలో బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.

తేది: 24-06-2025, ప్రదేశం: విజయవాడ — సం/- శాఖాధికారి, ఇండియన్ బ్యాంక్

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సుల బిజినెస్ పార్కు, గణపత్రావ్ కదం మార్గ్, లోవర్ ప్యారెల్, ముంబై-400013 సిఐఎన్ నం.: U67190MH2008PLC187552, సంప్రదించాల్సిన నెం.(022)61827414, (002)61827375.

స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

ఏదైతే, దిగువసంతకందారు అయిన టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన …

… ఎక్స్‌టెంషన్ ఏరియా, తెనాలి గ్రామం, మింజువాలె డో.నం.31-1-4 (ప్లాన్ ప్రకారం సుల్తానాబాద్ వార్డు నం.1, డో.నం.13-1-4 వద్ద) వద్ద, డో.నం.162-2 లో శ్రీ.దొడ్డాక నాగ వీరేంద్ర పేరు మీద ఉన్న వైడ్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.505/2017 సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పరిధి 168.0 చ.గ.లు. లేదా 140.45 చ.మీ.లు. బయట మొత్తం పరిధి ఎ.లు. 0.77 సెంట్లు.తో అందులో నిర్మాణాలు. మరియు క్రింది విధమైన హద్దులు : సరిహద్దులు : తూర్పు : ఇతరులకు ఏలూరు రమాదేవి అమ్మినది 48.0 అ.లు., దక్షిణం: దాసరి కృష్ణారావు స్థలం 31.6 అ.లు., పడమర : గడ్డం చంద్రారావు స్థలం 48.0 అ.లు., ఉత్తరం : 21.0 అ.లు. ఉమ్మడి బజారు 31.6 అ.లు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి
తేది : 25.06.2025 — టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
Trust-Growth
H.O : విశాఖపట్నం, మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా. ఫోన్ : 08672-220154

స్వాధీనత ప్రకటన [Rule 8(1)] (స్థిరాస్తి కొరకు) APPENDIX IV

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లో రూల్ 3 తో కలిపి చదువవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన తేది.31.12.2024 నాటికి రూ.4,22,49,069/- (అక్షరాల నాలుగు కోట్ల ఇరవై రెండు లక్షల నలభై తొమ్మిది వేల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.01.01.2025 నుండి వడ్డీతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు : 1) శ్రీ జల్దు కల్యాణ రామ, తండ్రి : జె.అనంత రఘురామ ఆర్య @ రామారావు, …

… విస్తీర్ణం గల ఖాళీ స్థలము ఆస్థి యజమాని శ్రీ జల్దు కల్యాణ రామ, తండ్రి : జె.అనంత రఘురామ ఆర్య @ రామారావు గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : జల్దు రాజ విశాల సుబ్బారావు గారికి దాత గిఫ్టుగా ఇచ్చిన ఆస్థి, దక్షిణం : ఆర్.యస్.నెం.359 లోని ఇతరులు మెస్సర్స్ శ్రీనివాస ఎంటర్ ప్రైజెస్ వారి భూమి, పడమర : ఆర్.యస్.నెం.359 లోని భూమి, ఉత్తరం : మున్సిపల్ రోడ్డు (బైపాస్ రోడ్డు).

సం/- అధీకృత అధికారి
తేది : 19.06.2025 — ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
స్థలం : మచిలీపట్నం — మచిలీపట్నం బ్రాంచ్, కృష్ణా జిల్లా

Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎ.పి.-520001, Email: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
RULE 6 (2)/8 (6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002

ఋణగ్రహీత(లు) : 1) మెస్సర్స్ వైష్ణవి ట్రేడర్స్ తరఫున యజమానురాలు : శ్రీమతి అరిగ లీలా మాధవి, ప్లాట్ నెం.537 & ప్లాట్ నెం.538, ఇండస్ట్రీయల్ గ్రోత్ సెంటర్ ఎపిఐఐసి, గుండ్లపల్లి, మద్దిపాడు-523211, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, 2) శ్రీమతి అరిగ లీలా మాధవి, భర్త : అశోక్ రెడ్డి, ఫ్లాట్ నెం.1, 5వ అంతస్థు, వైశ్రాయ్ హైట్స్, తాడేపల్లి, గుంటూరు జిల్లా, ఎపి-522501, హామీదారు(లు) : 3) శ్రీమతి సుడిదెల విజయలక్ష్మి, భర్త : రామచంద్రారెడ్డి, మున్నంగి గ్రామము, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా, ఎపి.
విషయం: బ్యాంక్ వారికి శ్రీమతి సుడిదెల విజయలక్ష్మి ఋణపడిన బకాయి వసూలు చేసుకొను నిమిత్తమై సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఆస్తి విక్రయము గురించి.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), 4వ అంతస్థు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వారు సెక్యూరిటైజేషన్ …

తేది : 13-06-2025 — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ధర లేక.. కాయ కోయలేక..!

- తోటల్లోనే రాలి కుళ్లుతున్న మామిడి
- వ్యాపారుల సిండికేట్
- ప్రభుత్వం ఆదేశించినా ఫలితం శూన్యం
- ఫ్యాక్టరీల వద్ద రైతుల పడిగాపులు

ప్రజాశక్తి - రామచంద్రపురం (దామలచెరువు)

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి పంట అధిక దిగుబడి రావడం, మద్దతు ధరలు లేక, చెట్లు నుండి పక్వానికి వచ్చిన మామిడికాయలు కోయలేక.. కోసిన మామిడి పంటను కొనే వాళ్ళు లేక, చెట్లు నుండి కిందపడి మామిడి తోటలు మొత్తం కుళ్ళు వాసనతో నిండి పోతున్నాయి. ఈ ఏడాది తోతాపురి రకం మామిడి కాయలకు కిలోకు రూ.4 సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దాంతో కలిపి కిలో రూ.12 మద్దతు ధర రైతులకు అందాలని స్పష్టం చేసింది. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యాలు కిలో రూ.5కు మించి కొనడం లేదు. అధికారులు ఎంతగా ప్రయత్నించినా రైతులకు మద్దతు ధర ఇప్పించలేకపోతున్నారు. పొరుగున ఉన్న తమిళనాడులోని కష్ణగిరిలో కిలో రూ.4కే కాయలు లభిస్తున్నప్పుడు ఇక్కడ రూ.8 ఎందుకివ్వాలని ఫ్యాక్టరీలు ప్రశ్నిస్తున్నాయి. 'మా అవసరాన్ని బట్టి కాయలు కొంటాం. కచ్చితంగా ఈ ధరకే కొనాలంటే ఎలా?' అని అంటున్నాయి. చాలా ఫ్యాక్టరీలు కిలోకు రూ.5 మాత్రమే ఇస్తున్నాయి. కొన్ని ఫ్యాక్టరీలు రూ.నాలుగే ఇస్తున్నాయి. ర్యాంపులు, మండీల్లో కిలోకు రూ. మూడు ఇస్తూ.. అందులోనూ కమీషన్ లాగేస్తూ.. డబ్బులు మూడు నెలలు తర్వాత ఇస్తామని రైతులకు బాకీ పెడుతున్నారు. దీంతో రైతులు ర్యాంపులకు వెళ్లడం లేదు. ఫ్యాక్టరీల ఎదుట ట్రాక్టర్ల లోడ్లతో రైతులు బారులు తీరి కనిపిస్తున్నారు. ఫ్యాక్టరీలు కూడా రోజుకు వందకు మించి టోకెన్లు ఇవ్వడం లేదు. దీంతో కొంతమంది రైతులు మామిడి పంట ఆదాయాన్ని పూర్తిగా వదులుకున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2.80 లక్షల ఎకరాల్లో తోటలున్నాయి. వేలాదిమంది రైతులు మామిడి పంటపై ఆధారపడ్డారు. గతంలో పైసా పెట్టుబడి లేకుండా ఏడాదికి ఒకసారి లాభాలు ఆర్జించేవారు. ఐదేళ్లుగా సాగు నిర్వహణ భారం పెరిగింది. ఎకరా సాగుకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చువుతోంది. ప్రస్తుతం టన్ను రూ.2వేలకు అమ్మినా పెట్టుబడి రాని పరిస్థితి. మరోపక్క కూలీలు దొరకడంలేదు. పొరుగు మండలాల నుంచి రప్పిస్తున్నారు. ఏదో బాధపడి కోయించినా రవాణా తలనొప్పిగా తయారైంది. ట్రాక్టర్‌లో రెండున్నర టన్నుల కాయలు మాత్రమే తరలించే వీలుంది. రవాణా, కూలీలు, ఇతర ఖర్చులు కలిపి రూ.11వేలు ఖర్చులు అవుతున్నాయి. వ్యయ ప్రయాసలకోర్చి తరలించినా జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద రెండు, మూడు రోజులు నిరీక్షణ తప్పడంలేదు. దీనికితోడు ట్రాక్టర్‌కు రోజు వెయిటింగ్ ఛార్జీ రూ.2వేల నుంచి రూ.3వేలు ఇవ్వాల్సి వస్తోంది. ఈలోగా కాయ పక్వానికి వచ్చి ట్రాక్టరులోనే మాగిపోతున్న పరిస్థితి దాపురిస్తోంది.

తోతాపురి మామిడికాయలు అమ్ముకోవడానికి రైతులు అగచాట్లు పడుతున్నారు. గుజ్జు పరిశ్రమల యజమానులు, సప్లయర్లు, వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి మామిడి రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. రైతులు గుజ్జు పరిశ్రమల వద్ద టోకెన్ల కోసం బారులు తీరుతున్నారు. ర్యాంపుల వద్ద పరిమితంగా కొనుగోలు చేస్తుండడంతో అల్లాడుతున్నారు. మండీల్లో కొందరు టన్ను తోతాపురి రూ.2వేల నుంచి 2,500కు కొనుగోలు చేస్తున్నారు. కోతకూలి, రవాణా ఖర్చులు రాకున్నా రైతులు గత్యంతరం లేక అమ్మేస్తున్నారు. ప్రభుత్వ సబ్సిడీ టన్నుకు రూ.4వేలు వస్తుందనే ఆశతో గుజ్జు పరిశ్రమలకు సరఫరా చేయడానికి రైతులు మొగ్గుచూపుతున్నారు. అక్కడ వారం పది రోజుల వరకు టోకెన్లు ఇచ్చేశామని చెబుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. అన్ని రోజులు వేచి చూస్తే తోటల్లో కాయలు పనికిరావంటున్నారు. నాణ్యతగల నీలం కాయలు టన్ను రూ.15వేలకు వ్యాపారులు కొంటున్నారు. అందులో పడే చిన్నసైజు కాయలు టన్ను రూ.2 వేలకు అమ్ముడుపోతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానశాఖ అధికారులు రైతులను ఆదుకోవాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.

జిల్లాలో 1,901.875మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని గుజ్జు పరిశ్రమలు సేకరించినట్లు జిల్లా ఉద్యానశాఖాధికారి దశరధరామిరెడ్డి తెలిపారు. నవ క్వాలిటీ ఫుడ్స్(ఎర్రావారిపాళెం) వేచి ఉండాల్సిన సమయం 15 గంటలు, రాసా ఫుడ్స్ (బీఎన్‌కండ్రిగ) 24 గంటలు, లియాన్ ఫుడ్స్(పుత్తూరు) 10 గంటలు. టాసా ఫుడ్స(నారాయణవనం) 16 గంటలు, శ్రీవర్ష ఫుడ్స్(రేణిగుంట) 2 గంటలు, శ్రీదేవరాజు ఆగ్రో ఫుడ్స్(కేవీబీపురం) 18 గంటలు, క్యాప్రికాన్(సత్యవేడు) 18 గంటలు, సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ (పాకాల) 30 నుంచి 40 గంటలపాటు వాహనాలు వేచి ఉండాల్సి వస్తోందని రైతులు తెలుపుతున్నారు.

తోతాపురి టన్ను 2 వేలు.. అదీ అప్పుకు

తోతాపురి మామిడికాయలను టన్ను 2000 రూపా యలకి ఇస్తే కొనుక్కుంటాం ఆ డబ్బు కూడా 3 నెలలకు ఇస్తాం.. ఇష్టముంటే అన్లోడ్ చేయండి, లేకపోతే తీసుకెళ్లండి అని దామలచెరువు, చంద్రగిరి, మ్యాంగో మార్కెట్లో వ్యాపారస్తులు, ట్రేడర్స్, ర్యాంపుల యజమానులు అంటున్నారు.

- పి జయదేవ్, మామిడి రైతు, జంగాలపల్లి

మూడు రోజులు కాపు కాయాల్సి వస్తోంది

తోతాపురి మామిడికాయల లోడును ట్రాక్టర్ల ద్వారా ఫ్యాక్టరీలకు, మార్కెటుకు తీసుకొస్తే అన్లోడ్ చేసుకోవడానికి మూడు రోజులు నిరీక్షణ చేయాల్సి వస్తోంది. మాతోపాటు మామిడి రైతులు కూడా తిండి తిప్పలు లేకుండా పడికాపులు కాస్తున్నారు. ట్రాక్టర్ల యజమానులు ఒక్క బాడు గకు వచ్చి 3 రోజులు పాటు ఫ్యాక్టరీల వద్ద ఉండిపోతే నష్టపోతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- మునిరత్నం నాయుడు, డ్రైవర్ సిద్దయ్య

పెట్టుబడి రాక.. అప్పుల పాలవుతున్నాం

మామిడి పంట సాగుకు ఏడాదికి 25 వేల నుండి 30 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నాం. పంట దిగుబడి బాగా వచ్చింది. కానీ కనీస మద్దతు లేక... సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక వడ్డీ కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం మామిడి రైతులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోకపోతే.. ఆత్మహత్యలే శరణ్యం.

- నాగరాజు, మామిడి రైతు, గొల్లపల్లి

ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని. మామిడి రైతులను ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పించేలా.. ప్రత్యేక చర్యలు తీసుకొని ఆదుకోవాలి. గుజ్జు ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులు సిండికేట్ అయిన వారిపై పోలీస్ కేసులో నమోదు చేయాలి. ఫ్యాక్టరీలను సీజ్ చేయించాలి. అలా చేయకపోతే మామిడి రైతులు పూర్తిగా నష్టాల్లో కూరుకుపోతారు. ప్రభుత్వం ప్రతి ఫ్యాక్టరీ, మార్కెట్, ర్యాంపులు వద్ద ప్రత్యేక అధికారులను నియమించి, మద్దతు ధరకు కొనేటట్లు చూడాలి.

- చెన్నకేశవులనాయుడు, తూర్పుపల్లి

జీడి కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

ప్రజాశక్తి - మందస

మందస జీడి కార్మికుల ఛార్టర్ ఆఫ్ డిమాండ్లను నెరవేర్చకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు హెచ్చరించారు. ఛార్టర్ ఆఫ్ డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జీడి కార్మికులు మంగళవారం నిర్వహించిన ర్యాలీకి సంఘీభావం తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి అధ్యక్షతన నిర్వహించిన సభలో వారు మాట్లాడుతూ జీడి కార్మికులు అతి తక్కువ వేతనాలతో దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యాలు కార్మిక చట్టాలను తుంగలో తొక్కి తీవ్ర దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. 18 నెలలు గడిచినా యాజమాన్యాలు ఛార్టర్ ఆఫ్ డిమాండ్లను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నాయన్నారు. మరోవైపు యాజమాన్యాలు అక్రమంగా వేరే ప్రాంతాల్లో జీడి పిక్కల కాల్పులు జరిపించి చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 30 ఏళ్లుగా పనిచేస్తున్న కార్మికులకు పని ఇవ్వకుండా అక్రమ పద్ధతిలో వేరే ప్రాంతాలకు తరలించడం చట్ట వ్యతిరేకమని, దీనిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం అండతో యాజమాన్యాలు తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. జీడి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని, ఇతర కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలు ఉల్లంఘిస్తున్న యాజమాన్యాలపై కార్మికశాఖ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించకపోతే దశల వారీ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల మద్దతుతో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అంతర్రాష్ట్ర సరిహద్దులో ఎక్సైజ్ దాడులు

- 7,700 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం
- 1520 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి - పాతపట్నం

ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో నాటుసారా తయారీ, అమ్మకాలపై ఇరు రాష్ట్రాల ఎక్సైజ్‌శాఖ అధికారులు సంయుక్తంగా మంగళవారం దాడులు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు మండలాల పరిధిలో, ఒడిశా గ్రామాలైన శిరడా, గురిసింగిగూడ, కొత్తగూడ, దిద్దినగూడ, తమిలగూడ తదితర గ్రామాల్లో దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో సుమారు 7,700 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 1520 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేశారు. శ్రీకాకుళం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్.తిరుపతి నాయుడు, ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, గజపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్సైజ్ ప్రదీప్ కుమార్ సాహు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. నవోదయం 2.0లో భాగంగా పాతపట్నం మండలంలో సంపూర్ణంగా... కొత్తూరు, మెళియాపుట్టి మండలాల్లోని కొన్ని గ్రామాల్లో నాటుసారా తయారీని నిర్మూలించామని పాతపట్నం ఎక్సైజ్ స్టేషన్ మొబైల్ పార్టీ సిఐ కోట కృష్ణారావు తెలిపారు.

ఆగని గజ దాడులు

ప్రజాశక్తి- రొంపిచర్ల (చిత్తూరు)

పులిచెర్ల మండలం దేవళంపేట పంచాయతీపాలెం చుట్టుపక్కల గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున ఏనుగుల గుంపు రైతు గురుస్వామికి చెందిన మామిడి తోటలకి ప్రవేశించి మామిడి చెట్లను విరిచేసి, చుట్టూ కంచెలా ఏర్పాటు చేసిన రాతికూసాలను విరిచేశాయి. పక్కనే ఉన్నటువంటి అదే గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలను, మామిడి కొమ్మలను విరిచేసి అడవిలోకి వెళ్లిపోయాయి. పులిచెర్ల మండలంలో నిత్యం ఏనుగుల బెడదతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం తెలియడంతో పంట పొలాలను పరిశీలించారు.

(ఫైల్)

శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

కృష్ణ ఎగువ పరివాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయంలో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతూ 101.6785 టిఎంసిలు నమోదు కాగా పూర్తిస్థాయి 215.8070 టిఎంసిలు. మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ఎగువ జూరాల నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా 33,931 క్యూసెక్కులు, గేట్ల ద్వారా 27,419 క్యూసెక్కులతో కలిపి 61,350 క్యూసెక్కులు జలా శయానికి చేరుతున్నాయి. సుంకేసుల నుండి నీటి విడుదలను నిలిపివేశారు. అదే సమయానికి జలాశయ నీటి మట్టం 858.60 అడుగులు కాగా పూర్తిస్థాయి 885 అడుగులు. కుడి గట్టు జల విద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటలలో 109 క్యూసెక్కులతో 0.057 మిలియన్ యూనిట్ల నామ మాత్రపు విద్యుత్ ఉత్పత్తిని చేశారు. ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. అలాగే శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీటిని విడుదల చేయలేదు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate — A Government of India Undertaking
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
ఋణగ్రహీత: శ్రీ సనం కోటేశ్వరరావు, తండ్రి: రమణారావు, డి.నెం. 25 3 81, ఆడపవారి వీధి, ఆర్ అగ్రహారం, గుంటూరు - 522003.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.
కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ …

తేది: 21.06.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

…

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, డి.నెం. 362/బి, డోర్ నెం. 3-63 నందు సేల్ డీడ్ నెం. 3173/2011 తేదీ 26.09.2011 ప్రకారం 307 (193 + 113) చ॥గ॥ల స్థలంతో పాటు ఆర్‌సిసి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం.
టైటిల్ హోల్డర్ : శ్రీ యాతం వెంకట రెడ్డి.
తేది: 21.06.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ — MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం.301 నుండి 315, మూడవ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093

డిమాండ్ నోటీసు

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, మా రిజిష్టర్డు ఆఫీసు: 4/470ఏ (పాతది) డబ్ల్యు/368ఏ (కొత్తది), మణప్పురం హౌస్, వలపాడ్, త్రిస్సూర్, కేరళ-680567 కలిగియుండి మరియు ఇండియాలోని వివిధ ప్రదేశాలలో శాఖలు (ఇకపై "MAHOFIN" గా పేర్కొనబడును) అనేది కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదైన కంపెనీ మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్(ఇకపై చట్టంగా సూచిస్తారు)లోని సెక్షన్ 2 యొక్క ఉప-సెక్షన్ 1యొక్క క్లాజు (4) అర్థంలోపు ఫైనాన్సియల్ ఇన్‌స్టిట్యూషన్‌గా నోటిఫికేషన్ నెం.ఎస్.ఓ 3466 (ఇ), తేదీ.18 డిసెంబర్, 2015తో చదవగల భారత ప్రభుత్వం, ఆర్థిక సేవల విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, న్యూఢిల్లీ, నిర్మాణం మరియు /లేదా నివాసయూనిట్ల కొనుగోలు కోసం అడ్వాన్సింగ్ లోన్‌ల వ్యాపారాన్ని కొనసాగించడం మరియు దిగువ కాలమ్ నెం.2లో పేర్కొన్న విధంగా రుణగ్రహీత /సహ-రుణగ్రహీతలు పేర్కొన్న చార్ట్ MAHOFIN నుండి రుణం పొందింది మరియు అయితే SARFAESI, చట్టం కింద రుణదాత, మరియు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించడం ద్వారా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట) రూల్స్ 2002లోని రూల్ 2తో చదవగల, దిగువ పేర్కొన్న విధంగా రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలను నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు తదుపరి వడ్డీతో నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని …

తేది: 25-04-2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

సమ్మె నోటీసు ఇచ్చిన జెఎసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థలు, వర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, ఆప్కాస్, ఏజెన్సీల అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు జులై 9న సమ్మె నిర్వహిస్తున్నట్లు జెఎసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, టీచర్స్ అండ్ వర్కర్స్, ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ వెల్లడించింది. ఈ మేరకు సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పేషీలో జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, జెఎసి కో-ఛైర్మన్ బి కాంతారావు, జెఎసి కోశాధికారి డి దయామణి తదితరులు మంగళవారం నోటీసు అందజేశారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు వివిధ ప్రభుత్వ శాఖలు, ఆప్కాస్, నేషనల్ హెల్త్ మిషన్, ఎస్ఎస్ఎ, ఉపాధి హామీ, వెలుగు, 108, 104, తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్‌టిఆర్ వైద్య సేవ తదితర అన్ని పథకాల్లో, స్థానిక సంస్థలు, విద్యుత్, ఆర్‌టిసి తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో, యూనివర్సిటీ, కస్తూరిబా వంటి విద్యా సంస్థల్లో పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. వీరిలో ప్రభుత్వ శాఖల్లోని కాంట్రాక్టు ఉద్యోగులకు మినహా మిగిలిన 3 లక్షల మందికి మినిమం టైమ్ స్కేల్‌ను అమలు చేయడం లేదన్నారు.

చార్‌ధామ్ యాత్ర పేరిట మోసం

- యాత్రికులను ఢిల్లీలో దింపి పరారైన ట్రావెల్స్ సంస్థ
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

చార్‌ధామ్ యాత్ర పేరిట గుంటూరు జిల్లా తెనాలిలోని ఓ ట్రావెల్ సంస్థ పలువురు యాత్రికులను మోసం చేయడంతో బాధితులు టూటౌన్ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన గురుమూర్తి ఆధ్వర్యంలో అరుణాచలేశ్వర మణికంఠ టూర్స్ అండ్ ట్రావెల్స్ 15 రోజులపాటు చార్‌ధామ్ యాత్రకు శ్రీకారం చుట్టింది. గతనెల 15 నుంచి 29 వరకు షెడ్యూల్ ఖరారు చేసి 260 మంది నుంచి రూ.72.80 లక్షలు వసూలు చేసింది. దీనికి అదనంగా వివిధ ఖర్చుల రూపంలో మరో రూ.10 లక్షలు వసూలు చేసింది. ముందు నిర్ణయించిన ప్రకారం గతనెల 15 రాత్రి రైలులో ఢిల్లీ బయలుదేరి 17 ఉదయానికి అక్కడికి చేరుకున్నారు. అక్కడి నుంచి బస్సులలో హరిద్వార్, బద్రీనాథ్ వెళ్లేందుకు అంతా సిద్ధం కావాలని గురుమూర్తి చెప్పడంతో వారంతా సిద్ధమయ్యారు. అయితే గురుమూర్తి తిరిగి వారికి కనిపించకుండా మాయమయ్యాడు. సాయంత్రం వరకు వేచి చేసి మోసపోయామని యాత్రికులు గ్రహించారు. ఎలాగోలా తిప్పలుపడి తిరిగి గమ్యస్థానాలకు చేరుకున్నారు. ప్రయాణికుల్లో తెనాలి, కొల్లిపర, కొలకలూరు, పొన్నూరు, బాపట్ల, రాజమండ్రి, గుంటూరు ప్రాంతాలకు చెందినవారున్నారు. తమంతా గురుమూర్తి, సంబంధిత ట్రావెల్స్ చేతిలో మోసపోయామని, న్యాయం చేయాలని కోరుతూ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేపట్టారు.

16 మంది హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి (తిరుపతి జిల్లా) :

అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థత గురైన సంఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి బిసి బాలుర సంక్షేమ హాస్టల్లో చోటు చేసుకుంది. తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి స్వర్ణముఖి నది కరకట్ట వద్దనున్న బిసి బాలుర హాస్టల్లో 64 మంది విద్యార్థులు ఉన్నారు. వారికి మంగళవారం ఉదయం ఇడ్లీ, చట్నీ అందించారు. అవి తిన్న 16 మంది విద్యార్థులకు వాంతులు, కడుపు నొప్పి మొదలైంది. దీంతో వారిని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. నాలుగు రోజుల కిందట పులియబెట్టిన ఇడ్లీ పిండిని అల్పాహారానికి వినియోగించడంతో ఈ పరిస్థితి తలెత్తిందని విద్యార్థులు పేర్కొన్నారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులు

విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ మణితో వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. వైద్యం విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు.

వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి: ప్రజా, విద్యార్థి సంఘాలు

విద్యార్థుల అస్వస్థత కారణమైన బిసి హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను సిఐటియు, ఎఐవైఎఫ్, టిడిపి ఇతర నేతలు పరామర్శించారు.

ఎస్‌వియులో యుకె డిప్యూటీ హై కమిషనర్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని మంగళవారం యునైటెడ్ కింగ్‌డమ్ డిప్యూటీ హైకమిషనర్ విన్ ఓవెన్ సందర్శించారు. యుకె, ఆంధ్రప్రదేశ్ మధ్య బలమైన సంబంధా లను పెంపొందించడం ఈ పర్యటన లక్ష్యమని, ఇందులో భాగంగా విద్య, సాంకేతికత, ఆర్థిక అభివృద్ధి రంగాలను పరిశీలిస్తామని ఓవెన్ తెలిపారు. విద్యావృద్ధి ఆవిష్కరణలకు ప్రయోజనం చేకూర్చడానికి, కృత్రిమ మేధస్సు, జీవ శాస్త్రాలతో సహా వివిధ రంగాలలో యు.కె నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడంలో డిప్యూటీ హై కమిషనర్ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. భారతీయ సంస్థలు, పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలను నిర్మించడానికి యుకె ప్రభుత్వం అంకితభావంతో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ డైనమిక్ విద్యా దృశ్యాన్ని, అభివద్ధి చెందుతున్న ఐటి రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలను ఈ సందర్భంగా చర్చించారు.

ప్రముఖ శాస్త్రవేత్త ఎంఆర్ రాజు మృతి

- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ శాస్త్రవేత్త, కేన్సర్ ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ ముదుండి రామకృష్ణరాజు (ఎంఆర్.రాజు) తుది శ్వాస విడిచారు. వయోభారంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున పెదఅమిరంలోని స్వగృహంలో కన్నుమూశారు. ఆయన సతీమణి గతంలోనే మృతి చెందారు. ఎంఆర్.రాజుకు ఇద్దరు కుమారులు. రాజు భౌతికకాయాన్ని భీమవరంలో బలుసుమూడి శ్మశానవాటికకు తరలించి, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

ఎంఆర్.రాజు భౌతికకాయానికి డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు నివాళులర్పించారు. అలాగే జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి రాజు పార్థివదేహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. పాలకొల్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ త్సవటపల్లి సత్యనారాయణమూర్తి (బాబ్జీ), సర్వోదయ మండలి నాయకులు ఇందుకూరి ప్రసాద్‌రాజు, శశి స్కూల్ మురళి, రాయప్రోలు భగవాన్, పేరిచర్ల లక్ష్మణవర్మ, డిఎన్ఆర్ నాగరాజు, గోకరాజు పెదబాబు, చినబాబు, పద్మావతి వెంకటేశ్వర దేవస్థానం ఇఒ ముదునూరి సత్యనారాయణరాజు, దండు వెంకట కృష్ణంరాజు తదితరులు ఎంఆర్.రాజు భౌతికకాయానికి నివాళులర్పించి, కుమారులు రామకుమార్‌రాజు, రంగరాజు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎంఆర్ రాజు జీవిత నేపథ్యం

ఎంఆర్.రాజు పెదఅమిరంలో 1931లో జన్మించారు. 1961 నుండి అమెరికాలో ప్రసిద్ధి చెందిన లేబరేటరీల్లో న్యూక్లియర్ పార్టికిల్స్‌తో కేన్సరు చికిత్సపై పరిశోధన సాగించారు. 1961-63లో అమెరికాలోని మేసచూసెట్స్ జనరల్ హాస్పిటల్లో పని చేసే అవకాశం లభించింది. 1963-71 కాలంలో కాలిఫోర్నియా, బర్కిలీలో లారెన్స్ రేడియేషన్ లేబరేటరీలోనూ, 1971-1994లో లాస్ ఆలమోస్ నేషనల్ లేబరేటరీలోనూ పరిశోధనలు సాగించారు. ప్రొఫెషనల్ స్టాఫ్ కేవలం ఒకటి లేక రెండు శాతం మందికి మాత్రమే లభించే ప్రతిష్టాత్మకమైన లాస్ ఆలమోస్ ఫెలోగా డాక్టర్ రాజు గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రజల విద్య, ఆరోగ్య అభివృద్ధికి తోడ్పడేందుకు పెదఅమిరంలో మహాత్మాగాంధీ మెమోరియల్ మెడికల్ ట్రస్ట్ నెలకొల్పారు. దీనిలో పూర్తిస్థాయిలో సేవలందించేందుకు డాక్టర్ రాజు లాస్ ఆలమోస్ నేషనల్ లేబరేటరీ నుండి ఉద్యోగ విరమణ చేశారు. ఆయన పలు డాక్టరేట్లు, సత్కారాలు పొందారు. డాక్టర్ ఎంఆర్ రాజు సేవలు గుర్తించి అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం 2006లో పెదఅమిరం ఎంజిఎం ట్రస్ట్‌ను సందర్శించారు. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ చేతుల మీదుగా 2013లో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.

అడ్మిషన్లు ఫుల్

ప్రజాశక్తి- టెక్కలి (శ్రీకాకుళం)

టెక్కలి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బాలికల జూనియర్ కళాశాలకు డిమాండ్ పెరిగింది. గడచిన మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ప్లస్-2 కళాశాలలో ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు లేవని కళాశాల అధ్యాపకులు బోర్డు పెట్టి ప్రవేశాలకు రావద్దని కోరడం గమనార్హం. వాస్తవంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలపై విద్యార్థులు పెద్దగా ఆసక్తి చూపని దాఖలాలు ఉన్నాయి. కానీ ప్లస్-2 కళాశాలలో ప్రవేశానికి మాత్రం ఈ ఏడాది డిమాండ్ పెరిగింది. ఈ కళాశాల్లో ఎంపిసి, బైసిపి రెండు గ్రూపులు మాత్రమే ఉన్నాయి. ఒక్కొక్క గ్రూపుకి 44 సీట్లు చొప్పున్న కేటాయించారు. రెండు గ్రూపుల్లోనూ ప్రవేశాలు విద్యా సంవత్సరం ఆరంభంలోనే పూర్తికావడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

76-14-95/11, 1వ అంతస్తు, ఆర్.టి.సి వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం, గొల్లపూడి, విజయవాడ-520012.
Ph: 0866-2975223, 7625079223. Email: gollapudi@canfinhomes.com.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

[Under Provision to Rule 8(6) of Security Interest (Enforcement) Rules]

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తనఖా పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, గొల్లపూడి బ్రాంచి, విజయవాడ** యొక్క అధీకృత అధికారి భౌతికముగా స్వాధీనము చేసుకొని **ది.30-07-2025** తేదిన **"ఎక్కడ ఎలా ఉన్నదో, ఏది ఎలా ఉన్నదో మరియు ఏదైతే ఎలా ఉన్నదో అది అలానే"** ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారిచే **శ్రీ షైకు రామ్ ప్రసాద్ (ఋణగ్రహీత)**, తండ్రి: షైకు వెంకటేశ్వర రావు, **శ్రీమతి షైకు శిరీష (ఋణగ్రహీత)**, భర్త: షైకు రామ్ ప్రసాద్, ఇరువురి నివాసం: ఫ్లాట్ నెం. జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, యనమలకుదురు గ్రామం, కృష్ణాజిల్లా-520007, మరియు **శ్రీమతి షైకు నాగలక్ష్మి (హామీదారు)**, తండ్రి: షైకు వెంకటేశ్వర రావు, డోర్ నెం.22-158, డి.సి.ఎం చర్చి దగ్గర, యనమలకుదురు గ్రామం, కృష్ణాజిల్లా-520007. వార్లను **ది. 24-06-2025** నాటికి **రూ.25,39,523/-** (అక్షరాలా ఇరవై ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) వసూలు కొరకు, తదుపరి వడ్డీ మరియు ఇతర అన్ని ఛార్జీలతో సహా. **రిజర్వు ధర: రూ.22,00,000/-** (అక్షరాలా ఇరవై రెండు లక్షల రూపాయలు మాత్రమే) మరియు **ధరావత్తు సొమ్ము ధర: రూ.2,20,000/-** (అక్షరాలా రెండు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే) గా నిర్ణయించడమైనది.

స్థిరాస్తి వివరములు

1) కృష్ణాజిల్లా, విజయవాడ సబ్ డివిజన్, యనమలకుదురు గ్రామం, ఆర్.ఎస్.నెం.15/1లో "రేణుకా నిలయం" అనే పేరుతో ఉన్న అపార్ట్‌మెంట్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో 164-11 చదరపు గజాలు లేదా 137-217 చదరపు మీటర్ల విస్తీర్ణంలో గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కు **హద్దులు: తూర్పు:** పంచాయతీ బజార్, **దక్షిణం:** ఎం. మోహన రావు గారి ఆస్తి, **పడమర:** ఎం. చంద్రశేఖర రావు మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం:** ఆర్. సుబ్బారావు గారి ఆస్తి.
2) "రేణుకా నిలయం", గ్రౌండ్ ఫ్లోర్‌లో 19-85 చదరపు గజాలు లేదా 16.597 చదరపు మీటర్ల విస్తీర్ణంలో అవిభక్త, పేర్కొనబడని వాటా, ప్లింత్ ఏరియా 565 చదరపు అడుగులు, కామన్ ఏరియా 80 చదరపు అడుగులు, బాల్కనీ 57 చదరపు అడుగులు, మరియు పార్కింగ్ 30 చదరపు అడుగులు, అన్ని సౌకర్యాలు మరియు సులభ హక్కులతో గల ఫ్లాట్ నెం. జి.ఎఫ్-2కు **హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము. **తెలిసిన భారాలు: లేవు.**

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనలను అధికారిక వెబ్‌సైట్ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వద్ద లభించును. **(https:www.canfinhomes.com/searchAuction.aspx)** ను రిఫర్ చేయండి. ఈ-వేలంలో పాల్గొనడానికి లింకు కొరకు **www.bankeauctionwizard.com**

తేది: 24-06-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: గొల్లపూడి **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : ఋణగ్రహీత : 1) మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్, సర్వే నెం. 788/1, 817/1, 812-2, 816/1, జానపాడు (గ్రా), పిడుగురాళ్ళ (మం), గుంటూరు జిల్లా. ఎపి. **2) శ్రీ శొంఠినేని వెంకటేశ్వరరావు** (మేనేజింగ్ పార్టనర్) తండ్రి : పేరయ్య, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ గుంటూరు జిల్లా, ఎపి. **3) శ్రీ చింతలపూడి పూర్ణచంద్రరావు** (పార్టనర్), తండ్రి : పేరయ్య, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **4) శ్రీ శొంఠినేని నవీన్ చౌదరి,** (పార్టనర్), తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **5) శ్రీమతి శొంఠినేని లక్ష్మి,** (పార్టనర్), భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 7-213/ఎ, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. 6) శ్రీమతి గుడె రాజేశ్వరి (పార్టనర్), భర్త : సాంబశివరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా, ఎపి. **7) శ్రీమతి యార్లగడ్డ శ్రీదేవి** (పార్టనర్), భర్త : యార్లగడ్డ అనిల్ కుమార్, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా. ఎపి. **8) శ్రీమతి చింతలపూడి మంగమ్మ,** భర్త : పూర్ణచంద్రరావు, డి.నెం. 7-294, పిడుగురాళ్ళ, గుంటూరు జిల్లా. ఎపి.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి మెస్సర్స్ వంశధార రైస్ ఇండస్ట్రీస్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-09-2020** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 05-02-2021** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-09-2020** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు ఇక్కడ వివరించబడ్డాయి :

ఆస్తి 01 : పిడుగురాళ్ళ - 522413, జయలక్ష్మి థియేటర్ వెనుకవైపు, రెవిన్యూ వార్డు నెం. 7, ప్రజెంట్ అసిస్‌మెంట్ నెం. 1132001847, పాత అసిస్‌మెంట్ నెం. 3318, డి.నెం. 7-213/ఎ, డి.నెం. 416/ఎ వద్ద 275.30 చ॥గ॥ల విస్తీర్ణంలోని సెమీ అర్బన్ రెసిడెన్షియల్ భూమి & బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** వుధాత ఉమామహేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** ఎ. గురువులు & సిహెచ్ మల్లేశ్వరి గార్ల ఆస్తి, **పడమర :** వి వెంకట సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** బజారు. కోఆర్డినేట్స్ : 16.480751, 79.891842. డాక్యుమెంట్ నెం. 4536/1998, తేది : 07-11-1998, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ.

ఆస్తి 02 : సి. హెచ్. పూర్ణచంద్రరావు, సి. హెచ్. మంగమ్మ, వై. శ్రీదేవి, జి. రాజేశ్వరి గార్ల పేరిట గుంటూరు - 522413, పిడుగురాళ్ళ, గ్యాస్ ఆఫీస్ రోడ్డు, డి.నెం. 7-294 వద్ద 428.74 చ॥గ॥లు (రోడ్డు విస్తరణలో పోగా మిగిన వాస్తవ విస్తీర్ణం 375.41 చ॥గ॥లు మాత్రమే) విస్తీర్ణంలోని రెసిడెన్షియల్ ఇల్లు అందలి గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్. **హద్దులు : తూర్పు :** 7 లింకుల వెడల్పు బజారు, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** రావిపాటి వెంకటేశ్వర్లు గారి ఆస్తి, **ఉత్తరం :** పోట్ల పద్మావతి గారి ఆస్తి. కో-ఆర్డినేట్స్ : 16.480523, 79.893472, డాక్యుమెంట్ నెం. 1317/2007, తేది : 03-04-2007, పిడుగురాళ్ళ ఎస్ఆర్ఓ.

తేది : 18-06-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అబ్లిగెంట్ (లు) :1) మెస్సర్స్ వంశధార కాటన్ ఇండస్ట్రీస్, [illegible]

విషయం: [illegible]

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 02-03-2020 ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 10-06-2020 న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

[illegible]

షెడ్యూల్ ఆస్తి

[illegible]

తేది : 18-06-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్,
ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

[illegible]

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు తేది. 07-04-2021 ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని తేది. 11-03-2022 న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

[illegible]

షెడ్యూల్ ఆస్తి

[illegible]

తేది : 18-06-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్వల్పంగా మెరుగుపడిన అచ్యుతానందన్ ఆరోగ్యం

తిరువనంతపురం : కేరళ మాజీ ముఖ్యమంత్రి, సిపిఎం సీనియర్ నేత విఎస్ అచ్యుతానందన్ ఆరోగ్యం స్వల్పంగా మెరుగుపడిందని వైద్య వర్గాలు తెలిపాయి. గుండెపోటు రావడంతో తిరువనంతపురంలోని ఎస్‌యుటి ఆస్పత్రిలో ఆయనను చేర్చారు. కార్డియాలజిస్, న్యూరాలజిస్ట్, మూత్రపిండాల నిపుణులతో సహా పలువురు డాక్టర్ల బృందం ఆయనకు చికిత్సనందిస్తోందని, ప్రస్తుతం ఆయన కొద్దిగా కోలుకున్నారని తాజా మెడికల్ బులెటిన్ పేర్కొంది.

అంతకుముందు సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, పొలిట్‌బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవిందన్ మాస్టర్ ఆస్పత్రిలోని అచ్యుతానందన్‌ను పరామర్శించారు. ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్లతోనూ, అచ్యుతానందన్ కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు.

న్యాయాన్ని ఎగతాళి చేయడమే!

- బెయిల్ ఆర్డర్ ఉన్నా ఖైదీని విడుదల చేయకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- ఘజియాబాద్ జిల్లా జైలర్‌కు సమన్లు

న్యూఢిల్లీ : దాదాపు రెండు నెలల క్రితమే బెయిల్ మంజారు చేసినా ఘజియాబాద్ జిల్లా జైలు నుంచి ఇప్పటి వరకూ ఖైదీని విడుదల చేయకపోవడంపై సుప్రీంకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది న్యాయాన్ని ఎగతాళి చేయడమేనని విమర్శించింది. ఘజియాబాద్ జిల్లా జైలు సూపరింటెండెంట్ జైలర్ తమ ముందు వ్యక్తిగతంగా హాజరుకావాలని, ఉత్తరప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (జైళ్ల) తమ ముందు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా హాజరుకావాలని జస్టిస్ కెవి విశ్వనాథన్, ఎస్‌కె సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు తీర్పును తేలిగ్గా తీసుకోవద్దని ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఉత్తరప్రదేశ్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ చట్టం 2021 కింద నమోదైన కేసులో ఒక వ్యక్తికి ఏప్రిల్ 29న బెయిల్ మంజారు చేశారు. బెయిల్ ఉత్తర్వుల్లో సదరు వ్యక్తిపై నమోదు చేసిన అభియోగం నిబంధనలోని ఉప నిబంధనను ప్రస్తావించలేదు. ఈ కారణంతో జైలు అధికారులు అతన్ని విడుదల చేయడం లేదు. దీంతో బాధిత వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏప్రిల్ 29న ఇచ్చిన బెయిల్ ఉత్తర్వులను సవరించాలని, తాజా ఉత్తర్వుల్లో మత మార్పిడి నిషేధ చట్టం 2021లోని సెక్షన్ 5లోని క్లాజ్ (1)ను ప్రత్యేకంగా చేర్చాలని కోరారు. దీన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. బెయిల్ బాండ్ సమర్పించిన తరువాత తక్షణమే నిందితుడిని కస్టడీ నుంచి విడుదల చేయడానికి సూపరింటెండెంట్‌కు అధికారం ఇచ్చారని గుర్తు చేసింది. జైలర్‌కు సమన్లు జారీ చేసింది. పిటిషనర్ వెల్లడించినట్లుగా సబ్-క్లాజ్ జోడించకపోవడం వల్ల కాకుండా, ఇతర కారణాలు, వేరే కేసులో అరెస్టు కావడం వంటి అంశాలతో విడుదల చేయలేదని చర్యలు తీసుకుంటామని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఒకవేళ పిటిషనర్ వాదన నిజమని తేలితే అధికారులపై కోర్టు ధిక్కార చర్యలు ప్రారంభిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

ఫ్రెంచ్ పర్యాటకురాలిపై అత్యాచారం..!

ఉదయ్‌పూర్ : ఫ్రాన్స్ దేశానికి చెందిన పర్యాటకురాలికి సిటీ చూపిస్తానంటూ ఓ ఉద్యోగి హోటల్‌కు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన ఘటన మధ్యప్రదేశ్‌లోని ఉదయ్‌పూర్ సిటీలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉదయ్‌పూర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఫ్రాన్స్‌కు చెందిన యువతి ఓ ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ నిర్మిస్తున్న యాడ్ షూట్ కోసం భారత్‌కు వచ్చింది. ఏడాది వీసాపై గత నవంబర్ నుంచి ఆమె ఇక్కడ ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి భోజనం తర్వాత ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఉద్యోగి సిద్దార్థ్ ఉదయ్‌పూర్ సిటీ చూపిస్తానని చెప్పి యువతిని తన హోటల్ గదికి తీసుకెళ్లాడు. ఆమెపై అక్కడ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలికి వైద్య పరీక్షలు చేయించిన పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

9న సార్వత్రిక సమ్మెకు

వామపక్షాల మద్దతు

సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు

న్యూఢిల్లీ : జులై 9న సార్వత్రిక సమ్మెకు తమ పూర్తి మద్దతును ఐదు వామపక్షాలు తెలియజేశాయి. పది కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత స్థాయిలో రంగాలవారీగా స్వతంత్ర సమాఖ్యలు, సంస్థలతో కూడిన కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఈ సమ్మెకు పిలుపునిచ్చింది. ఆ సమ్మెకు మద్దతును తెలియజేస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్, ఆర్‌ఎస్‌పి, అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్‌ల నేతలు వరుసగా ఎంఎ బేబీ, డి.రాజా, దీపంకర్ భట్టాచార్య, మనోజ్ భట్టాచార్య, దేవరాజన్ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సంఘటితమయ్యే, సమిష్టి చర్యలు చేపట్టే హక్కుతో సహా కార్మికుల మౌలిక ప్రజాస్వామ్య హక్కులను తీవ్రంగా కుదించడానికి ఉద్దేశించిన కార్పొరేట్ ఎజెండాలో కీలక భాగమైన లేబర్ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా ఈ సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చారు.

మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం తన నయా ఉదారవాద ఎజెండాను దూకుడుగా అమలు చేయడానికి చూస్తోంది. అందులో లేబర్ కోడ్‌లు ప్రధానమైన భాగంగా వున్నాయి. కీలకమైన జాతీయ వనరులను ముఖ్యంగా రక్షణ, కమ్యూనికేషన్స్ వంటి వ్యూహాత్మక రంగాలను ప్రైవేటీకరించే దిశగా చాలా దూకుడుగా ప్రభుత్వం ముందుకెళుతోంది. ఈ కార్మిక వ్యతిరేక విధానాల పట్ల తలెత్తే వ్యతిరేకతను అణచివేయాలని చూస్తోంది. రైతాంగం, వ్యవసాయ కార్మికులు, విస్తృత స్థాయిలో ప్రజానీకం వ్యక్తం చేస్తున్న ఆందోళనలతో సహా కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లను జులై 9నాటి సార్వత్రిక సమ్మె పునరుద్ఘాటిస్తోంది. ఈ సార్వత్రిక సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు తమ మద్దతును ఇప్పటికే ప్రకటించాయి. ఆ రోజున పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చాయి. కార్మికులను విభజించేందుకు, విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా కార్మిక లోకం ఐక్యతను బలోపేతం చేయడానికి రైతాంగం సంఘీభావ చర్యలతో పాటూ ఈ సార్వత్రిక సమ్మె దోహదపడుతుంది. సార్వత్రిక సమ్మెకు మద్దతునివ్వాల్సిందిగా వామపక్షాలు ప్రజలకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేసేందుకు చురుకుగా ప్రచారం చేయాలని, పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాలని వామపక్షాలు తమ పార్టీల శాఖలన్నింటికీ పిలుపునిచ్చాయి.

విమానయాన వ్యవస్థలో లోపాలెన్నో : డిజిసిఎ

న్యూఢిల్లీ : ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం దేశ వ్యాప్తంగా ఆందోళన రేకెత్తించింది. దేశీయ విమానయాన రంగంలో సౌకర్యా లపై అనుమానాలు కలిగించింది. దీంతో అప్రమత్తమైన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) దేశంలోని ప్రధాన విమానాశ్రయాలను ఇటీవల పరిశీలించింది. ఈ క్రమంలోనే విమానయాన వ్యవస్థల్లో అనేక లోపాలను గుర్తించినట్లు తెలిపింది. విమానాలు, రన్‌వేల్లో లోపాలు వంటివీ ఇందులో ఉన్నాయని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. డిజిసిఎ జాయింట్ డైరెక్టర్ జనరల్ ఆధ్వర్యంలోని రెండు బృందాలు ఇటీవల ఢిల్లీ, ముంబయి సహా దేశంలోని వివిధ ప్రధాన విమానాశ్రయాల్లో సమగ్ర పరిశీలనలు నిర్వహించాయి. ఫ్లైట్ ఆపరేషన్స్, ర్యాంప్ సేఫ్టీ, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, కమ్యూనికేషన్, నేవిగేషన్ సిస్టమ్స్, ప్రీ-ఫ్లైట్ మెడికల్ ఎవాల్యూయేషన్స్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాయి. ఈ పరిశీలనలో భాగంగా ఒక ఎయిర్‌పోర్ట్‌లో అరిగిపోయిన టైర్ల కారణంగా ఓ దేశీయ విమానం నిలిచిపోయినట్లు అధికారులు గుర్తించారు. విమానాల్లో లోపాలు అనేకసార్లు పునరావృతమైన ఘటనలు వెలుగుచూశాయని డిజిసిఎ తెలిపింది. ఒక చోట సిమ్యులేటర్.. విమానం కాన్ఫిగరేషన్‌తో సరిపోలడం లేదని, సాఫ్ట్‌వేర్ ప్రస్తుత వెర్షన్‌కు అప్‌డేట్‌గా లేదని గుర్తించినట్లు వెల్లడించింది. పకడ్బందీ పర్యవేక్షణ, సమస్యల పరిష్కారంలో లోపాలను ఇవి సూచిస్తున్నాయని పేర్కొంది. లోపాలు వెలుగుచూసిన విమానయాన సంస్థలు, ఇతరవాటి వివరాలు డిజిసిఎ వెల్లడించలేదు. దిద్దుబాటు చర్యలు తీసుకునేలా సంబంధిత లోపాల గురించి సమాచారం అందించామని తెలిపింది.

రెండు వారాల్లో లొంగిపోవాల్సిందే

- భార్య హత్య కేసులో నిందితుడికి బెయిల్ నిరాకరించిన సుప్రీం

న్యూఢిల్లీ : భార్యను హత్య చేసిన బ్లాక్ క్యాట్ కమాండోకు ఉపశమనం కల్పించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా కోర్టు ఎదుట లొంగిపోవాలని ఆదేశించింది. పాక్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్‌లో తాను భాగమని కమాండో కోర్టుకు తెలిపారు. 'అయినప్పటికీ మీకు మినహాయింపు ఇవ్వలేము' అని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని ఉన్నత ఉగ్రవాద నిరోధక దళమైన నేషనల్ సెక్యూరిటీ గార్డ్ సభ్యులను బ్లాక్ క్యాట్ కమాండోగా వ్యవహరి స్తారు. పోలీసుల ఎదుట లొంగిపోకుండా మినహాయింపు ఇవ్వాలని కోరుతూ కమాండో దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌పై మంగళవారం ధర్మాసనం విచారణ చేపట్టింది. తాను ఆపరేషన్ సిందూర్‌లో భాగస్వామినని, బ్లాక్ క్యాట్ కమాండోనని నిందితుడు పేర్కొన్నారు. అది మీకు రక్షణ కల్పించదని, మీరు బ్లాక్ క్యాట్ కమాండో అయితే ఇంటిలో పాల్పడిన దారుణాల నుండి మినహాయింపు ఇవ్వలేమని జస్టిస్ ఉజ్వల్ భుయాన్ పేర్కొన్నారు. కమాండో తన భార్యను గొంతు కోసి హత్య చేసిన భయంకరమైన ప్రవర్తనను గుర్తించామని జస్టిస్ ఉజ్వల్ భుయాన్ పేర్కొన్నారు.

ఎన్నికలన్నీ చట్ట ప్రకారమే జరుగుతాయి

- రాహుల్‌గాంధీకి ఇసి లేఖ



న్యూఢిల్లీ : దేశంలో ఎన్నికలన్నీ పార్లమెంట్ ఆమోదించిన చట్టాలు, నియమాలకు లోబడే జరుగుతాయని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి ఇసి ఒక లేఖ రాసింది. ఎన్నికల ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీతో సహ వివిధ రాజకీయ పార్టీలు నియమించిన బూత్‌స్థాయి ఏజెంట్లతోపాటు వేలాది మంది సిబ్బంది పాల్గొంటారని ఈ లేఖలో ఇసి ప్రస్తావించింది. గతేడాది జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్, అక్రమాలు జరిగాయని రాహుల్‌గాంధీ ఈ నెల 12న ఒక ప్రముఖ దినపత్రికలో రాహుల్ గాంధీ రాసిన కథనానికి ప్రతిస్పందనగా ఇమెయిల్ ద్వారా ఇసి లేఖ పంపింది. మొత్తం ఎన్నికల ప్రక్రియ అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో వికేంద్రీకృత పద్ధతిలో నిర్వహించబడుతుందని లేఖలో ఇసి తెలిపింది. మహారాష్ట్ర ఎన్నికల్లో లక్షకుపైగా బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు), 288 మంది ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు (ఇఆర్‌ఓలు), 139 మంది జనరల్ అబ్జర్వర్లు, 41 మంది పోలీసు అబ్జర్వర్లు, 71 మంది వ్యయ పరిశీలకులు, కమిషన్ నియమించిన 288 మంది రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఓఎస్) పాల్గొన్నారని లేఖలో తెలిపింది. వివిధ జాతీయ, రాష్ట్ర పార్టీలు నియమించిన 1,08,026 మంది బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్‌ఎ) కూడా ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నారని, వీరిలో 28,421 మంది కాంగ్రెస్ పార్టీ వారు కూడా ఉన్నారని ఇసి తెలిపింది. 'అలాగే, మీకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే, మీరు మాకు లేఖ రాయవచ్చు. అన్ని సమస్యలపై చర్చించడానికి పరస్పర అనుకూలమైన తేదీ, సమయంలో మిమ్మల్ని వ్యక్తిగతంగా కూడా కలవడానికి కమిషన్ సిద్ధంగా ఉంది' అని లేఖలో ఇసి తెలిపింది.

బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

ఈ ఏడాది చివరిలో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్‌ఐఆర్) నిర్వహించడానికి ఎలక్షన్ కమిషన్ మంగళవారం మార్గదర్శకాలు జారీ చేసింది. బీహార్‌లో చివరిసారిగా 2003లో ఎస్‌ఐఆర్ నిర్వహించారు. ఎస్‌ఐఆర్ నిర్వహించే సమయంలో బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఓలు) ఓటర్ల ధ్రువీకరణ కోసం ఇంటింటి సర్వే నిర్వహిస్తారు. అర్హులైన పౌరులందరి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చడం, వారంతా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం, అనర్హులైన వ్యక్తలను ఓటర్ల జాబితాలో చేర్చకుండా చూడటం, ఓటర్ల జాబితాలో ఓటర్లను చేర్చడం లేదా తొలగించడం వంటి ప్రక్రియ లో పూర్తి పారదర్శకతను తీసుకురావడం ఎస్‌ఐఆర్ లక్ష్యమని ఇసి ఒక ప్రకటనలో తెలిపింది. వేగవంతమైన పట్టణీకరణ, తరచుగా వలసలు, యువజనులు ఓటు వేయడానికి అర్హులు కావడం, మరణాలను పేర్కొనకపోవడం, విదేశీ అక్రమ వలసదారుల పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చడం వంటి వివిధ కారణాలతో సక్రమైన ఓటర్ల జాబితాల తయారీకి ఎస్‌ఐఆర్ అవసరమని ఇసి తెలిపింది.

ఇళ్లు, భవనాల పునర్నిర్మాణం

- కతార్‌పై దాడిగా చూడొద్దు : ఇరాన్
- అస్థిరత కొనసాగుతోంది : మాక్రాన్

టెల్ అవీవ్, టెహరాన్ : ఇజ్రాయిల్ దాడుల వల్ల దెబ్బతిన్న ఇళ్లు, మౌలిక సదుపాయాలను పునర్నిర్మిస్తామని ఇరాన్ ప్రకటించింది. తమ దేశంలోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడి చేసిన నేపథ్యంలో ఖతార్ విదేశాంగ శాఖ, ఇరాన్ రాయబారి అలీ సలేహాబదీని పిలిపించి తన నిరసనను తెలియజేసింది. ఈ దాడి ద్వారా ఖతార్ సార్వభౌమాధికారాన్ని ఇరాన్ ఉల్లంఘించిందని విమర్శించింది. ఈ దాడి ద్వారా అంతర్జాతీయ చట్టాన్ని, ఐరాస నిబంధనావళిని కూడా ఉల్లంఘించిందని పేర్కొంది. అమెరికా వైమానిక స్థావరంపై జరిగిన దాడిని కతార్‌పై జరిపిన దాడిగా చూడవద్దని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చీ కోరారు. ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా దాడులు జరిపిందని, ఆత్మరక్షణ కోసమే తామూ దాడులు చేయాల్సి వచ్చిందని వివరించారు.

610మంది ఇరాన్ పౌరులు మృతి

ఈ నెల 13న ఇజ్రాయిల్‌తో యుద్ధం మొదలైనప్పటి నుండి 610 మంది సామాన్యులు చనిపోయారని, 4,700 మందికి పైగా గాయపడ్డారని ఇరాన్ ఆరోగ్య శాఖ ప్రతినిధి కెర్మన్‌పోర్ చెప్పారు. గడచిన 12 రోజులుగా ఆస్పత్రులలో భయానక వాతావరణం నెలకొందని, ఎక్కడ చూసినా హృదయవిదారక దృశ్యాలే కన్పిస్తున్నాయని తెలిపారు. ఇజ్రాయిల్ దాడుల్లో 13 మంది పిల్లలు ప్రాణాలు కోల్పోయారని, వారిలో రెండు నెలల చిన్నారి కూడా వున్నదని తెలిపారు. దాడులలో అనేక ఆస్పత్రులు, అంబులెన్సులు కూడా దెబ్బతిన్నాయని అన్నారు.

అస్థిరత కొనసాగుతోంది : మాక్రాన్

ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ట్రంప్ ప్రకటించినప్పటికీ అస్థిరత కొనసాగుతూనే ఉన్నదని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చెప్పారు.

దౌత్యానికి మళ్లండి : టర్కీ

కాల్పుల విరమణను గౌరవించాల్సిందిగా టర్కీ కూడా ఇరు పక్షాలను కోరింది. పూర్తి స్థాయిలో ఘర్షణలను విరమించి, కాల్పుల విరమణ అమలు చేయాలని టర్కీ అధ్యక్షుడు ఎర్డొగన్ విజ్ఞప్తి చేశారు. చర్చలు, దౌత్య పంథాను అనుసరించాలని, ఇందుకు అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని టర్కీ విదేశాంగ శాఖ కోరింది.

స్వదేశానికి చేరుకుంటున్న భారతీయులు ఆపరేషన్ సింధు హెల్ప్‌డెస్క్ మూసివేత

ఇరాన్‌లోని భారతీయులను స్వదేశానికి రప్పించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకూ 2,576మందికి పైగా భారతీయులు భారత్‌కు తిరిగి వచ్చారు. 292 మందితో కూడిన ప్రత్యేక విమానం ఇరాన్ నుండి మంగళవారం తెల్లవారుజామున 3.30 గంటలకు న్యూఢిల్లీ చేరుకుంది. ఇజ్రాయిల్ నుండి కూడా 366 మంది భారత్ చేరారు. ఇజ్రాయిల్ నుండి రోడ్డు మార్గంలో జోర్డాన్ చేరుకున్న 161 మందిని ఛార్టర్డ్ విమానంలో ఢిల్లీకి తీసుకొచ్చారు. మరో 165 మంది భారతీయులు కూడా అమ్మాన్ నుండి సి-17 సైనిక రవాణా విమానంలో న్యూఢిల్లీకి వచ్చారు. పశ్చిమాసియాకు బుధవారం నుండి విమాన సర్వీసులు పునరుద్ధరించాలని ఎయిర్ ఇండియా నిర్ణయించింది. కాల్పుల విరమణ ప్రకటన నేపథ్యంలో మసాద్‌లో ఏర్పాటు చేసిన ఆపరేషన్ సింధు హెల్ప్‌డెస్క్‌ను భారత్ మూసివేసింది.

సుస్థిర అభివృద్ధి ఎక్కడ?

(మొదటి పేజీ తరువాయి

రూపొందించిన సుస్థిరాభివృద్ధి సూచికలను (ఎస్‌డిజి) ఆయన పరిగణలోకి తీసుకోకుండా జిడిపి అంటూ పాత పాటే పాడుతున్నారన్నారు. భారాలు వేయడంలో గత ప్రభుత్వానికి, దీనికి తేడా లేదన్నారు.

ఎస్‌డిజి లక్ష్యాల సాధనలో వైఫల్యం

అభివృద్ధి అంటే జిడిపిలు కాదని, ఎస్‌డిజి(సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు)లని ఐక్యరాజ్యసమితి 17 అంశాలను ప్రస్తావించిందని, వాటికి సుదూరంలో ఉన్నా మని పేర్కొన్నారు. అభివృద్ధికి సుస్థిర అభివృద్ధికి చాలా తేడా ఉందని వివరించారు. ఎస్‌డిజిలో దేశం 109వ స్థానంలో ఉండగా రాష్ట్రం 10వ స్థానంలో ఉందన్నారు. అలాగే డీప్‌టెక్, క్వాంటమ్‌వ్యాలీ, ఎఐ అంటున్నారని, ఈ విషయంలోనూ చైనా, అమెరికాతోపాటు ప్రపంచంలో చాలా దేశాలను అందుకోలేనంత దూరంలో మనం ఉన్నామని చెప్పారు. గత 11 సంవత్సరాల్లో ప్రపంచంలో ఇండియా బ్రాండ్ ఉన్న ఒక్క ఉత్పత్తి లేదన్నారు. ఎంఓయుల ద్వారా రాష్ట్రానికి రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెబుతున్నా వాటి వల్ల వచ్చిన పరిశ్రమలు ఏమిటి, ఉపాధి ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. పైగా స్టీలు ప్లాంటులో ఐదువేలమందిని తొలగించారని, సచివాలయ సిబ్బందిని కుదించారని, విద్యావ్యవస్థను దెబ్బతీస్తున్నారని, ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను 40 వేల నుండి 16 వేలకు కుదించారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేస్తున్నారని విమర్శించారు.

కార్పొరేట్లకు ప్రేమ ఉంటే.. కార్మికుల వేతనాలు పెంచాలి

పి4 పేరుతో కార్పొరేట్లు పేదలను ఆదుకుంటారని చెబుతున్నారని, నిజంగా వారికి అంత ప్రేమ ఉంటే వారి కంపెనీలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల వేతనాలు పెంచేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వంపై ఒక్కపైసా భారం పడదన్నారు. ఇప్పటికీ అసంఘటిత రంగంలో ఉన్న 50 లక్షల మంది కార్మికుల వేతనాల్లో 3 సంవత్సరాలుగా పెరుగుదల లేదని అన్నారు. పొగాకు, మిర్చి, పత్తి, చెరకు, పాల ధరల్లో పెరుగుదల లేక రైతులు అల్లాడుతున్నారని, అదే సమయంలో మార్కెట్లో వాటి ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయని విమర్శించారు. షేర్ మార్కెట్లో ఐటిసి ధరలు పెరుగుతున్నా పొగాకుకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా దోచుకుంటున్నారని చెప్పారు. ప్రభుత్వం వారిని నియంత్రించలేకపోతోందని విమర్శించారు. ప్రభుత్వం కీలకమైన విశాఖ స్టీలు ప్లాంటు ప్రస్తావన చేయడం లేదని, రూ.11,440 కోట్లు ఇచ్చినా ఎక్కువభాగం తిరిగి వెనక్కి తీసుకుందని అందులో ప్లాంటు అభివృద్ధికి మిగిలిందేమీ లేదని అన్నారు. తల్లికి వందనంపై సిపిఎం కార్యకర్తలు సర్వే నిర్వహించగా కొంతమందికి రూ.9000, 10,000 చొప్పున పడ్డాయని అన్నారు. ముగ్గురు పిల్లలు ఉంటే ఇద్దరికి, కొన్నిచోట్ల ఒక పిల్లవాడు ఉన్న కుటుంబానికి నలుగురికి తల్లికి వందనం డబ్బులు పడ్డాయని, స్కీమ్, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్స్ సహా అనేకమందికి అర్హత ఉన్నా నిబంధనల పేరుతో అసలు వేయలేదని గుడ్ గవర్నెన్స్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదని, కార్పొరేట్ స్కూళ్లలో విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య బోధించాల్సి ఉన్నా నారాయణ, శ్రీచైతన్య వంటి బడా కార్పొరేట్ సంస్థలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు.

స్మార్ట్ మీటర్ల కేసు ఏం చేస్తున్నారు ?

స్మార్ట్ మీటర్లతో సామాన్యులకు లక్షల్లో బిల్లులు వస్తున్నాయని, ప్రతిపక్షంలో ఉండగా వాటిని పగలకొట్టాలని చెప్పడంతోపాటు ప్రస్తుత మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా కోర్టులో కేసులు వేశారని తెలిపారు. కేసు కొనసాగిస్తారా, వెనక్కు తీసుకుంటారా ప్రభుత్వ వైఖరి ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మంగళగిరిలో కొన్నిచోట్ల తప్ప ప్రభుత్వ స్థలాల్లో ఉన్నవారికి రాష్ట్రంలో ఎక్కడా పట్టాలు ఇవ్వడం లేదని, ఉన్న ఇళ్లను కూలగొడుతున్నారని విమర్శించారు.

వాగ్దానాల అమలుకు షెడ్యూలు ప్రకటించాలి

ఏడాది అవుతున్నా అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి, స్త్రీశక్తి నిధి ఇవ్వలేదని, ఉచిత బస్సు ఆగస్టు నుండి అని చెబుతున్నారని, ఏడాది తరువాతైనా కూటమి పాలకులు ఇచ్చిన వాగ్దానాల అమలుకు షెడ్యూలు ప్రకటించాలని డిమాండు చేశారు. ముఖ్యంగా ప్రజలు, మహిళలు, యువతకు భద్రత కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని యువతులపై అత్యాచారాలు, దళితులపై దాడులు పెరిగాయని విమర్శించారు. సంక్షేమ పథకాల అమలు సరిగా లేకపోవడం, భారాలు పెరుగుతుండటంతో ప్రజల్లో అసంతృప్తి ఉందని అన్నారు. చేనేత కార్మికులకు ఇస్తానన్న 200 ఉచిత విద్యుత్ అమలుకు నోచలేదని పేర్కొన్నారు. ప్రచారంతో గాల్లో ఎగరొద్దని, టిడిపి కార్యకర్తలను అడిగయినా పాలనా తీరును తెలుసుకోవాలని సూచించారు. ఉపాధి, విద్య, వైద్యం, వ్యవసాయం అభివృద్ధి చేయడం, పేదలకు భూములు పంచితే అభివృద్ధి జరుగుతుందని, కార్పొరేట్లకు భూములు కట్టబెట్టడం వల్ల కాదని అన్నారు.

తాటతీసి, నారతీస్తే శాంతి భద్రతలకు విఘాతం

సుపరిపాలన సభలో పవన్‌కళ్యాణ్ వాడిన భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగించేదిగా ఉందని, మార్చు కోకపోతే అరాచకం, అశాంతి పెరిగిపోతుందని శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమంలో రప్పారప్పా నరుకుతాం అనే బోర్డులు పెట్టారని, వాటిపై పెద్దఎత్తున విమర్శలు చేసిన అధికారపక్ష నాయకులు రాజకీయాల్లో సినిమా డైలాగుల వల్ల ఉన్మాదం వస్తుందని చెప్పారని గుర్తు చేశారు. సుపరిపాలన సభలో పవన్‌కల్యాణ్ తాటతీస్తాం, తొక్కి నారతీస్తాం అనే సినిమా డైలాగులు చెబుతున్నారని ఇదేనా శాంతి భద్రతలు కాపాడే తీరని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లకుండా అరాచకం, అశాంతివైపు తీసుకెళుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి, వైసిపి నాయకులు రెచ్చగొట్టే ప్రకటనలు మాని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. వైసిపి బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా వ్యవహరించాలని కోరారు.

భారత్‌లోనే బ్లాక్ బాక్స్ !

- ఎఎఐబి దర్యాప్తు సాగుతోంది : మంత్రి రామ్మోహన్ నాయుడు

పూనే : ఈ నెల ఆరంభంలో అహ్మదాబాద్‌లో సంభవించిన విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్ భారత్‌లోనే వుందని, దాన్ని విచారణ నిమిత్తం విదేశాలకు పంపలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) ప్రస్తుతం దాన్ని పరిశీలిస్తోందని చెప్పారు. చివరి నిముషంలో విమానంలో ఏం జరిగిందో తెలియజేసే సమాచారం నమోదయ్యే ఆ బ్లాక్ బాక్స్ ఇటువంటి ప్రమాదాల సమయంలో దర్యాప్తుకు దోహదపడుతుంది. ఈ దుర్ఘటనపై విచారణ కోసం బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారని వస్తున్న వదంతులను మంత్రి తోసిపుచ్చారు. బ్లాక్ బాక్స్ దేశంలోనే వుందని స్పష్టం చేశారు. దాన్నుండి డేటా ఎప్పుడు బయటకు వస్తుందని ప్రశ్నించగా, అది చాలా సాంకేతికతతో కూడిన అంశమని వ్యాఖ్యానించారు. ఎఎఐబి దానిపై దర్యాప్తు చేస్తోంది కదా, ముందు ఆ ప్రక్రియను కొనసాగనివ్వండి అని ఆయన చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ, ఫిక్కితో కలిసి నిర్వహిస్తున్న హెలికాప్టర్లు, చిన్న విమానాల సదస్సుకు మంగళవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడారు.

ప్రియుడితో కలిసి తల్లి హత్య ఓ బాలిక ఘాతుకం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రియుడితో కలిసి తల్లిని హతమార్చిన దారుణ ఘటనపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పరిధిలోని ఇనుగుర్తి గ్రామానికి చెందిన అంజలి తన ఇద్దరు కుమార్తెలతో కలిసి జీడిమెట్లలో నివాసం ఉంటోంది. పెద్ద కుమార్తె (16) పదో తరగతి చదువుతున్నారు. బాలికకు నల్లగొండ జిల్లాకు చెందిన పగిల్ల శివతో ఎనిమిది నెలల కిందట ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసింది. విషయం అంజలికి తెలియడంతో చదువుకోవాల్సిన వయసులో ప్రేమ ఏంటని ఇద్దరినీ మందలించింది. ఈ క్రమంలో ఈనెల 19న ఇంట్లో నుంచి బాలిక తన ప్రియుడితో వెళ్లిపోయింది. దాంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాలికను ప్రియుడు అప్పగించాడు. తమ ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లిని ఎలాగైనా అంతమొందించాలని కూతురు, ఆమె ప్రియుడు కలిసి పథకం వేశారు. ఈ నెల 23న ప్రియుడు అతని తమ్ముడు యశ్వంత్‌తో కలిసి బాలిక ఇంటికి వచ్చారు. అంజలి పూజ చేస్తుండగా వెనుక నుంచి శివ ఆమె మెడకు చున్ని బిగించడంతో తీవ్ర పెనుగులాట జరిగింది. ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో చనిపోయిందనుకుని శివ, అతని తమ్ముడు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత మళ్లీ శివను పిలిపించి అంజలి తలపై సుత్తితో కొట్టి, గొంతు నులిమి హత్య చేశారు. "మా అక్కే మా అమ్మను చంపింది" అని అంజలి చిన్న కూతురు మీడియా ఎదుట చెప్పారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్‌జెడి జాతీయ అధ్యక్షులుగా లాలూ ప్రసాద్ యాదవ్

పాట్నా : బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్‌జెడి పార్టీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవికి వరుసగా 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం ప్రాధాన్యత సంతరించుకుంది.

హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థుల ప్రవేశాలకు మార్గం సుగమం

- ట్రంప్ ఆదేశాలను పక్కనపెట్టిన న్యాయమూర్తి
- హార్వర్డ్‌తో చర్చిస్తున్నామన్న ట్రంప్

బోస్టన్ : హార్వర్డ్ యునివర్శిటీలోకి విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై విధించిన నిషేధాన్ని ఫెడరల్ న్యాయమూర్తి నిలిపివేశారు. ఈమేరకు సోమవారం నాడు బోస్టన్ ఫెడరల్ కోర్ట్ న్యాయమూర్తి అల్లిసన్ బరోస్ ఆదేశాలు జారీచేశారు. ఈ కేసుపై తుదితీర్పు వచ్చేవరకు విదేశీ విద్యార్థులు హార్వర్డ్‌లో చదువుకోవచ్చని కోర్టు తేల్చి చెప్పింది. డొనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ యునివర్శిటీకి 250 కోట్ల డాలర్ల గ్రాంట్‌ను, పలు కాంట్రాక్ట్‌లను రద్దు చేసింది. హోమ్‌లాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ విదేశీ విద్యార్థుల వీసాల అనుమతులను రద్దు చేస్తూ గతంలో ఇచ్చిన ఆదేశాలను కోర్టు ప్రక్కనపెట్టిన సంగతి తెలిసిందే. విదేశీ విద్యార్థుల ప్రవేశాలను నిషేదిస్తూ ట్రంప్ మరోసారి జూన్ 4న ఆదేశించారు. దీన్ని సవాల్ చేస్తూ హార్వర్డ్ కోర్టులో దావా వేయగా న్యాయమూర్తి తాత్కాలికంగా నిలిపేశారు. హార్వర్డ్ యునివర్శిటిలో సగం మందికి పైగా విదేశీ విద్యార్థులే చదువుతున్నారని, వారే లేకపోతే హార్వర్డ్ తన గుర్తింపు కోల్పోతుందని, ప్రపంచ పరిశోధనకు కేంద్రంగా ఉన్న హార్వర్డ్‌కు తీవ్ర నష్టం జరుగుతుందని దావాలో పేర్కొంది. హార్వర్డ్‌తో చర్చలు జరుగుతున్నాయని, వారు సానుకూలంగా స్పందిస్తున్నారని, త్వరలోనే ఒప్పందం కుదురుతుందని అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

కార్పొరేట్లకు రెడ్ కార్పెట్

(మొదటి పేజీ తరువాయి)

రైవాడపంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 600 మెగావాట్ల నుంచి 900 మెగావాట్లకు పెంచేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అదానీ రెన్యూవబుల్ ఎనర్జీ ఫిఫ్టీవన్ లిమిటెడ్ (ఎఆర్‌ఇ51ఎల్) వైఎస్‌ఆర్ కడపజిల్లాలో గండికోట పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1000 మెగా వాట్ల నుంచి 1800 మెగావాట్లకి పెంచాలనే అభ్యర్థనకు ఆమోదం లభించింది. శ్రీసత్యసాయి జిల్లా మద్దెల చెరువు వద్ద 83 ఎండబ్ల్యు విండోసోలార్ హైబ్రిడ్ పవర్ ప్రాజెక్టును కేటాయించడానికి ఎం/ఎస్ బెర్రీ అలాయ్స్ లిమిటెడ్ (బిఎఎల్) చేసిన అభ్యర్థనపై మంత్రి మండలి ఆమోదించింది. వైఎస్‌ఆర్ కడపజిల్లా కొండాపురం మండలంలో 360 ఎండబ్ల్యు కొప్పోలు పంప్డ్ స్టోరేజ్ పవర్ (పిఎస్‌పి) ప్రాజెక్టును కేటాయించడానికి చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ చేసిన అభ్యర్థనపై ఆమోదం కోరే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అసాధారణ ఆలస్యం కారణమంటూ నంద్యాల జిల్లాలో ఎం/ఎస్ యూరో ఇన్‌ఫ్రాప్రైవేట్ లిమిటెడ్ (గతంలో అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్)కు కేటాయించిన 800 మెగావాట్ల అవుకు పిఎస్‌పి ప్రాజెక్టును రద్దు చేయాలని నెడ్‌క్యాప్ వైస్ ఛైర్మన్ చేసిన అభ్యర్థనపై పెండింగ్ చెల్లింపులు, డిపిఆర్ కార్యకలాపాల విషయంలో ఆలస్యంకు ఆమోదం కోరే ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదించింది.

మరి కొన్ని...

. ఎపి ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీ(2.0) 25-30కి ఆమోదం.

.జి-ఇన్‌ఫ్రా ప్రెసిషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,సంగమ్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనలకు సంబంధించి, కొన్ని ఇన్‌పుట్‌ల ప్రొవిజన్‌లకు సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన ప్రోత్సాహకాల ప్యాకేజీని విస్తరించేందుకు ఎస్‌పిబి చేసిన సిఫార్సులకు ఆమోదం.

రేమండ్ గ్రూప్ పెట్టుబడులతో రాష్ట్రంలో టెక్స్ టైల్స్ అండ్ గార్మెంట్ యూనిట్‌ను ప్రారంభించేందుకు, ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు ప్రత్యేక ప్యాకేజీని విస్తరించేందుకు ఎస్‌పిబి సిఫార్సులకు ఆమోదం.

GOVERNMENT OF ANDHRA PRADESH
A.P. SOCIAL WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY
D.No.12-467-9, Moksha Sai Plaza, Service Road, Tadepalli, Guntur-522501
e-Procurement TENDER NOTICE NO.6/APSWRE-Technical-2025-26,
Dated: 24.06.2025
The APSWREI Society invites tenders from registered companies for the products Supply of Dual Desks 70 Nos. at Dr. B.R. Ambedkar Gurukulam, B.Mattam, Kadapa District.
ECV: ₹8.76 Lakhs
Tender Details: • Start Date: 26-06-2025. • Closing Date: Available on https://tender.apeprocurement.gov.in/.
For further information, please contact: Phone 0863-2347445
Note: Any corrigendum/amendments will be published only on the official e-Procurement portal: https://tender.apeprocurement.gov.in
SECRETARY, APSWREIS

జీవన సౌరభం

ప్రపంచం మారాలని కోరుకునే ముందు, ఆ మార్పు మనతోనే మొదలవ్వాలని గుర్తుంచుకోవాలి.

మీకోసం

వేలు తెగిన చోట వెల్లుల్లి రసాన్ని రాస్తే బాక్టీరియా చేరకుండా ఉంటుంది.

ఉచిత సలహా

ఒక రాజ్యంలో విక్రమ సింహుడు అనే రాజు ఉన్నాడు. అతడు చాలా మంచివాడు. అప్పుడప్పుడు రాజు వేటకు వెళతాడు. తన వెంట ఎటువంటి భటులను తీసుకువెళ్లేవాడు కాదు. ఒంటరిగా వెళ్లేవాడు. ఒక రోజున గుర్రం మీద ఎక్కి అడవిగుండా వేటకి బయలుదేరాడు.

అడవిలో కొంత దూరం ప్రయాణం చేసిన తర్వాత ఒక నదిని దాటవలసి వచ్చింది. ఆ నది లోతు ఎంత ఉందో రాజుకి అర్థం కాలేదు. అప్పుడే రాజుకి నది అవతలి వైపు చెట్టు కింద ఒకతను కనిపించాడు. రాజు కేక వేసి అతనితో 'నదిలో లోతు ఎంత ఉంటుంది? అవతలికి దాటడానికి గుర్రం మీద ప్రయాణం చేయవచ్చా?' అని అడిగాడు.

'ఓ.. దానికేం? అవలీలగా గుర్రంపై నదిని దాటవచ్చు' అని ఆ వ్యక్తి సమాధానం చెప్పాడు. అతని మాటలు విన్న రాజు మెల్లగా నదిని దాటడానికి ప్రయత్నించాడు. కొంత దూరం వెళ్లాక గుర్రం కాళ్ల వరకు మునిగాయి. మరికొంత దూరం వెళ్లగా గుర్రం మీద కూర్చున్న తన కాళ్లు కూడా నీటిలో మునగ సాగాయి. రాజుకి భయమేసింది. లోతింతేగా.. లోతింతేగా.. అంటూ ఆ వ్యక్తిని అడుగుతూనే ఉన్నాడు. ఈలోగా నది మధ్యకు చేరుకున్నాడు. అప్పటికే గుర్రం నీటిలో మునిగిపోసాగింది. ఇంకా తల పైకెత్తి అది ముందుకు పోతూనే ఉంది. ఇలాగే ప్రయాణిస్తే, గుర్రం మునిగి తాను కూడా నీటిలో కొట్టుకుపోతానేమోనని రాజు భయపడ్డాడు. వెంటనే గుర్రాన్ని వెనక వైపుకి తిప్పి నది ఒడ్డుకు చేరుకున్నాడు.

వచ్చీరావడంతోనే అవతలి ఒడ్డున ఉన్న వ్యక్తితో కోపంగా 'ఏమయ్యా! నదిని గుర్రం మీద దాటవచ్చునని అన్నావు కదా! నీ మాటలు విని అలాగే ప్రయాణిస్తే ప్రాణాలు పోయేవి. తెలియకుంటే తెలియదని చెప్పాలే గానీ, అబద్ధం ఎందుకు చెప్పావని' గట్టిగా అన్నాడు.

రాజు మాటలు విన్న ఆ వ్యక్తి 'నది లోతు నాకేం తెలుసు? నా రెండు బాతులు ప్రతిరోజూ నదిలో ప్రయాణిస్తూ అవతలి ఒడ్డుకి, ఇవతలి ఒడ్డుకి సునాయాసంగా ప్రయాణిస్తాయి. నా బాతుల కాళ్ల ఎత్తు కంటే నీ గుర్రం కాళ్ళ ఎత్తు ఎక్కువగా ఉంది కదా! బాతులే మునగనప్పుడు గుర్రం నీటిలో ఎలా మునుగుతుందని అనుకున్నాను. అందుకే నీటిలో మునగదని చెప్పాను' అని అతనూ అంతే గంభీరంగా పలికాడు. ఆ వ్యక్తి అమాయకపు మాటలు విన్న రాజు అతని తెలివితక్కువతనానికి ఏమీ అనలేక నవ్వుకుంటూ వెళ్లిపోయాడు.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,
94415 61655.

నేను గీసిన బొమ్మ

- సైదా సామియా సిద్ధిక,
10వ తరగతి,
సెయింట్ జోసెఫ్స్ ఇంగ్లీష్ స్కూల్,
కర్నూలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మత్తుతో జీవితం చిత్తు ..!

జూన్ 26 : ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినం

అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల వినియోగం విద్యార్థుల్లో, యువతలో చాప కింద నీరులా విస్తరిస్తోంది. చాలామంది మద్యం, సిగరెట్లు, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. తద్వారా తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఆ మత్తులో చెడుమార్గంలో పయనిస్తూ ఇటు కుటుంబానికి, అటు సభ్య సమాజానికి తీవ్ర నష్టం చేకూరుస్తున్నారు. చిన్న వయస్సులోనే మత్తు పదార్థాలకు అలవాటుపడి చదువును పాటు చేసుకుంటున్నారు. ఉత్సాహంతో ఉరకలెత్తాల్సిన యువ జవసత్వాలు సన్నగిల్లి యవ్వనంలోనే శారీరకంగా, మానసికంగా నిర్వీర్యమైపోతున్నారు.

వీధి చివర బంకుల్లో మత్తు చాక్లెట్లు.. కాలేజీ క్యాంపస్‌లో గంజాయి పొగ.. ఇలా బుద్ధిగా చదువుకోవాల్సిన టీనేజీ పిల్లల్ని మత్తులోకి లాగడానికి పొంచి వున్న డేగలు. జాగ్రత్త.. తల్లిదండ్రులూ.. జాగ్రత్త. పిల్లలు తెలిసి తెలియక చిక్కుకుంటారు. గమనించాలి. చర్చించాలి. కాపాడుకోవాలి.

నెగెటివ్ కుటుంబ వాతావరణం

టీనేజ్ పిల్లలు డ్రగ్స్ వైపు మొగ్గు చూపటంలో ప్రధానంగా నెగెటివ్ కుటుంబ వాతావరణం కూడా ఒక ముఖ్యకారణం. తల్లిదండ్రులు ఘర్షణతో ఉన్నా, పిల్లలతో మంచి అనుబంధం ఏర్పర్చుకోకపోయినా, ఆత్మీయంగా వారితో సమయం గడపకపోయినా 'మనం పట్టని తల్లిదండ్రుల' కంటే 'మనకు కిక్ ఇచ్చే డ్రగ్స్ మేలు' అనే భావనలో భ్రష్ట సాంగత్యాల్లోకి పిల్లలు వెళ్తుంటారు. చదువుతోపాటు క్రీడలు, కుటుంబ సభ్యుల మధ్య అన్యోన్యత, బంధుమిత్రులు, క్రమశిక్షణల ఆర్థిక పరిస్థితి, భావోద్వేగాలకు అయిన వారు ఉన్నారన్న భరోసా, విలువలు ఏదో ఒక ఆత్మీయ ఆలంబన వంటివి టీనేజ్ పిల్లల రోజువారీ జీవనంలో ఉంటే వారు డ్రగ్స్ బారిన ఏమాత్రం పడరు.

సరదానే ముంచేస్తుంది

సరదా షికార్లు, స్లీప్ ఓవర్‌ల సమయంలో సరదా కొద్దీ సీనియర్లో, స్నేహితులో డ్రగ్స్ ఇస్తుంటారు. ఇవి తీసుకున్నాక ఇంకా ఎన్ని రకాల డ్రగ్స్ ఉన్నాయో వెతుకులాట సాగిస్తారు. ఇక అంతటితో వారి చదువు, ఆరోగ్యం, ఏకాగ్రత, వ్యక్తిత్వం మొత్తం ధ్వంసమైపోతాయి. తల్లిదండ్రులు మందలిస్తే 'మీరిలా తిడితే ఇల్లు విడిచివెళ్లిపోతాం' అంటూ బ్లాక్‌మెయిల్ కూడా చేస్తుంటారు. వీరిని చాలా ఓర్పుతో థెరపీల ద్వారా తిరిగి మామూలు మనుషులుగా చేయాల్సి వుంది.

గమనిస్తూ ఉండాలి..

గంజాయి తాగేవారి కళ్లు మిగతా వారికి భిన్నంగా, కాస్త ఎరుపు రంగులో ఉంటాయి. వీరు ఒంటరిగా ఉండటానికి ఎక్కువగా ఇష్టపడతారు. మాట్లాడేటప్పుడు కాస్త తడబడుతూ ఉంటారు. శుభ్రతపై మక్కువపోయి, మాసిన దుస్తులతో తిరుగుతుంటారు. కనీసం గడ్డం కూడా చేయించుకోరు. ఎందుకని అడిగితే అదే ఫ్యాషన్ అంటూ సాకులు చెబుతుంటారు. గతంతో పోలిస్తే పాకెట్ మనీ ఎక్కువ కావాలంటూ తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తుంటారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఇలాంటి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది. పిల్లల నడవడిక, వారి అలవాట్లు, స్నేహాలు, చదువు మొదలైన వాటిని దగ్గరుండి పర్యవేక్షించే బాధ్యత తల్లిదండ్రులదే. ఎందుకంటే మొదట కళాశాల, తర్వాత ఇంట్లో యువత ఎక్కువ గడిపేది. ప్రస్తుతం తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తుండటంతో పిల్లలతో గడిపే సమయం తగ్గిపోతుంది. అందువల్ల పిల్లలపై పర్యవేక్షణ కరువవుతుండటంతో వారు చెడు వ్యసనాల వైపు మొగ్గు చూపుతున్నారు.

భ్రాంతుల మధ్య బతుకుతారు

గంజాయి పీల్చి డ్రైవింగ్ చేస్తే, వారికే కాక ఇతరులకూ ప్రమాదం. వారి మానసిక స్థితి క్రమేణా అధ్వానం అవుతుంది. వారు మనుషులు లేని చోట మనుషులను ఊహించుకుంటూ 'హెలూసినేషన్స్' అనే విచిత్ర అనుభూతి చెందుతూ ఉంటారు. ఇది తరచూ వస్తూ ఉంటే, వారు క్రమేణా విపరీతంగా భీతిల్లుతూ, ఇతర వ్యక్తులు తమకు హాని తలపెట్టే ఉద్దేశంలో ఉన్నారని భావిస్తుంటారు. గంజాయి ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు (లంగ్ క్యాన్సర్)కు హేతువు. పైగా ఎక్కువ కాలం గంజాయి వ్యసనం ఉంటే పురుషుల్లో పునరుత్పత్తి కణాలు తగ్గే అవకాశం ఉండొచ్చు. ఒకవేళ గంజాయి పీల్చే అలవాటు ఉన్న స్త్రీలు గర్భవతులైతే, వారి శిశువులు అవయవ లోపాలతో పుట్టే ప్రమాదం ఉంది.

తల్లిదండ్రుల బాధ్యత

పిల్లలు మానసిక ఆరోగ్య సమస్యలు లేదా మాదకద్రవ్య వినియోగంతో ఇబ్బంది పడుతున్నట్లు తల్లిదండ్రులు ఎవరైనా భావిస్తే, వీలైనంత త్వరగా జోక్యం చేసుకోవటం మేలు. యుక్త వయసులో ఉన్న వారు ఎక్కువగా మాదకద్రవ్యాల భారిన పడే అవకాశముందని వైద్య నిపుణులు చెప్తున్నారు. పిల్లల ప్రవర్తనలో అసాధారణ రీతిలో మార్పులు కనిపిస్తున్నా, సాధారణ స్థాయిని మించి డబ్బులు ఖర్చు పెడుతున్నా, ఆ పిల్లలపై తల్లితండ్రులు దృష్టి పెట్టాల్సిందేనని చెప్తున్నారు. లక్షణాలు కనిపించగానే డీఅడిక్షన్ సెంటర్లను సంప్రదించి, చికిత్సతో పాటు మానసిక కౌన్సెలింగ్ కూడా అందించాలని సూచిస్తున్నారు. మాదక ద్రవ్యాలు తీసుకునే వారిని నేరస్థుల్లా చూడటం మానేసి, వారిని డీఅడిక్ట్ చేసేందుకు సహకారం అందించాల్సిన అవసరముంది. దీనికి తల్లి తండ్రులు, డాక్టర్లు, మంచికోరేవారంతా సహకారం అందించాలి.

లక్షణాలివే..

- శారీరక శక్తి, ప్రేరణ లేకపోవడం
- బరువు తగ్గడం లేదా పెరగడం
- అధిక శక్తి ఉండటం వంటివి ఉండొచ్చు.
- నిర్లక్ష్యం చేయబడిన రూపం
- దుస్తులు, వస్త్రధారణ లేదా అందంపై ఆసక్తి లేకపోవడం
- పండ్లు తోముకోవడం, స్నానం చేయడం వంటి రోజువారీ పనుల్లో ఇబ్బందులు
- ఒంటరిగా ఉండేందుకు ప్రయత్నించడం
- రహస్యంగా ఉండే ప్రయత్నాలు కుటుంబం, స్నేహితులతో సంబంధాల్లో ఆకస్మిక, తీవ్రమైన మార్పులు
- డబ్బుకోసం అభ్యర్థనలు, దొంగిలించేందుకు ప్రయత్నాలు

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు

ప్రపంచవ్యాప్తంగా మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలు ఈనెల 19 నుంచి 25వ తేదీ వరకూ జరుగుతున్నాయి. నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో మాదక ద్రవ్యాల వినియోగంపై వ్యతిరేక ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. డ్రగ్స్‌కి శవయాత్ర పేరుతో దిష్టిబొమ్మతో ర్యాలీ, మానవహారాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. వివిధ విభాగాల ప్రభుత్వాధికారులు, విద్యా, ప్రయివేటు సంస్థలు కూడా ఇందులో భాగస్వాములవుతున్నాయి. అధికారులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్దఎత్తున పాల్గొంటున్నారు. మత్తు పదార్థాలను విక్రయించినా, వినియోగిస్తున్నట్లు తెలిస్తే తక్షణమే పోలీస్ లేదా 1972 నంబర్‌కు సమాచారం అందిస్తే అరికడతారు.

– గోళ్ళమూడి శేఖర్ బాబు,
ప్రోగ్రాం మేనేజర్,
నవజీవన్ బాల భవన్,
విజయవాడ.



అల్లు అర్జున్‌తో 'ఐకాన్' లేదు : దిల్ రాజు

అల్లు అర్జున్ అభిమానులను చాలా కాలంగా ఊరిస్తూ వస్తున్న చిత్రం 'ఐకాన్'. పుష్ప సినిమాకు ముందు ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. అయితే ఈ ప్రాజెక్ట్ అల్లు అర్జున్‌తో రద్దయినట్లు నిర్మాత దిల్ రాజు తాజాగా ప్రకటించారు. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ వేరే హీరోతో ముందుకు వెళ్తుందని ఆయన వెల్లడించారు. దర్శకుడు వేణు శ్రీరామ్ అల్లు అర్జున్ కోసం 'ఐకాన్' కథను సిద్ధం చేశారు. దీనికి సంబంధించి చిత్రబృందం గతంలో ఒక పోస్టర్‌ను కూడా విడుదల చేసింది. 'పుష్ప' సినిమాతో అల్లు అర్జున్ బిజీ కావడంతో, ఈ ప్రాజెక్టు ఆలస్యమవుతూ వచ్చింది. ఈ మధ్యలో వేణు శ్రీరామ్ నితిన్‌తో 'తమ్ముడు' అనే మరో కథను సిద్ధం చేసుకున్నారు. ఇదే విషయంపై దిల్ రాజు మాట్లాడుతూ.. అల్లు అర్జున్ ప్రస్తుతం ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా 'ఐకాన్' సినిమా చేసే అవకాశం లేదు. అందుకే ఈ మూవీ కోసం వేరే హీరోని తీసుకునే ఆలోచనలో ఉన్నాం. 'తమ్ముడు' విడుదలైన తర్వాత వేణు శ్రీరామ్ 'ఐకాన్' స్క్రిప్ట్‌ను ముందుకు తీసుకెళ్తారు. ఇది యూనివర్సల్ స్క్రిప్ట్. హ్యూమన్ ఎమోషన్స్‌తో కూడిన ఒక యాక్షన్ ఫిలిం ఇది' అని వెల్లడించారు.

'కన్నప్ప' బుకింగ్స్ ప్రారంభం

విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సినిమా ఈనెల 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా టికెట్ అమ్మకాలు ప్రారంభించారు. సోమవారం నుంచి ఉత్తర అమెరికాలో, 25 నుంచి భారతదేశం అంతటా టిక్కెట్ల అమ్మకాలు ప్రారంభం కానున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 5,400 స్క్రీన్లలో భారీఎత్తున విడుదల కానుంది. మనదేశంలో ఈ మూవీని 4,300కు పైగా స్క్రీన్లలో రిలీజ్ చేయబోతోన్నారు. ప్రతి ప్రీమియం-ఫార్మాట్ ఆడిటోరియం (ఐమ్యాక్స్ స్క్రీన్, 4 డిఎక్స్‌తో సహా)లో బుకింగ్స్ ప్రారంభం కానున్నాయి. ఇక ఓవర్సీస్‌లో 1,100పైగా స్క్రీన్లు, 200లకు పైగా యూస్ ప్రీమియర్లను ప్లాన్ చేశారు.

'3బిహెచ్‌కె' రెండో సింగిల్ విడుదల

సిద్ధార్థ్, శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న కుటుంబ కథా చిత్రం '3బిహెచ్‌కె'. విశ్వశాంతి టాకీస్‌పై నిర్మాత అరుణ్ తమిళ్, తెలుగు భాషల్లో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ డైరెక్టర్ మిస్కిన్ అసిస్టెంట్ శ్రీగణేష్ దర్శకత్వం వహిస్తున్నాడు. దేవయాని, మీతా రఘునాథ్, చైత్ర జే ఆచార్, యోగిబాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జులై 4న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. తాజాగా ఈ చిత్రం నుండి రెండో సింగిల్ 'ఆగిపోను నేను చిన్నా.. దేవుడు అడ్డుకున్నా' అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు.

'షో టైమ్' ట్రైలర్ విడుదల

నవీన్ చంద్ర కొత్త ప్రాజెక్టు 'షో టైమ్'. కామాక్షీ భాస్కర్ల, సీనియర్ నరేశ్, రాజా రవీంద్ర ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అనిల్ సుంకర సమర్పణలో స్కైలైన్ మూవీస్ ప్రొడక్షన్ పతాకంపై కిశోర్ గరికపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మదన్ దక్షిణామూర్తి దర్శకత్వం వహించారు. టీ వినోద్‌రాజా సినిమాటోగ్రఫీ, శేఖర్ చంద్ర సంగీతం, శ్రీనివాస్ గవిరెడ్డి డైలాగులు అందించారు. జులై 4న థియేటర్‌లో ఈ చిత్రం విడుదలకు రెడీ అయింది. మంగళవారం చిత్రబృందం ఓ ఈవెంట్ నిర్వహించి ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేసింది.

తొలిటెస్ట్ చేజారే...

- డకెట్ సెంచరీ, క్రాలే, రూట్ అర్ధసెంచరీలు
- ఇంగ్లండ్ రికార్డు ఛేదన
- ఐదు వికెట్ల తేడాతో టీమిండియా ఓటమి

లీడ్స్: తొలిటెస్ట్‌లో భారత జట్టు అనూహ్యంగా ఓటమిపాలైంది. టీమిండియా నిర్దేశించిన 371పరుగుల లక్ష్యాన్ని ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు 82 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. తొలుత ఓపెనర్లు డకెట్ సెంచరీ, క్రాలే అర్ధ సెంచరీలతో రాణించి తొలి వికెట్‌కు 188పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి గట్టి పునాది వేశారు. చివర్లో రూట్ అర్ధసెంచరీకి తోడు.. వికెట్ కీపర్ స్మిత్ నిలకడగా ఆడి మ్యాచ్‌ను ముగించారు. దీంతో ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు తొలిసారి నాల్గో ఇన్నింగ్స్‌లో 371 పరుగులు చేసి రికార్డు లక్ష్యాన్ని ఛేదించి రికార్డుపుటల్లోకెక్కింది. టీమిండియా బౌలర్లు ప్రసిధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్ రెండేసి, జడేజాకు ఒక వికెట్ దక్కాయి. దీంతో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 1-0 ఆధిక్యతలో నిలిచింది.

ఓవర్‌నైట్ స్కోర్ వికెట్లేమీ నష్టపోకుండా 21 పరుగులతో ఐదో, చివరి రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లండ్.. తొలి సెషన్‌లో 24 ఓవర్లలో 96 పరుగులు చేసింది. ప్రసిద్ధ్ కృష్ణను లక్ష్యంగా చేసుకున్న బెన్ డకెట్.. అతడి బౌలింగ్‌లో వరుసగా బౌండరీలు బాది 66 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. తొలుత ఆచి తూచి ఆడిన ఇంగ్లండ్ ఓపెనర్లు.. లంచ్ తర్వాత జోరు పెంచారు. ఈ క్రమంలో వారిద్దరూ జాక్ క్రాలే(65) అర్ధ సెంచరీ, బెన్ డకెట్ సెంచరీ పూర్తి చేసుకున్నారు. అలాగే తొలి వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ జోడిని ప్రసిధ్ కృష్ణ విడదీశాడు. డకెట్ సెంచరీ కొట్టిన అనంతరం కొంతసేపు వర్షంతో మ్యాచ్ నిలిచింది. వానజల్లులు మొదలయ్యాయి. అప్పటికి ఆతిథ్య జట్టు వికెట్ కోల్పోకుండా 181 పరుగులు చేసింది. 97 పరుగుల వద్ద సిరాజ్ బౌలింగ్‌లో యశస్వీ క్యాచ్ వదిలేయండంతో జీవనదానం లభించిన డకెట్.. జడేజా ఓవర్లో బౌండరీతో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే డకెట్ ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ అలెస్టర్ కుక్ తర్వాత నాలుగో ఇన్నింగ్స్‌లో సెంచరీ కొట్టిన రెండో క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. టీ విరామానికి ముందు కూడా చిరు జల్లులు కురవడంతో అంపైర్లు మ్యాచ్ కొద్దిసేపు నిలిపివేశారు. ఆ సమయానికి ఇంగ్లండ్ జట్టు 4వికెట్ల నష్టానికి 269పరుగులు చేసింది. ఆ తర్వాత కెప్టెన్ బెన్ స్టోక్స్(33) ఔటైనా.. రూట్(53), స్మిత్(44) కలిసి మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ డకెట్‌కు దక్కింది. రెండోటెస్ట్ బర్మింగ్‌హామ్ వేదికగా జులై 2నుంచి జరగనుంది.

పంత్‌కు ఐసిసి మందలింపు

టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్‌ను ఐసిసి మందలించింది. అంపైర్లతో అనుచితంగా ప్రవర్తించిన ఐసిసి ప్రవర్తనా నియమావళిలో లెవల్-1 నేరానికి ఒక డీ-మిరిట్ పాయింట్ జోడించారు. ఇది ఐసిసి ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8 ఉల్లంఘనకు వస్తున్నట్లు ఐసిసి పేర్కొంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 61వ ఓవర్‌లో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బంతి కండీషన్‌పై ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో పంత్ చర్చించాడు. బాల్‌ను మార్చేందుకు అంపైర్లు నిరాకరించడంతో రిషబ్ పంత్ ఆగ్రహంతో తన చేతుల్లో ఉన్న బంతిని నేలకు కొట్టేశాడు.

స్కోర్‌బోర్డు...

ఇండియా : 471, 364

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ : 465

ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ : క్రాలే (సి)రాహుల్ (బి)ప్రసిధ్ 65, డకెట్ (సి)నితీశ్ రాణా (బి)శార్దూల్ 149, పోప్ (బి)ప్రసిధ్ 8, రూట్ (నాటౌట్) 53, బ్రూక్ (సి)పంత్ (బి)శార్దూల్ 0, బెన్ స్టోక్స్ (సి)గిల్ (బి)జడేజా 33, స్మిత్ (నాటౌట్) 44, అదనం 21, (82 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 373పరుగులు. **వికెట్ల పతనం:** 1/188, 2/206, 3/253, 4/253, 5/302, **బౌలింగ్:** బుమ్రా 19-3-57-0, సిరాజ్ 14-1-51-0, జడేజా 24-0-104-1, ప్రసిధ్ 15-0-92-2, శార్దూల్ 10-0-51-2.

హీలీ రిటైర్మెంట్ వెనక్కి

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా స్టార్ మహిళా క్రికెటర్, వికెట్ కీపర్ అలీస్సా హీలీ రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకున్నారు. భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్ తర్వాత క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన హీలీ.. తాజాగా 2026లో భారత మహిళలతో జరిగే సిరీస్‌లోనూ ఆడతానని తాజాగా వెల్లడించింది. 35ఏళ్ల హీలీ గత ఏడాది నుంచి వరుసగా గాయాలతో బాధపడుతోంది. టి20 ప్రపంచకప్ సందర్భంగా ఆమె పాదానికి తీవ్ర గాయమైంది. ఆ తర్వాత మోకాలి సమస్యతో చాలా మ్యాచ్‌లకు దూరంగా ఉంటోంది. ప్రస్తుతం గాయాల నుంచి కోలుకున్న దృష్ట్యా మరింత కాలం క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నట్లు ఆమె తాజాగా వెల్లడించింది.

కౌంటీ క్రికెట్ అరంగేట్రం మ్యాచ్‌లోనే తిలక్ వర్మ సెంచరీ

లండన్: హైదరాబాద్‌కు చెందిన తిలక్ వర్మ ఇంగ్లండ్ వేదికగా జరుగుతున్న కౌంటీ క్రికెట్‌లో అదరగొడుతున్నాడు హాంప్‌షైర్ తరఫున అరంగేట్రం మ్యాచ్‌లోనే సెంచరీతో కదం తొక్కాడు. ఎసెక్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 241 బంతుల్లో 11ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 100పరుగులు చేశాడు. లైమ్ డాసన్(135నాటౌట్) కూడా సెంచరీతో రాణించడంతో హాంప్‌షైర్ జట్టు 6వికెట్ల నష్టానికి 400పరుగులు చేసింది. అంతకుముందు ఎసెక్స్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 296పరుగులకు ఆలౌటైంది. దీంతో హాంప్‌షైర్ జట్టు మూడోరోజు ఆట ముగిసేసరికి 104పరుగుల ఆధిక్యతను సంపాదించింది.

దిలీప్ దోషి కన్నుమూత



లండన్: భారత మాజీ క్రికెటర్ దిలీప్ దోషి(77) గుండెపోటుతో తుదిశ్వాస విడిచినట్లు ఇంగ్లండ్-వేల్స్ క్రికెట్‌బోర్డు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. 1979-83 మధ్య కాలంలో భారత్ తరఫున ఆడిన దిలీప్ దోషి మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో ఐదు వికెట్లు తీసి.. జట్టు చారిత్రాత్మక విజయానికి దోహద పడ్డారు. 33 టెస్టుల్లో 114 వికెట్లు, 15 వన్డేల్లో 22 వికెట్లతోపాటు దేశవాళీ క్రికెట్‌లో సౌరాష్ట్ర, బెంగాల్ క్రికెట్ జట్లకు ప్రాతినిధ్యం వహించారు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత లండన్‌లోనే స్థిరపడ్డారు. ఆయన మృతికి సంతాపంగా భారత్-ఇంగ్లండ్ ఐదోరోజు ఆట ప్రారంభానికి ముందు మౌనం పాటించి నల్ల బ్యాడ్జీలతో మైదానంలోకి దిగారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68